www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
ఆదివారం 22 జూన్ 2025
సంపుటి :07 సంచిక : 26 , పేజీలు : 12 వెల:రూ.5/-




## భారతదేశంలో పుట్టిన యోగా విద్యలు... ప్రపంచ దేశాలు వ్యాప్తి చెందాయి

ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఎంపీ గేడం నగేష్

**ఆదిలాబాద్ వెలుతురు జూన్ 21:** ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం యోగాసనాలు వేసిన ఎమ్మెల్యే, ఎంపీ ప్రపంచమంతా కూడా ఈ భారత దేశంలో ఈ భారత దేశంలో అభ్యసించాలని

## ఎడ్‌సెట్ ప్రవేశ ఫలితాలు విడుదల

**హైదరాబాద్,జూన్21( వెలుతురు):** బీఈడీ కోర్సులో ప్రవేశానికి నిర్వహించిన తెలంగాణ ఎడ్‌సెట్ ఫలితాలు శనివారం విడుదలయ్యాయి. రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయంలో ఛైర్మన్ బాలకిష్టారెడ్డి, కాకతీయ వర్సిటీ ఉపకులపతి కె.ప్రతాప్‌రెడ్డి తదితరులు ఫలితాలను విడుదల చేశారు. 32,106 మంది ఎడ్‌సెట్ పరీక్ష రాయగా 30,944 మంది (96.38శాతం) ఉత్తీర్ణత నమోదైంది. ఫస్ట్ ర్యాంక్ గణపతిశాస్త్రి(హైదరాబాద్) 126 మార్కులు, రెండో ర్యాంకు శరత్‌చంద్ర (హైదరాబాద్) 121 మార్కులు, మూడో ర్యాంకు నాగరాజు (వరంగల్) 121 మార్కులు సాధించారు.



## జనాభా పెరుగుదలే అభివృద్ధికి ఆటంకం

- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వెల్లడి

**న్యూఢిల్లీ,జూన్21( వెలుతురు):** ఆర్థికంగా దేశం బలపడకపోవడానికి దేశ జాభా కారణమని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అభిప్రాయపడ్డారు.

## దశాబ్దకాలం భ్రష్టుపట్టిన రెవెన్యూ వ్యవస్ధ ప్రక్షాళన

- రాష్ట్రంలో ముగిసిన రెవెన్యూ సదస్సులు
- మూడు విడతల్లో 10వేల రెవెన్యూ సదస్సులు, 8.58 లక్షల దరఖాస్తులు స్వీకరణ
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్ వెలుతురు జూన్ 21:** దశాబ్దకాలం పాటు బి.ఆర్.ఎస్ పాలనలో విధ్వంసమైన రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. స్వరాష్ట్రంలో ఏళ్ల తరబడి తెలంగాణ ప్రజానీకం ఎదుర్కొన్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న ఆశయంతో తీసుకువచ్చిన



## సీబీఐకిస్తే ఫోన్ ట్యాపింగ్ దోషులను ఎప్పుడో....

# గుంజుకుపోయి జైల్లో వేసేవాళ్లం

- ఎందరో జీవితాలను నాశనం చేసిన ప్రభాకర్ రావుకు ఇంకా రాచమర్యాదలేంది?
- అర్ధరాత్రి నైట్ డ్రస్ లో ఉండగా నన్ను గుంజుకుపోయి అరెస్ట్ చేయాలన్నదే ప్రభాకర్ రావు
- ప్రభాకర్ రావు పోలీసులతో మాట్లాడిన ఫోన్ సంభాషణలను నేను స్వయంగా విన్నా
- కేసీఆర్ చెబితేనే ఫోన్ ట్యాపింగ్ చేశామని రాధాకిషన్ రావు వాంగ్మూలమిచ్చారు కదా?
- మరి నాకు నోటీసులిస్తామన్న ప్రభుత్వం...కేసీఆర్, కేటీఆర్ లను ఎందుకు విచారించడం లేదు?
- కేసీఆర్ తో మీకున్న లోపాయికారీ ఒప్పందమేంది?
- ఫోన్ ట్యాపింగ్ పై దమ్ముంటే సీబీఐ విచారణ కోరాలి
- సిట్ విచారణకు సహకరిస్తా...చట్టప్రకారం వ్యవహరిస్తా
- కరీంనగర్ లో మీడియాతో కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫైర్...



**కరీంనగర్ వెలుతురు జూన్ 21:** గత ఎన్నికల ముందు పీసీసీ అధ్యక్షుడి హెూదాలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సీబీఐ విచారణ జరపాలని డిమాండ్ చేసిన రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఎందుకు ఆ పని చేయడం లేదని కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. కేంద్రం నేరుగా సీబీఐ విచారణ జరిపే అవకాశమే లేదన్నారు. "ఒకవేళ సీబీఐ నేరుగా విచారణ జరిపే అవకాశముంటే ఈ కేసును ఎప్పుడో తేల్చేసేవాళ్లం. ప్రభాకర్ రావు లాంటోళ్లకు రాచమర్యాదలిస్తామా? ఆయనతోపాటు కేసీఆర్, కేటీఆర్ సహా దోషులందరినీ గుంజుకుపోయి జైల్లో వేసేవాళ్లం."అని సంచలన వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాల్లో పాల్గొనేందుకు ఈరోజు ఉదయం కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంకు విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఫోన్ ట్యాపింగ్ పై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల తీరుపై నిప్పులు చెరిగారు. ఏమన్నారంటే..... ఫోన్ ట్యాపింగ్ పై మొట్టమొదట మాట్లాడిందే నేను. హైదరాబాద్, సిరిసిల్ల కేంద్రంగా ఫోన్ ట్యాపింగ్ జరిగింది. దీనివెనుక ఎవరున్నారో ప్రజలందరికీ తెలుసు. సిరిసిల్లనే ఎందుకు కేంద్రంగా ఎంచుకున్నారో కూడా అందరికీ తెలుసు. ప్రభాకర్ రావు అనేక మంది జీవితాలను నాశనం చేసిండు. అనేక మంది ఉసురు పోసుకున్న దుర్మార్గుడు ప్రభాకర్ రావు. నాతోసహా బీజేపీ నేతలందరి ఫోన్లను ట్యాప్ చేసిన నీచుడు ప్రభాకర్ రావు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాతే ప్రభాకర్ రావు విదేశాలకు పారిపోయిండు. ప్రభాకర్ రావు, రాధాకిషన్ రావులు బీజేపీతోపాటు కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల ఫోన్లు

## యోగ ప్రతి మనిషి జీవన విధానంలో భాగం కావాలి

- ఆరోగ్య సమతుల్యతకు యోగాసనాలు చేద్దాం
- ఆరోగ్యవంతమైన సమాజం కోసం దినచర్యలో భాగం చేసుకోవాలి
- ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరికి శ్రద్ధ ఉండాలి
- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్




## హైడ్రా అంటే కూల్చివేతలు కాదు



- పర్యావరణహిత నగరాభివృద్ధికి కృషి
- రుణాలు ఇచ్చేముందు బ్యాంకర్లు వివరాలు చూడాలి
- హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టీకరణ

**హైదరాబాద్,జూన్21( వెలుతురు):** సొంతింటి కలను సాకారం చేయడంలో బ్యాంకర్ల పాత్ర కీలకమైందని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అన్నారు. ఇల్లు కొనేందుకు రుణాలిచ్చే ముందు అన్ని విధాలా సరి చూసుకోవాలని బ్యాంకర్లకు సూచించారు. ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ వాల్యుయర్స్, రిజిస్టర్డ్ వాల్యుయర్స్ ఫౌండేషన్, ఎక్టు హైదరాబాద్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'ట్రాన్స్‌ఫర్‌మేటివ్

## ఎన్నికల సిసి ఫుటేజీ ఇవ్వడం కుదరదు

రాహుల్ డిమాండ్‌ను తోసిపుచ్చిన ఎన్నికల సంఘం




**న్యూఢిల్లీ,జూన్ 21( వెలుతురు):** లోక్‌సభలో ప్రతిపక్షనేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ వ్యాఖ్యల్ని ఎన్నికల సంఘ వర్గాలు త్రోసిపుచ్చింది. పోలింగ్ సందర్భంలోని సీసీ టీవీ ఫుటేజ్ బహిరంగ పర్చాలన్న రాహుల్ డిమాండ్

## 369మందిని పొట్టన పెట్టుకున్న కాసు

- కెబిర్ పార్క్ పేరును జయశంకర్ పార్క్‌గా మార్చాలి
- ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న డిమాండ్

**హైదరాబాద్,జూన్21( వెలుతురు):** తెలంగాణ ఉద్యమకారులను పిట్టలను కాల్చినట్టు కాల్చి చంపించిన నరరూప రాక్షసుడు కాసు బ్రహ్మానందరెడ్డి పేరుతో ఉన్న కేబీఆర్ పార్కును ప్రొ.జయశంకర్ నేషనల్ పార్కుగా మార్చాలని ఎమ్మెల్సీ చింతపండు నవీన్‌కుమార్



## దేశంలో తెలంగాణలోనే స్టార్టప్ విజయవంతమైంది

- నాడు అన్ని కంపెనీలను సులువుగా అనుమతులు
- దేశంలో తెలంగాణకు ప్రత్యేక స్థానం ఉంది : కేటీఆర్



**హైదరాబాద్,జూన్21( వెలుతురు):** స్వతంత్ర భారత చరిత్రలోనే విజయవంతమైన స్టార్టప్ స్టేట్ తెలంగాణ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ప్రజల జీవితాలను మార్చాలన్న సంకల్పం ఉన్న నాయకుడు అధికారంలో ఉంటే ఏం జరుగుతుందో తెలియడానికి తెలంగాణనే నిదర్శనం అని అన్నారు. లండన్ ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సదస్సులో

## పాడి కౌశిక్ రెడ్డికి ఊరట

### షరతులతో కూడిన బెయిల్ మంజూరు

**వరంగల్, జూన్21 ( వెలుతురు):** హుజూరాబాద్ భారాస ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి ఊరట లభించింది. కౌశిక్‌రెడ్డి రిమాండ్‌ను తిరస్కరించిన న్యాయస్థానం అతనికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. క్వారీ యజమానిని బెదిరించిన కేసులో పోలీసులు అతన్ని అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో వైద్య పరీక్షల అనంతరం కాజీపేట రైల్వే కోర్టులో హాజరుపర్చారు. 41ఏ నోటీసులు



# గిన్నిస్ రికార్డును సాధించిన యోగాంధ్ర



- విశాఖ తీరంలో లక్షలాదిగా యోగాసనాలు
- ముఖ్య అతిథిగా హాజరైన ప్రధాని మోడీ

**విశాఖపట్టణం,జూన్21(వెలుతురు):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'యోగాంధ్ర-2025' కార్యక్రమం సరికొత్త ప్రపంచ రికార్డును నెలకొల్పింది. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని విశాఖపట్నం వేదికగా నిర్వహించిన ఈ బృహత్ యోగా ప్రదర్శన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యఅతిథిగా పాల్గొనడంతో ఈ కార్యక్రమం

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుక

- విశాఖ తీరంలో యోగాసానాలు వేసిన లక్షలాది జనం
- ప్రత్యేక అతిథిగా హాజరై యోగాసనాలు వేసిన ప్రధాని
- యోగా ప్రపంచాన్ని ఏకం చేసిందని మోడీ వ్యాఖ్య



## యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం

- విశాఖ యోగాంధ్ర సూపర్ హిట్
- స్వర్ణాంధ్ర 2047 సాధనలో యోగాకు భాగస్వామ్యం
- ప్రజల భాగస్వామ్యంతోనే కార్యక్రమం విజయవంతం
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడి



(మొదటి పేజీ తరువాయి..)

## భారతదేశంలో పుట్టిన యోగా విద్యలు... ప్రపంచ దేశాలు వ్యాప్తి చెందాయి

ప్రపంచమంతా కూడా ఆరోగ్యంగా ఉంటుందని నరేంద్ర మోడీ ఆరోజు ఐక్యరాజ్యసమితిలో చెప్పిన ఆ మాటలను ప్రపంచ దేశాలు అన్ని కూడా భారతదేశ చెబుతున్నటువంటి మాటలు నమ్మాల్సిందేనన్నారు. శనివారం అదిలాబాద్ పట్టణంలోని యోగా భవనంలో, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో, ఆయుష్ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా దినోత్సవ కార్యక్రమంలో ఆదిలాబాద్ ఎంపీ, ఆర్డిఓ, అదనపు కలెక్టర్, సంబంధిత అధికారులతో కలిసి యోగాసనాలు చేశారు.

### ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...

ప్రపంచం ఆరోగ్యంగా ఉండాలంటే నరేంద్ర మోడీ చెప్తున్నటువంటి మాటలు నమ్మి యోగ దినోత్సవాన్ని ప్రపంచమంతా జరుపుకోవాలని ఆరోజు ఐక్యరాజ్యసమితిలో తీర్మానం జరిగిందన్నారు. అందులో భాగంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ కూడా నిర్ధారించిందన్నారు. రెండు లక్షల 48 కోట్ల రూపాయల మందులు లేకుండా యోగాసనులతో ప్రపంచంలో ఆదాయం అయిందన్నారు. యోగా ఎంత గొప్పదో ప్రపంచమంతా గుర్తింపు వచ్చింది అన్నారు. ప్రతిరోజు గంట పాటు యోగాసనాలు చేస్తే ఎప్పుడు కూడా ఆరోగ్యంగా ఉండగలుగుతామన్నారు. క్యాన్సర్ బారిన పడిన వారు యోగ ద్వారా నయమయ్యారని అనేకమంది చెబుతున్నారు అన్నారు. మనమంతా కూడా ఆచరించాలన్నారు. ఆయుష్ శాఖ ద్వారా అనేక మైనటువంటి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పట్టణ ప్రాంతాలలో సైతం యోగాసనాల కేంద్రాలు ఏర్పాటయ్యా అన్నారు. ఆరోగ్యం తర్వాతనే మిగతా ఆరోగ్యం తర్వాతనే మిగతాది ఏదైనా కాబట్టి మనమందరం కూడా ప్రతిరోజు గంట అభ్యసించాలని మన ఆరోగ్యం మనమే కాపాడుకోవాలని అన్నారు.

### ఆదిలాబాద్ ఎంపీ నగేష్

ప్రపంచమే సంబరపడే విధంగా ఈరోజు ప్రపంచవ్యాప్తంగా యోగ జరుపుతుందంటే ఎక్కడో భారత దేశంలో పుట్టినటువంటి యోగ.. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఒక్కరు కూడా అనుసరిస్తుదాని ఎంపీ జి నగేష్ అన్నారు. మేము సైన్స్ లో బాగా అభివృద్ధి చెందిన మాకు అన్ని విషయాలు తెలుసు ఏండ్ల సంవత్సరాల నుంచి గొప్పలు చెప్పుకున్నటువంటి దేశాలు కూడా మన భారతదేశం కూడా మార్గాన్ని ఎంచుకొని యోగ ను పాలు పంచుకుంటున్నారంటే మన దేశం యొక్క గొప్పతనం ఉన్నారు. 11 సంవత్సరాల కిందట చాలామంది అనుకున్నారు ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ యోగాను ప్రపంచవ్యాప్తంగా వ్యాప్తించేందుకు ఎంతో కృషి చేశారన్నారు. ఈరోజు ప్రపంచమే మన దారిన వెళు న్నారన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అన్న మాట .. ఆరోగ్యం అంటే అంత ఉంటది జీవితంలో అన్ని రకాలుగా నష్టపోతామన్నారు. ప్రపంచ దేశాలు కూడా ఆరోగ్యం పైన విద్యపైను బడ్జెట్ను ఖర్చు చేస్తున్నాయన్నారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల మన ఆరోగ్యాన్ని మనం కాపాడుకోవడానికి కాపాడుకుంటే ప్రభుత్వాల పైన కూడా భారం పడదన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు బ్రహ్మానందే . లాలమున్న భీమేషన్ రెడ్డి. రత్నాకర్ రెడ్డి ధోని జ్యోతి. మోహన్. విజయ్ మయూర్ చంద్ర. తదితరులు పాల్గొన్నారు

## దశాబ్దకాలం భ్రష్టుపట్టిన రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళన

భూభారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామని రెవెన్యూ వ్యవస్థలో భూ భారతికి ముందు భూ భారతి తర్వాత స్పష్టమైన మార్పు కనిపిస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు ముగిసిన నేపథ్యంలో మంత్రిగారు శనివారం అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూఆనాటి ప్రభుత్వం ఎంతో గొప్పగా 2020లో తీసుకువచ్చిన ఆర్వోఆర్ చట్టాన్ని తిరగరాసి పారదర్శక పాలనకు పెద్దపీట వేస్తూ రైతులు కష్టాలు తీర్చడమే ధ్యేయంగా భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామన్నారు. పదేళ్లలో రైతులు పడ్డ కష్టాలు బాధలు వారు ఏవిధమైన సమస్యలను ఎదుర్కొన్నారో చెప్పడానికి ఇటీవల నిర్వహించిన రెవెన్యూ సదస్సులే ఇందుకు ప్రత్యక్ష నిదర్శనమన్నారు. మూడు దశల్లో దాదాపు 10లక్షలకు పైగా భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు వచ్చాయన్నారు. ఏప్రిల్ 14వ తేదీన భూభారతి చట్టాన్ని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి చేతుల మీదుగా ఆవిష్కరించుకోవడం జరిగిందని ఆరోజు నుంచే రెవెన్యూ వ్యవస్థలో నూతన శకం ప్రారంభమైందన్నారు. ఈ చట్టాన్ని దశల వారీగా అమలులోకి తీసుకురావడం జరిగిందని మొదటి దశలో ఏప్రిల్ 17 నుంచి 30వ తేదీ వరకు 4మండలాల్లో నిర్వహించిన 72 రెవెన్యూ సదస్సుల్లో 12వేల దరఖాస్తులు , తర్వాత రెండవ దశలో మే 5వ తేదీ నుంచి 28 మండలాల్లో నిర్వహించిన 414 సదస్సుల్లో 46 వేల దరఖాస్తులు రాగా సాదాబైనామాల అంశం మినహా సుమారు 60 శాతంపైగా సమస్యలకు పరిష్కారం చూపడం జరిగిందన్నారు. ఈనెల 3వ తేదీ నుంచి 20వ తేదీ వరకు 561 మండలాల్లో 10,239 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించామని ఈ సదస్సుల్లో భూ సమస్యలకు సంబంధించి 8 లక్షల దరఖాస్తులు వచ్చాయని మొత్తంగా మూడు విడతల్లో 593 మండలాల్లో 10,725 రెవెన్యూ సదస్సులు నిర్వహించామని, ఇందులో 8.58 లక్షల దరఖాస్తులు వచ్చాయని వివరించారు. అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 67వేలు, భద్రాద్రి కొత్తగూడెం 61వేలు, వరంగల్ 54 వేలు, జయశంకర్ భూపాలపల్లి 48వేలు, నల్గొండ 42 వేల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. రెవెన్యూ సదస్సులకు ముందురోజే ఆయా గ్రామాల్లో రైతులకు ఉచితంగా దరఖాస్తులను ఇవ్వడం జరిగిందని ఎమ్మార్వో ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని రెవెన్యూ అధికారులే ప్రజల వద్దకు వచ్చి ఎలాంటి రుసుము లేకుండా దరఖాస్తులను స్వీకరించారని తెలిపారు. స్వీకరించిన వాటికి రశీదులను అందజేయడం జరిగిందన్నారు. వచ్చిన దరఖాస్తుల్లో ఇప్పటివరకు 3.27 లక్షల దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరిగిందని, మిగిలిన వాటిని కూడా త్వరితగతిన నమోదు చేయాలని అధికారులకు సూచించారు.

## యోగ ప్రతి మనిషి జీవన విధానంలో భాగం కావాలి



**హైదరాబాద్ వెలుతురు జూన్ 21:**
ప్రకృతిని ఆస్వాదిస్తూ ఎలాంటి వ్యాధులకు గురికాకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ తమ జీవన శైలిలో యోగాను భాగం చేయాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం డీఈఓ, డిఎంహెచ్ఓ, ఆశా వర్కర్ల ఆధ్వర్యంలో బంజారాహిల్స్ కేబీఆర్ జాతీయ పార్కులో నిర్వహించిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ఆయన పాల్గొని యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆరోగ్యానికి మానసిక ప్రశాంతతకు, జీవన శైలిలో సమతుల్యతకు యోగ ఎంతో దోహదపడుతుందన్నారు. ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని, దినచర్యలో భాగంగా యోగాను భాగం చేసుకోవాలని అన్నారు. జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి మాట్లాడుతూ సమాజంలో ఆరోగ్యవంతమైన జీవనం గడిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్లకు శిక్షణ ఇస్తుందని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనారోగ్యం బారిన పడకుండా ముందు జాగ్రత్తగా చర్యగా ఆరోగ్య జీవనశైలిని అలవర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఫిషర్మెన్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ జి. ముకుంద రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటి, డి ఈ ఓ ఆ రోహిణి, ఆర్డీవోలు రామకృష్ణ,సాయిరాం, జిల్లా అధికారులు, ఆశా వర్కర్లు, వైద్యశాఖ, రెవెన్యూ శాఖ సిబ్బంది, యువకు లు తదితరులు పాల్గొన్నారు

## సీబీఐకిస్తే ఫోన్ ట్యాపింగ్ దోషులను ఎప్పుడో....
# గుంజుకుపోయి జైల్లో వేసేవాళ్లం

మాత్రమే కాదు... చివరకి జడ్జీల ఫోన్లను కూడా ట్యాప్ చేశారు. అందుకే ఈ వ్యవహారంపై సీబీఐ విచారణ కోరాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నా. ఎందుకంటే గత ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి కూడా ఫోన్ ట్యాపింగ్ పై సీబీఐ విచారణకు డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చినంక ఆ పని ఎందుకు చేయడం లేదు? పెద్దాయన (కేసీఆర్) చెబితేనే ఫోన్ ట్యాపింగ్ చేశామని ఏసీబీ రాధాకిషన్ రావు స్వయంగా వాంగ్మూలమిచ్చిన తరువాత కూడా కేసీఆర్ కు ఎందుకు నోటీసులివ్వడం లేదు. సిరిసిల్ల కేంద్రంగా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని తేలినా కేటీఆర్ కు ఎందుకు నోటీసులిచ్చి విచారించడం లేదు? మాకు నోటీసులిస్తామని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం... కేసీఆర్ విషయంలో ఎందుకు వెనుకడుగు వేస్తున్నారు? కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య ఉన్న లోపాయికారీ ఒప్పందమేంది? నాపై కేసీఆర్ 109 కేసులు పెట్టారు. ప్రభాకర్ రావు లాంటి నీచుడు మా ఫోన్లను వింటూ మా పార్టీ కార్యకర్తలతో, కుటుంబ సభ్యులతో సొంత విషయాలు మాట్లాడుకుంటే ట్యాప్ చేసి రాచిరంపాన పెట్టి ఉసురుపోసుకున్న దుర్మార్గుడు ప్రభాకర్ రావు. అట్లాంటి వ్యక్తి కోర్టు నుండి ఉత్తర్వులు తెచ్చుకుని గడ్డాలు పెంచుకుని సిన్సియర్ వ్యక్తిలా మాట్లాడుతుంటే ఎవరూ నమ్మరు. ప్రభాకర్ రావుకు రాచమర్యాదలు చేయడం ప్రభుత్వం మానుకోవాలి. తగిన చర్యలు తీసుకోవాలి. ఎందుకంటే సీఎంవోలో అడ్డా వేసి ఫోన్ ట్యాపింగ్ చేస్తూ అందరి జీవితాలను నాశనం చేసిన వ్యక్తి అమాయకుడిలా నటిస్తుంటే నమ్మేదెవరు? మా అత్తమ్మ చనిపోతే 5వ రోజు ఇంటికొచ్చి రాత్రిపూట నైట్ డ్రెస్ వేసుకునే వచ్చేదాక ఏమీ మాట్లాడని పోలీసులు... ప్రభాకర్ రావు ఆదేశాల మేరకు నైట్ డ్రెస్ మీద నన్ను గుంజుకుపోయి తెల్లవార్లు 6 జిల్లాలు తిప్పుతూ అరెస్ట్ చేశారు. ప్రభాకర్ రావు నా దగ్గరున్న పోలీసులతో మాట్లాడిన ఫోన్ సంభాషణను నేను స్వయంగా విన్నాను. కేసీఆర్ పాలనలో మీడియాసహా ఎవరూ ఫోన్ మాట్లాడాలంటేనే భయం. భార్యతో, కొడుకుతో మాట్లాడాలన్నా వాట్సప్, ఫేస్ టైం, సిగ్నల్ కాల్స్ ద్వారా మాట్లాడుకునే దుస్థితిలో ఉన్నది నిజం కాదా? ఇగ కేసీఆర్ సంగతి చెప్పనక్కర్లేదు. అనుమానం పుట్టినంకే కేసీఆర్ పుట్టారు... అందుకే సొంత పార్టీ నేతల ఫోన్లను కూడా ట్యాప్ చేశారు. జడ్జీల ఫోన్లను కూడా ట్యాప్ చేసిన తరువాత కూడా కేసీఆర్ కు ఎందుకు నోటీసు ఇవ్వడం లేదు? ప్రభాకర్ రావుకు ఎందుకు రాచమర్యాదలు చేస్తున్నారు. దీనినిబట్టి పైకి విచారణ పేరుతో షో చేస్తూనే...లోలోపల వీళ్లను కాపాడుతోంది కాంగ్రెస్సేనని అర్ధమవుతోంది. పైగా ప్రభాకర్ రావు అమెరికా నుండి వచ్చే సమయంలోనే కేటీఆర్ అమెరికా వెళ్లింది నిజం కాదా? ఆయన యూఎస్ వెళ్లిన తరువాతే ప్రభాకర్ రావు ఇండియాకు వచ్చి విచారణకు హాజరవుతున్న మాట వాస్తవం కాదా? అక్కడ వాళ్లిద్దరు ఏం మాట్లాడుకున్నారో బయటపెట్టాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి లేదా? బీఆర్ఎస్ తో బీజేపీ ఒప్పందమన్నది తప్పుడు ప్రచారం. అసలు బీఆర్ఎస్ ను గద్దె దించింది బీజేపీ పార్టీయే. ఆనాడు అసలు కాంగ్రెస్ యాడ ఉంది? కేంద్రం నేరుగా సీబీఐ విచారణ జరిపించే అవకాశముంటే ఈ కేసును ఎప్పుడో తేల్చేసేవాళ్లం. ప్రభాకర్ రావు లాంటోళ్లకు రాచమర్యాదలిస్తామా? ఆయనతోపాటు కేసీఆర్, కేటీఆర్ సహా దోషులందరినీ గుంజుకుపోయి జైల్లో వేసేవాళ్లం. ఫోన్ ట్యాపింగ్ పై సిట్ నుండి ఫోన్ కాల్ వచ్చిన మాట నిజం. విచారణకు సహకరిస్తానని చెప్పిన. వాళ్లే నా దగ్గరకు వస్తామన్నారు. సరేనని చెప్పిన. ఈ విషయంలో చట్టప్రకారం నడుచుకుంటా.

## హైడ్రా అంటే కూల్చివేతలు కాదు

ఎరాలో వాల్యుయేషన్’ అంశంపై జరిగిన జాతీయ సదస్సులో రంగనాథ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సుస్థిర వ్యాపారానికి హైడ్రా దోహదం చేస్తోందని అందరూ గ్రహిస్తు న్నారని పేర్కొన్నారు. ఎలాంటి మోసాల కు ఆస్కారం లేకుండా సొంతింటి కలను సాకారం చేయడంలో రియల్ ఎస్టేట్ సంస్థలతో పాటు, ఆ ఇంటికి రుణాలు ఇచ్చే ఆర్థిక సంస్థలు కూడా బాధ్యత వహించాలని రంగనాథ్ సూచించారు .గతేడాది జులై 19న హైడ్రా ఏర్పడిందని.. అంతకుముందు వెలసిన నివాస ప్రాంతాలతో పాటు, అనుమతులు పొంది నిర్మాణ దశలో ఉన్న వాటి జోలికి వెళ్లబోమని స్పష్టం చేశారు. హైడ్రా ఏర్పాటైన తర్వాత నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగిస్తామన్నారు. హైడ్రా అంటే కూల్చివేతలు కాదు.. పర్యావరణ హితమైన నగరాభివృద్ధికి దోహదం చేసే సంస్థగా అందరూ గుర్తిస్తున్నారని వివరించారు. సర్వే నంబర్ ఒకటి చూపించి.. వేరే చోట ఇళ్ల నిర్మాణం చేపడుతున్నవారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆర్థిక సంస్థలు, పరిశ్రమలు, ప్రభుత్వ సంస్థలకు ఆస్తి విలువలను నిర్ణయించడంలో పారదర్శకత, నమ్మకం, కచ్చితత్వాన్ని నిర్ధరించడంలో వాల్యుయేషన్ నిపుణుల పాత్ర చాలా కీలకమైందన్నారు. స్థిరాస్తుల విలువ నిర్ధరించడంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎంత ఉపయోగంగా ఉన్నా.. క్షేత్రస్థాయి పరిశీలన కూడా అంతే ముఖ్యమన్నారు. గొలుసుకట్టు చెరువులను పునరుద్ధరించి.. వరద ముప్పులేని నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలనేది హైడ్రా లక్ష్యమని రంగనాథ్ స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే చెరువులు, నాలాలు, పార్కులు, రహదారుల ఆక్రమణలను నిరోధించి.. ప్రజా అవసరాలకు ఉద్దేశించిన స్థలాలను కాపాడేందు కు హైడ్రా ప్రాధాన్యతనిస్తోందన్నారు. ఓఆర్ఆర్ పరిధిలో వెయ్యికి పైగా ఉన్న చెరువుల పునరుద్ధరణ జరిగి.. పార్కులన్నీ పచ్చగా ఉన్నప్పుడు పర్యావరణ సమతుల్యత సాధించగలుగుతామన్నారు.

## దేశంలో తెలంగాణలోనే స్టార్టప్ విజయవంతమైంది

తెలంగాణ విజయగాథను కేటీఆర్ వినిపించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. దశాబ్దాల పోరాటం తర్వాత 2014లో తెలంగాణ ఏర్పడింది. స్వతంత్ర భారతంలో అద్భుతమైన ఆర్థిక పురోగతి, ప్రగతిని చూపించిన రాష్ట్రం తెలంగాణ. అహింసాయుతంగా జరిగిన ఒక మహా అద్భుత పోరాటం తెలంగాణ ఉద్యమం. తెలంగాణ విజయాన్ని కేవలం అంకెలతో మాత్రమే చెప్పుకుంటే సరిపోదు. ఆత్మగౌరవం, పట్టుదలకు ప్రతిరూపంగా చెప్పుకోవడంతో పాటు లక్షలాది మంది భారతీయులకు భవిష్యత్తుపై భరోసాను ఇచ్చిన విజయగాథ లాగా తెలంగాణను చూడాలి. సబ్బండ వర్ణాల భాగస్వామ్యంతో సాధించిన సమ్మిళిత వృద్ధిలాగా తెలంగాణ విజయాన్ని చెటప్పుకోవచ్చు అని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం తెలంగాణలో ఉంది. 2015 నుంచి 2019 మధ్య కాలంలో కేవలం నాలుగు సంవత్సరాల స్వల్ప కాలంలోనే కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేశాము. అమెరికా అవతల హైదరాబాద్‌లోనే అమెజాన్ అతిపెద్ద క్యాంపస్ ఉంది. ప్రపంచంలోనే అతిపెద్ద ఇన్నోవేషన్ క్యాంపస్ టీ-హబ్ హైదరాబాద్‌లో ఉంది. ప్రపంచంలోని మూడో వంతు వ్యాక్సిన్ ఉత్పత్తి తెలంగాణలో జరుగుతుంది. ప్రపంచంలోనే ఐదు అతి పెద్ద టెక్ దిగ్గజ కంపెనీలు హైదరాబాద్‌లోనే తమ క్యాంపస్‌లను ఏర్పాటు చేశాయి. ఐటీ రంగ ఉద్యోగ కల్పనల్లో వరుసగా రెండు సంవత్సరాల పాటు బెంగళూరుని హైదరాబాద్ దాటింది అని కేటీఆర్ గుర్తు చేశారు. కొత్త రాష్ట్రంగా శిథిలాల నుంచి గెలుపు సౌధాలను తెలంగాణ నిర్మించింది. కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలతో మేము తెలంగాణ రాష్ట్రంగా నూతన ప్రయాణాన్ని మొదలుపెట్టాం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఒక పరిశ్రమ ఏర్పాటు చేయాలంటే అనుమతుల కోసం ఎన్ని రోజులు పడుతుందో ఎవరు చెప్పలేని పరిస్థితి ఉండేది. కానీ మేం అధికారంలోకి వచ్చిన తర్వాత 15 రోజుల్లో అనుమతులు వచ్చేలా చేశాం. ఒకవేళ 15 రోజుల్లో లోపు అనుమతులు రాకపోతే ఆ పరిశ్రమను ప్రారంభించుకోవచ్చు. భారతదేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఇలాంటి అవకాశం లేదు అని కేటీఆర్ తెలిపారు. వ్యక్తుల కంటే విధానాలకే మేం ప్రాధాన్యత ఇచ్చాము. భారతదేశంలోని 65 శాతం ప్రజలు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వ్యవసాయ రంగంపైనే ఆధారపడి ఉన్నారు. అందుకే మేము వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చాము. 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో నేరుగా దాదాపు రూ. 75 వేల కోట్లు జమచేసిన రాష్ట్రం దేశంలోనే కాదు ప్రపంచంలోనే ఎక్కడా లేదు. మేం తీసుకొచ్చిన ఈ పథకం అద్భుత ఫలితాలను ఇచ్చింది. అందుకే 2014లో ధాన్యం ఉత్పత్తిలో 14వ స్థానంలో ఉన్న తెలంగాణ పంజాబ్, హర్యానా దాటి 2022 నాటికి నంబర్ వన్‌కు చేరింది అని కేటీఆర్ తెలిపారు. బటర్ ఫ్లై ఎఫెక్ట్ గురించి చెప్పుకున్నట్టే కేసీఆర్ ఎఫెక్ట్ గురించి కూడా చెప్పుకోవాలి. ప్రజల జీవితాలను మార్చాలన్న సంకల్పం ఉన్న నాయకుడు అధికారంలో ఉంటే ఏం జరుగుతుంది అనడానికి తెలంగాణ విజయగాథనే నిదర్శనం. కోటి ఇండ్లకు శుద్ధి చేసిన తాగునీటిని అందించిన ఏకైక రాష్ట్రం భారతదేశంలో తెలంగాణ ఒకటి. 80 మీటర్ల సముద్ర మట్టం నుంచి 618 మీటర్లకు నీటిని తీసుకెళ్లే ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకాన్ని కేసీఆర్ ప్రారంభించారు. ఇన్ లాండ్ ఫిషరీస్‌లో తెలంగాణ నెంబర్ వన్. పారిశ్రామిక అవసరాల కోసం తగినంత నీటిని అందుబాటులో ఉంచిన రాష్ట్రం తెలంగాణ. కేసీఆర్ హయాంలో ఫ్లోరోసిస్ పూర్తిగా నిర్మూలించబడింది. హైదరాబాద్ లాంటి నగరానికి నీటి సమస్యలు లేకుండా శాశ్వత పరిష్కారాన్ని కేసీఆర్ చూపించారు. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థకు ప్రతినిధిగా మీ భాగస్వామ్యం కోసం వచ్చాను. మనం కలిసి అద్భుతాలు చేయవచ్చు. తెలంగాణకు అద్భుతమైన భవిష్యత్తు ఉందని నేను బలంగా నమ్ముతున్నాను. ఈ ప్రపంచానికి ఇండియానే భవిష్యత్తు. తెలంగాణ తన విజయ ప్రస్థానాన్ని కొనసాగిస్తూనే ఉంటుంది అని కేటీఆర్ పేర్కొన్నారు.

### బూర్గంపాడు ఘటన అనుమానుషం

బూర్గంపాడు మండలంలో గిరిజన మహిళలపై దాడి అమానుషమని కేటీఆర్ పేర్కొన్నారు. బూర్గంపాడు ఘటన సీఎం ఆలోచనలకు అద్దం పడుతోందన్నారు. సీఎంగా అలాంటి వ్యక్తి ఉంటే రాజ్యాంగం ఎక్కడ అమలవుతుంది..? దేశానికి రాహుల్ గాంధీ ఇచ్చే హామీ ఇదేనా..? దేశ మహిళలకు ప్రియాంకా గాంధీ ఇదే గౌరవం కోరుకుంటున్నారా..? మల్లిఖార్జున ఖర్గే మాట్లాడుతున్న సమానత్వం ఇదేనా..? అని కేటీఆర్ ప్రశ్నించారు.

## జనాభా పెరుగుదలే అభివృద్ధికి ఆటంకం

తలసరి ఆదాయం విషయంలో ప్రపంచంలో తొలి పది దేశాల్లో భారత్ ఎందుకు లేదని అడిగిన ఓ ప్రశ్నకు స్పందిస్తూ.. దేశ జనాభా ఇందుకు కారణమన్నారు. జనాభా నియంత్రణను భాషా లేదా మతపరమైన సమస్యగా కాకుండా ఆర్థిక సమస్యగా చూడాలన్నారు. చాలా అభివృద్ధి జరుగుతున్నా.. ఫలితాలు మాత్రం అందరికీ అందడం లేదన్నారు. ఇందుకు జనాభా పెరుగుదలే కారణమన్నారు. గత రెండు పర్యాయాల్లో మోదీ ప్రభుత్వం సాధించిన అనేక విజయాలను ఈ సందర్భంగా గడ్కరీ ప్రస్తావించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తన పాత్రపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గత 11 ఏళ్లలో చూసింది కేవలం న్యూస్ రీల్ మాత్రమేనని, అసలైన సినిమా ఇంకా మిగిలే ఉందని వ్యాఖ్యానించారు. ఏదేమైనా తాను చేయాల్సిన పనులను పార్టీ నిర్ణయిస్తుందని, ఏ బాధ్యతలు అప్పగించినా నిర్వర్తించేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. ‘ఇప్పటివరకు చూసిందంతా న్యూస్ రీల్ మాత్రమే. అసలైన సినిమా ఇంకా ప్రారంభం కాలేదు. కార్యకర్తలు ఏం చేయాలి, బాధ్యతలు ఏంటనే విషయాన్ని పార్టీ నిర్ణయిస్తుంది. పార్టీ అప్పగించిన బాధ్యతలను నేను నిర్వర్తిస్తా. ఇటీవల రోడ్ల పనుల కంటే వ్యవసాయం ఇతర సామాజిక కార్యక్రమాలపై నేను ఎక్కువగా దృష్టి సారిస్తున్నా‘ అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. 11ఏళ్ల మోదీ పాలన గురించి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన గడ్కరీ.. విదర్భలో రైతుల ఆత్మహత్యలను ఆపేందుకు కృషి చేయాలన్నదే తన కోరిక అన్నారు.


## ఎన్నికల సిసి ఫుటేజీ
# ఇవ్వడం కుదరదు

సరైందికాదని కూడా ఇసి అభిప్రాయం వ్యక్తం చేసింది. ఓటర్ల గోప్యత, వారి భద్రతా సమస్యలకు సంబంధించి ప్రజాప్రాతినిధ్య చట్టం 1950/1951లో నిర్దేశిరచిన చట్టపరమైన స్థితికి, సుప్రీంకోర్టు ఆదేశాలకు ఇది విరుద్ధమని చెబుతున్నారు. ఏదైనా సమూహం లేదా వ్యక్తి, ఓటర్లను సులభంగా గుర్తించడానికి వీలుగా ఫుటేజ్‌ను బహిర్గత పర్చడంవల్ల ఓటు వేసిన ఓటర్లు, ఓటు వేయని వారు ఇద్దరూ సామాజిక వ్యతిరేకుల ఒత్తిడి, వాళ్ల నుంచి వివక్ష, బెదిరింపులకు గురవుతారని తెలిపింది. అంతేకాదు, ఉదాహరణకు ఒక నిర్దిష్ట రాజకీయ పార్టీకి ఒక నిర్దిష్ట బూత్‌లో తక్కువ ఓట్లు వస్తే, అఅ÷ం ఫుటేజ్ ద్వారా ఏ ఓటరు ఓటు వేశారో, ఏ ఓటరు ఓటు వేయలేదో సులభంగా గుర్తించగలుగుతుంది. ఆ తర్వాత, ఓటర్లను వేధించవచ్చు లేదా బెదిరించవచ్చు అని ఎన్నికల సంఘం వర్గాలు అంటున్నాయి. కాగా, తాజాగా జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పక్రియలో అవకతవకలు జరిగాయని రాహుల్ గాంధీ ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ పక్రియకు సంబంధించిన సీసీ ఫుటేజీలను బహిరంగ పర్చాలని రాహుల్, కేంద్ర ఎన్నికల సంఘాన్ని రాహుల్ డిమాండ్ చేశారు. ఇలా ఉండగా, ఎన్నికల ఫలితంపై 45 రోజుల్లోగా ఎలాంటి ఫిర్యాదులు రాకపోతే సదరు ఎన్నికల పక్రియకు సంబంధించిన సీసీటీవీ కెమెరా రికార్డింగ్‌లు, వెబ్ కాస్టింగ్ , వీడియో ఫుటేజ్‌లను తొలగించాలని రాష్ట్ర ఎన్నికల అధికారులకు కేంద్ర ఎన్నికల సంఘం సూచించింది. దీనికి సంబంధించి ఆయా రాష్ట్రాల ఎన్నికల ప్రధాన అధికారులకు మే 30న ఎన్నికల సంఘం లేఖలు పంపింది. ఈ నేపథ్యమే ప్రస్తుత చర్చకు దారితీసింది. అయితే, ఈ విషయంపై రాహుల్ గాంధీ తన స్టాండ్‌ను పలు సందర్భాల్లో సమర్థించుకుంటున్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మ్యాచ్ ఫిక్సింగ్ జరిగిందని, ప్రజాస్వామ్యం రిగ్గింగ్‌కు గురైందని ఆరోపిస్తున్నారు. బీజేపీ ఓడిపోయే అవకాశం ఉన్నప్రతి చోట ఇలాగే జరుగుతోందని.. త్వరలో బీహార్‌లోనూ ఆ పార్టీ ఇదే చేయబోతుందని రాహుల్ జోస్యం చెబుతున్నారు.

## 369మందిని పొట్టన పెట్టుకున్న కాసు

అలియాస్ తీన్మార్ మల్లన్న డిమాండ్ చేశారు. శనివారం బంజారాహిల్స్‌లోని కేబీఆర్ పార్కు వద్దకు తెలంగాణ బీసీ సంఘాల నేతలతో కలిసి వచ్చిన చింతపండు నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు కేబీఆర్ పార్కు వద్ద ప్రొ. జయశంకర్ నేషనల్ పార్కు అంటూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. జై తెలంగాణ.. జై బీసీ అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ మాట్లాడుతూ.. 1969లోని తెలంగాణ తొలిదశ ఉద్యమంలో సీఎంగా ఉన్న కాసు బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో 369 మందిని పొట్టన పెట్టుకున్నారని, అలాంటి వ్యక్తి పేరు నగరం నడిబొడ్డున పార్కుకు పెట్టడంతో పాటు విగ్రహాన్ని ఏర్పాటు చేయడం యావత్ తెలంగాణ సమాజానికి సిగ్గుచేటు అన్నారు. బీసీ బిడ్డ అయిన ప్రొఫెసర్ జయశంకర్ పేరును కేబీఆర్ పార్కుకు పెడుతున్నామని, త్వరలోనే కాసు బ్రహ్మానందరెడ్డి విగ్రహాన్ని ఇక్కడినుంచి ప్రొ÷–లకెయిన్లతో పెకిలించి పారవేస్తామని హెచ్చరించారు. తెలుగుతల్లి ÷÷–లఓల్గ÷వర్‌ను బెల్లి లలిత ÷÷–లఓల్గ÷వర్‌గా మార్చాలని, ఎల్‌బీనగర్‌లోని మాధవరెడ్డి ÷÷–లఓల్గ÷వర్‌ను శ్రీకాంతచారి ÷÷–లఓల్గ÷వర్‌గా మార్చాలని డిమాండ్ చేశారు. ప్రొ. జయశంకర్ నేషనల్ పార్కుగా నామకరణం చేస్తూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగిస్తే కాసు బ్రహ్మానందరెడ్డి విగ్రహాన్ని కూల్చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ పొలిటికల్ జేఏసీ కో ఆర్డినేషన్ కమిటీ చైర్మన్ నందగాని హరిశంకర్ గౌడ్, విశ్వకర్మ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేములవాడ మదన్‌మోహన్ చారి, జేఏసీ నేతలు బందారపు నర్సయ్య, రాళ్లబండి విష్ణుచారి, నాగరాజు, బిక్షపతి, సోమాచారి, బయ్య వెంకటేశ్వర్లు యాదవ్ ,పంతం శ్రీనివాస్, రవికిరణ్ , సీతా యాదగిరి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పాడి కౌశిక్ రెడ్డికి ఊరట



ఇవ్వకుండా అరెస్టు చేశారని కౌశిక్‌రెడ్డి తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. ఇరు వైపులా వాదనలు విన్న న్యాయమూర్తి.. కౌశిక్‌రెడ్డికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేశారు. భారాస నేతల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని మాజీ ఎంపీ వినోద్ కుమార్ ఆరోపించారు. కాజీపేట కోర్టు.. కౌశిక్‌రెడ్డి రిమాండ్‌ను తిరస్కరించిన అనంతరం భారాస నేతలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజా సమస్యలపై కౌశిక్‌రెడ్డి పోరాడుతున్నందుకే అక్రమ కేసులు పెడుతున్నారని ధ్వజమెత్తారు. రెండేళ్ల క్రితం కేసులో అరెస్టు చేసి, కుట్ర పూరితంగా సెక్షన్లు మార్చారని ఆరోపించారు. పోలీసులు పెట్టిన సెక్షన్లు సరైనవి కావని తమ న్యాయవాదులు వాదించారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరించినా కోర్టులో న్యాయం జరిగిందన్నారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా తామంతా ప్రజల్లో ఉండి పోరాడుతామన్నారు.

## బోనాల ఉత్సవాల సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బీసీ చేతి వృత్తుల వస్తు ప్రదర్శన శాల

- మంత్రి పొన్నం ప్రభాకర్ రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ

**హైదరాబాద్ వెలుతురు జూన్ 21:**



తెలంగాణ ప్రభుత్వము బోనాల ఉత్సవాల సంధర్బంగా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 25-06-2025 నుండి 29.06.2025 వరకు 5 రోజుల పాటు బి.సి. చేతివృత్తుల కళాకారులచే తయారుచేసిన వివిధ వస్తువుల ప్రదర్శన మరియు విక్రయము (Exhibition) ప్రతిష్టాత్మకంగా టాంక్ బండ్, అంబేద్కర్ విగ్రహము ప్రక్కన గల HMDA గ్రౌండ్ లో నిర్వహించబడును.. ఇట్టి ప్రదర్శనలో కుమ్మరులు వారు తయారుచేసిన మట్టిపాత్రలు, గౌడన్నలచే 'నీరా' స్టాల్, మేదరివారు తయారు చేసిన వెదురు వస్తువులు, హ్యాండ్ లూమ్స్ (పోచంపల్లి ఇక్కత్, గద్వాల్, నారాయణపేట్) పూసలవారి సామగ్రి అలాగే ఇతర బిసి వర్గాలచే తయారుచేసిన వస్తువులు, ఇదీ కాకుండా తెలంగాణ వంటకాలు, బెస్త సోదరులచే చేప వంటకాలు మరియు ఇతర భోజన స్టాల్స్ ప్రదర్శించబడతాయి మరియు కొనుగోలుకు అందుబాటులో ఉంటాయి. ఈ ప్రదర్శన ప్రతిరోజు ఉదయం 10:00 గంటల నుండి రాత్రి 09:30 గంటల వరకు ఉంటుంది. ఇట్టి ప్రదర్శనకు ప్రజలకు ఉచిత ప్రవేశము అందించబడుతుంది. కనుక ఇట్టి ప్రదర్శనకు ప్రజలు హాజరై ప్రదర్శనను తిలకించి వారికి నచ్చిన వస్తువులు కొనుగోలు చేసి విజయవంతము చేయాలని బి.సి. సంక్షేమ శాఖ తరపున విజ్ఞప్తి చేస్తున్నాను.

## 27 కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ప్రత్యేక సమావేశం

**హైదరాబాద్,జూన్21( వెలుతురు):**

కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ప్రత్యేక సమావేశం ఈనెల 27న జరగనుంది. బోర్డులో పనిచేస్తున్న ఇంజనీర్లు, ఉద్యోగులకు గతంలో ఇచ్చిన ప్రత్యేక ఇన్సెంటివ్‌లకు సంబంధించిన అంశంపై కేఆర్ఎంబీ ప్రత్యేకంగా భేటీ కానుంది. ప్రత్యేక ఇన్సెంటివ్‌లకు సంబంధించిన మొత్తాన్ని వారి నుంచి రికవరీ చేయాలన్న అంశం రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం వరకు వెళ్లింది. హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పు కూడా ఇచ్చింది. ఇందుకు సంబంధించి రెండు రాష్ట్రాలతో చర్చించి ఓ నిర్ణయానికి రావాలన్న ఉద్దేశంతో బోర్డు ఈనెల 27న ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసింది. కృష్ణా బోర్డు 20వ ప్రత్యేక సమావేశం హైబ్రిడ్ విధానంలో జరగనుంది. ఈ మేరకు బోర్డు సభ్యకార్యదర్శి డీఎం రాయిపురే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల అధికారులకు సమాచారం ఇచ్చారు.

## హామీ మేరకు రైతుభరోసా నిధులు విడుదల

- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి



**హైదరాబాద్,జూన్21( వెలుతురు):**

రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధుల జమ కొనసాగుతోంది. ఇచ్చిన హామీ మేరకు నిధలును జమ చేస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో ముందుంటుందని అన్నారు. అన్నదాతలకు సకాలంలో వ్యవసాయ పెట్టుబడి అందేలా చేస్తున్నామని అన్నారు. శనివారం 9 ఎకరాల వరకు రైతు భరోసా నిధులు విడుదలయ్యాయి. ఆరు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో రూ.7,770.83 కోట్లు జమ చేసినట్టు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. భారాస హయాంలో రైతుబంధు నిధుల విడుదల నెలలపాటు సాగేదని విమర్శించారు. 'మేం వేగంగా రైతు భరోసా ఇస్తుంటే భారాస నేతలు డ్రామాలు చేస్తున్నారు. ఓఆర్ఆర్ లోపల సాగు భూములను గుర్తించి వాటికీ రైతు భరోసా ఇస్తాం. పంట సాగయ్యే ప్రతి భూమికి రైతు భరోసా చెల్లిస్తాం. కోతల ప్రభుత్వమనే భారాస పార్టీని ప్రజలు తిరస్కరించారు. భారాస ప్రభుత్వం రుణమాఫీని ఎన్నేళ్లలో చేసిందో గుర్తు చేసుకోవాలి' అని తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

## పహాడీషరీఫ్ పరిధిలో భారీ అగ్నిప్రమాదం

- డెకరేషన్ గోదాములో మంటలు

**హైదరాబాద్,జూన్21( వెలుతురు):**

రాచకొండ కమిషనరేట్ పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధి వాదియే ముస్తఫా కాలనీలో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. పెళ్లి మండపాలలో డెకరేషన్ కు ఉపయోగించే సామగ్రి గోదాంలో ఒక్కసారిగా మంటలు చెలరేగి దట్టమైన పొగలు అలుముకున్నాయి. పొగలను గమనించిన స్థానికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. గోదాం వద్దకు వెళ్లి చూడటంతో అప్పటికే మంటలు పెద్ద ఎత్తున ఎగిసిపడుతున్నాయి. విషయాన్ని పహాడ్ షరీఫ్ పోలీసులకు చెప్పడంతో సంఘటన స్థలానికి చేరుకున్నారు. పోలీసులు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. మంటలు అదుపు చేశారు. అప్పటికే స్థానికంగా ఉండే కొందరు గోదాంలో నుంచి సామాన్లను బయటకు చేర్చే ప్రయత్నం చేశారు.అప్పటికే.. గోదాంలో చాలా సామగ్రి అగ్నికి ఆహుతి అయ్యింది. గోదాంలో మంటలు అంటుకోవడానికి కారణం షార్ట్ సర్క్యూట్ అని స్థానికులు అంటున్నారు. గోదాంలో మంటలు చెలరేగడానికి కారణం షార్ట్ సర్క్యూట్ అయి ఉంటుందా లేదా? ఇంకా ఏదైనా కారణం ఉందా? అనే కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు.. తమకు బస్తీలో ఎలాంటి సౌకర్యాలు లేవని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ప్రమాదం జరిగినప్పుడు ఎవరూ సమయానికి స్పందించడం లేదని అంటున్నారు. ఇలాంటి అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాలను అరిచేతిలో పెట్టుకుని జీవిస్తున్నామన్నారు. అధికారులకు సమాచారం అందించిన గంటన్నరకు ఇక్కడికి చేరుకున్నారని ఆరోపించారు.

## కొనసాగుతున్న రైతుభరోసా నగదు జమ

- 9ఎకరాల వరకు ఉన్నవారికి నగదు బదిలీ




**హైదరాబాద్, జూన్21 ( వెలుతురు):**

అన్నదాతలను ఆర్థికంగా ఆదుకునేందుకు తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని ప్రవేశపెట్టి నగదును జమ చేస్తోంది. ఈ ప్రక్రియలో భాగంగా 9 ఎకరాల వరకు ఉన్న రైతులకు నగదు జమ అయ్యింది. రైతు భరోసాలో భాగంగా రైతుల ఖాతాల్లో ప్రభుత్వం నిధులు జమ చేస్తోంది. గత కొద్దిరోజుల నుంచి ఎకరాల వారీగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతున్నాయి. శుక్రవారం 7 ఎకరాల వరకు పొలం ఉన్న రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యాయి. ఇందుకోసం ప్రభుత్వం 905.89 కోట్లు విడుదల చేసినట్లు మంత్రి తుమ్మల తెలిపారు. శనివారం 9 ఎకరాల వరకు పొలం ఉన్న రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యాయి. ప్రభుత్వం ఇప్పటి వరకు 66.19 లక్షల మంది రైతుల ఖాతాల్లో నిధులు జమ చేసింది. గురువారం నాడు 4,43,167 మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేసింది. భూమి పరంగా .. 106 లక్షల ఎకరాలకు పంట సహాయం అందించినట్లు ప్రభుత్వం ప్రకటించింది.

## ఫోన్ ట్యాపింగ్ తో అనేక మంది జీవితాలను కేసీఆర్ నాశనం చేశారు

సిరిసిల్ల కేంద్రంగానే ఫోన్ ట్యాపింగ్ జరిగింది

దీనివెనుక ఎవరున్నారో ప్రజలందరికీ తెలుసు

అనేక మంది ఉసురు పోసుకున్న దుర్మార్గుడు ప్రభాకర్ రావు

నాతోసహా బీజేపీ నేతలందరి ఫోన్లను ట్యాప్ చేసిన నీచుడు ప్రభాకర్ రావు

రేవంత్ రెడ్డి, ఉత్తమ్ తోపాటు జడ్జిలు, ఐఏఎస్, ఐపీఎస్ అధికార్ల ఫోన్లను కూడా ట్యాప్ చేశారు

అనుమానం పుట్టినంకే కేసీఆర్ పుట్టారు... అందుకే సొంత పార్టీ నేతల ఫోన్లను కూడా ట్యాప్ చేశారు

జడ్జీల ఫోన్లను కూడా ట్యాప్ చేస్తే సీబీఐ విచారణ కోరాలి

గతంలో కాంగ్రెస్ కూడా ఫోన్ ట్యాపింగ్ పై సీబీఐ విచారణ జరపాలని డిమాండ్ చేశారు

కేసీఆర్ చెబితేనే ఫోన్ ట్యాపింగ్ చేశామని ఏసీబీ రాధాకిషన్ రావు వాంగ్మూలమిచ్చినా కేసీఆర్ కు ఎందుకు నోటీసులివ్వలేదు?

కేసీఆర్ కు, కేటీఆర్ కు నోటీసులివ్వడానికి ఎందుకు వెనుకాడుతున్నారు?

మీ ఇద్దరి మధ్యనున్న రహస్య ఒప్పందమేంటి?

నాపై కేసీఆర్ ప్రభుత్వం 109 కేసులు పెట్టింది

సీఎం ఆఫీస్ ను అడ్డాగా చేసుకుని మేం ఫోన్లో మాట్లాడుకునే విషయాలన్నీ విన్న నీచుడు ప్రభాకర్ రావు

ప్రభాకర్ రావుకు రాచ మర్యాదలు ఇవ్వడం ప్రభుత్వం మానుకోవాలి

ప్రభాకర్ రావు ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నాడని నేను 100 సార్లు చెప్పిన

టెన్త్ హిందీ పేపర్ లీక్ పేరుతో అర్ధరాత్రి ఇంట్లోకి వచ్చి నేను నైట్ డ్రస్ తో ఉన్నానని తెలిసినా ప్రభాకర్ రావు ఆదేశాలతోనే నన్ను



అరెస్ట్ చేశారు

ప్రభాకర్ రావుతో పోలీసులు ఇదే విషయంపై ఫోన్లో మాట్లాడుతుంటే స్వయంగా నేనే విన్న

కేసీఆర్ పాలనలో మీడియాసహా అందరి ఫోన్లను ట్యాప్ చేశారు

జర్నలిస్టులు సైతం వాట్సాప్, ఫేస్ టైం, సిగ్నల్ ద్వారా మాట్లాడుకునే దుస్థితి తీసుకొచ్చారు

వాట్సాప్ కాల్ ను కూడా ట్యాప్ చేసిన మూరు?డు ప్రభాకర్ రావు

కేసీఆర్, కేటీఆర్ లను కాపాడేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య లోపాయికారీ ఒప్పందం కుదిరింది

అందుకే కేసీఆర్, కేటీఆర్ లకు నోటీసులివ్వడం లేదు

ప్రభాకర్ రావు అమెరికా నుండి ఇండియాకు వచ్చే ముందే కేటీఆర్ యూఎస్ వెళ్లింది నిజం కాదా?

కేటీఆర్ అమెరికా వెళ్లిన తరువాతే ప్రభాకర్ రావు ఇండియాకు వచ్చి సరెండర్ అయ్యారు

బీఆర్ఎస్ ను గద్దె దించింది బీజేపీ పార్టీయే

కేసీఆర్ మెడలు వంచేలా పోరాటాలు చేసిందే బీజేపీ


బీఆర్ఎస్ తో అండర్ స్టాండింగ్ ఉంటే ఎందుకు పోరాటాలు చేస్తాం

ఫోన్ ట్యాపింగ్ పై సీబీఐ విచారణకు మేం సిద్ధం

కేంద్రం నేరుగా సీబీఐ విచారణ జరిపే అవకాశం లేదు కాబట్టే ఆగుతున్నాం

లేకుంటే ఎప్పుడో ఫోన్ ట్యాపింగ్ నిందితులందరినీ గుంజుకుపోయి చట్ట ప్రకారం బొక్కలో వేసే వాళ్లం

**కరీంనగర్ వెలుతురు జూన్ 21:**



# సంపాదకీయం..

## అధికార లేమితే అరచాక చర్యలు !

అధికారంల లేకపోతే ఎంతగా తెగిస్తారనడానికి తెలుగు రాష్ట్రాల్లో ఉన్న విపక్షాలే నిదర్శనం. ఎపిలో అయితే జగన్ తన విధ్వంసక రాజకీయాన్ని మరోమారు ప్రయోగిస్తున్నారు. పల్నాడు పర్యటనలో ఆయన చేసిన హంగామా ఇద్దరి ప్రాణాలు తీసింది. చనిపోయిన ఓ వ్యక్తిని పరామర్శించడానికి వెళ్లే క్రమంలో ఇంత హంగామా అవసరమా అన్నదే సామాన్యుల ప్రశ్న. పరామర్శలకు వెళుతున్నారా లేక...రాజకీయ హంగామాకా అన్నది జగన్ జవాబిచ్చుకోవాలి. జగన్ అధికారంలో ఉండగా ప్యాలెస్ దిగిరాలేదు. సామాన్యుల గోడు పట్టించుకోలేదు. అమరావతి రైతుల ఆందోళనలు వినలేదు. చనిపోయిన వారి గురించి ఆలోచించలేదు. ఇలాంటి మనస్తత్వం ఉన్న జగన్ కేవలం రాజకీయ అధికారమే లక్ష్యంగా ఐదేళ్ల పాలన సాగించారు. తెలంగాణ, ఆంధ్రాలో విపక్షంలో ఉన్న బిఆర్ఎస్, వైకాపాలు తమది ..ఒక్కటే రాగం అన్న చందంగా విమర్శలతో కాలం గడుపుతున్నారు. అప్పుడే కొంపలు అంటుకు పోయాయని, తాము ఉంటే అంటుకునేవి కావన్న రీతిలో గగ్గోలు పెడుతున్న తీరు దారుణంగా ఉంటోంది. తమ పాలనా కాలంలో స్వర్గాన్ఇన భువికి దించామన్న లెవల్లో వీరు ప్రాచరం చేసుకుంటున్నారు. అధికారంలో ఉన్నప్పుడు చెయ్యాల్సిన దురాగతాలన్నీ చేసి ఇప్పుడు ప్రజాస్వామ్యం గురించి, పత్రికా స్వేచ్ఛ గురించి, పోలీసుల వేధింపుల గురించి మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది. ఇది చాలదన్నట్లు ఇప్పటి కిప్పుడు ఎన్నికలు జరిగితే తమదే అధికారం అని బిఆర్ఎస్ తమ బాకా పత్రికలో కథనాలు రాయించు కుంటోంది. నిజానికి విమర్శలకు కూడా హద్దులు ఉండాలి. రెండు పార్టీల నేతలు రోజూ ఏదో ఒక అంశం తీసుకుని పదేపదే విమర్శలు చేస్తున్నారు. ఎంతగా అంటే ఒకరోజు మీడియాతో మాట్లాడడం, మరుసటి రోజు దానినే ట్విట్టర్ ద్వారా వల్లించడం, తరవాతి రోజు దానిపై సొంత పత్రికల్లో కథనాలు రాయించడం అలవాటు చేసుకున్నారు.చేతిలో పత్రికలు, బాకా ఛానలళ్లు ఉన్నాయన్న ధైర్యంతో ఏదిపడితే అదే వార్తలుగా మలుస్తున్నారు. ప్రజలసమస్యలు పక్కకు పోయాయి. వారి బాకాలకు ప్రాధాన్యం ఏర్పడింది. నవ్విపోదురు గాక నాకేంటన్న చందంగా .. తమపాలనా కాలంలోని గత పాపాలను ప్రజలు మరచి పోవాలన్న ఏకైక లక్ష్యంతో జంకూగొంకూ లేకుండా విమర్శలతో కాలం గడిపేస్తున్నారు. ఎపిలో జగన్, తెలంగాణలో కెటిఆర్, హరీష్ రావులు ఈ అబద్దాల ప్రచారంలో ఆరితేరారు. తెలంగాణలో ఇప్పుడు కవిత కూడా బలయుదేరారు. పదేళ్లు అధికారం వెలగబెట్టిన సమయంలో గుర్తుకు రాని సమస్యలన్నీ ఇప్పుడే గుర్తుకు వస్తున్నాయి. బిసిలకు రాజ్యాధికారం, రిజర్వేషన్లు, పూలే విగ్రహాలు అన్నీ కవిత నోటినుంచి తన్నుకు వస్తున్నాయి. అధికారంలో ఉన్నప్పుడు వివిధ మార్గాల్లో సొంత ఆదాయం పెంచుకున్న వీరు ఇప్పుడు ప్రభుత్వంలో ఉన్న చంద్రబాబును, రేవంత్‌ను అడ్డగోలుగా దోచుకుంటున్నారని గగ్గోలు పెడుతున్నారు. అధికారమంటే దోచుకోవడమే అన్న చందంగా ఐదేళ్లు జగన్, పదేళ్లు బిఆర్ఎస్ నేతలు దోచుకున్న విషయాన్ని ప్రజలు ఇంకా మరచి పోలేదు. ప్రభుత్వ వనరులను,ఖజానాను కొల్లగొట్టి తమ సొంత వనరులు సమకూర్చుకున్న నేతలుగా చరిత్రలో వీరు నిలిచి పోయారు. అసలు ఎపి విభజన జరిగిందే వీరి ఆదాయాలు పెంచడానికి అన్న చందంగా రాష్ట్రాల తీరు మారింది. ఇరు రాష్ట్రాలను అప్పుల్లో ముంచేశారు. మరో పదేళ్లయినా కోలుకోలేని విధంగా కుప్ప చేసి వెళ్లారు. ఉద్యోగులకు సకాలంలో జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితికి తీసుకుని వచ్చారు. ఎపిలో లిక్కర్ పాలసీతో నాసిరకం మద్యం సరఫరా చేసిన జగన్ అడ్డంగా దోచుకున్నారు. ఇసుక, మట్టి మాఫజయాలతో పాటు భూకబ్జాలు చెప్పనక్కరలేదు. నీతి, నిజాయితీ, విలువలు, విశ్వసనీయత వంటి మాటలు వల్లెవేస్తూ.. గతమంతా బంగారు మయం చేశామని ఈ నేతలు చెప్పుకోవడం సిగ్గుచేటు. రాష్ట్ర ప్రయోజనాలను గాలికి వదిలేసిన వైకాపా, బిఆర్ఎస్ నేతలు ఇప్పుడు ప్రజలపై వల్లమాలిన ప్రేమను ఒలకబోస్తున్న తీరుతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. అయ్యో జర్నలిస్టులంటూ రాగాలు తీస్తున్నారు. జర్నలిస్టులను అంటరానివారిగా చూసిన ఘనత ఈ ఇద్దరు నాయకులకే చెల్లింది. తెలంగాణలో పదేళ్లపాటు జర్నలిస్టులు అనుభవించిన క్షోభ అంతా ఇంతా కాదు. ప్రజలను ఛీదరించుకునే స్థాయికి దిగజారి, వారిని కనీసం దరిచేరకుండా పాలన చేసి, సిఎం ప్రజలను కలవాల్సిన అవసర మేముందని దబాయింపు మటలు మాట్లాడిన కెటిఆర్ ఇప్పుడు నీతులు వల్లిస్తున్నారు. ఎపిలో జగన్‌దీ అదే పరిస్థితి. ప్రతిపక్షంలో కూర్చోవడానికి కూడా సిద్ధంగా లేని నేతలు.. ముఖ్యమంత్రిగా మాత్రమే ఉండాలనుకుంటున్న నేతలను ప్రజలు సమయం చూసి వాతలు పెట్టారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్ష నేత చంద్రబాబు హైదరాబాద్‌లో నివసించడమేమిటని ప్రశ్నించిన జగన్ ఇప్పుడు తాను బెంగళూరులోని ప్యాలెస్‌లో ఎందుకు సేదదీరుతున్నారో చెప్పాలి. అలాగే అసెంబ్లీకి రాని, ప్రజల సమస్యలను పట్టించుకోని ఫామ్‌హౌజ్ కే పరిమితమైన కెసిఆర్ విపక్షనేతగా ఉండాలా అన్నది కూడా ప్రజలు ఆలోచించాలి. మల్లన్నసాగర్‌లో ప్రజల జీవితాను ముంచేసిన కెసిఆర్ బృందం ఇప్పుడు మూసీ మురికి బాధితుల కోసం మొసలి కన్నీరు కారుస్తున్నారు. దోచుకోవడమే పాలన అన్నచందంగా సాగిన వీరి ఆగడాలను భరించలేకే ప్రజలు అధికారం నుంచి దించేశారు. సంక్షేమం పేరిట ప్రజలకు డబ్బు పందేరాలు సాగించి, అదే అభివృద్ధి అని నమ్మించి ఎన్నికల్లో ఓటమి పాలైనా వీరికి జ్ఞానోదయం కలగడం లేదు. ఆనాడు దూరం పెట్టిన ప్రజలపై ఇప్పుడు ఎక్కడలేని మమకారం పుట్టుకొస్తోంది. తెలంగాణలోమూసీ మురికి వదలకూడదు. అక్రమంగా రైతుబంధును అమలు చేసిన తీరును అడ్డుకోరాదు. అక్రమంగా బతుకమ్మ చీరల పేరుతో జరిగిన అన్యాయాలను నిలదీయరాదు. నిరుద్యోగులకు టోపీ పెట్టిన వైనాన్ని నిలదీయరాదు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కాళేశ్వరం, ధరణి అవినీతుల గురించి మాట్లారాదు. ఈ ఫార్ములా రేసులో అప్పనంగా డబ్బులు దాటిస్తే కేసు పెట్టరాదు. పార్టీల ముసుగులో రెచ్చగొట్టి పబ్బం గడుపుకునే ముఠాలు తయారయ్యాయి. ఇదంతా చూస్తున్న తెలుగు ప్రజలు మాత్రం ఈ రెండు పార్టీలకు తగిన శాస్తి జరిగిందని సరిపెట్టుకుంటున్నారు. మీడియాపై అక్కసు వెళ్లగక్కిన ఇరు రాష్ట్రాల పెద్దలు ఇప్పుడు మీడియాపై ప్రేమ ఒలక బోస్తున్నారు. ఎపిలో ఇప్పుడు పోలీసు కేసులు, వేధింపులు, పత్రికా స్వేచ్ఛ అంటూ జగన్ అండ్ కో గగ్గోలు పెట్టడం చూస్తే జాలేస్తోంది. అయితే గతంలో అధికారం అడ్డు పెట్టుకుని అక్రమాలకు పాల్పడి, అవినీతికి తెగించి, ఆర్థిక విధ్వంసం సృష్టించిన వారిపై చర్యలు ఉండాల్సిందే. లేనిపక్షంలో అలాంటి వారిలో లెక్కలేనితనం పెరుగుతుంది. తమకేమీ కాదులే అన్న ధీమా రాజకీయ నేతల్లో రాకూడదు. జవాబుదారీతనం తీసుకుని రావాలి. ఇకపోతే గత పదేళ్లలో తెలంగాణను దోపిడీ చేశారని, కాళేశ్వరంను ఎటిఎంలా వాడుకున్నారని గగ్గోలు పెట్టిన బిజెపి నేతలు కూడా బిఆర్ఎస్ నేతలతో కలసి వంతపాడడం శోచనీయం.

# ఇరాన్‌లోని అణు కేంద్రాలు, సైనిక స్థావరాలే లక్ష్యం

## ఇజ్రాయిల్ దాడులకు అమెరికా పరోక్ష మద్దతు



**టెహ్రాన్,జూన్21( వెలుతురు):**
ఇరాన్‌లోని అణు కేంద్రాలు, సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయిల్ భీకర దాడులకు పాల్పడుతోంది. వరుసగా 8వ రోజైన శుక్రవారం కూడా ఇజ్రాయిల్, ఇరాన్ మధ్య దాడులు కొనసాగుతూనే వున్నాయి. ఇరాన్ అణు, మిలటరీ స్థావరాలే లక్ష్యంగా దాడులకు తెగబడాలని ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు తాజాగా ఆదేశాలు జారీ చేశారు. ఇరాన్ ప్రభుత్వ సంస్థలు, కేంద్రాలు, మౌలిక వసతులు, ప్రభుత్వ ఆస్తులే లక్ష్యంగా దాడులను మరింత ఉధృతం చేయాల్సిందిగా ఇప్పటికే ఐడిఎఫ్‌కు, ఇజ్రాయిల్ రక్షణ మంత్రి ఇజ్రాయిల్ కట్జ్‌కు కూడా కీలక ఆదేశాలు జారీ అయ్యాయి. ఇరాన్ అణ్వాయుధ కార్యక్రమంతో సంబంధమున్న అన్ని అణు కేంద్రాలు, స్థావరాలు, శాస్త్రవేత్తలపై దాడులు కొనసాగించాల్సిందిగా ఆదేశించారు. ప్రస్తుతం అమలు చేస్తున్న లక్ష్యాలకు అదనంగా వీటిని కూడా చేపట్టాలని కోరారు. రాజధాని టెహరాన్‌లో ప్రభుత్వ కేంద్రాలపై దాడులను ఉధృతం చేయాలని మిలటరీని ఆదేశించినట్లు రక్షణ మంత్రి కట్జ్ చెప్పారు. మరోవైపు యుద్ధాన్ని ఆపేందుకు తీసుకోవాల్సిన దౌత్య చర్యలు, నిర్ణయాలపై చర్చించేందుకు జెనీవాలో యురోపియన్ విదేశాంగ మంత్రులు ఇరాన్ విదేశాంగ మంత్రితో చర్చలు జరుపుతున్నారు. బ్రిటీష్ విదేశాంగమంత్రి డేవిడ్ లామీ జర్మనీ, ఫ్రాన్స్ విదేశాంగ మంత్రులతో కలిసి ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్‌తో భేటీ అయ్యారు. రాబోయే రెండు వారాల్లో దౌత్య పరిష్కారాన్ని కనుగొన డానికే ఈ ప్రయత్నాలన్నీ అని డేవిడ్ వ్యాఖ్యానించారు. ఇజ్రాయిల్ యుద్ధనేరాలకు పాల్పడుతోందని ఇరాన్ మంత్రి అబ్బాస్ విమర్శించారు. ఇప్పటికే జెనీవా వెళ్లిన ఆయన అక్కడ మానవ హక్కుల మండలి సమావేశంలో మాట్లాడారు. ఐక్యరాజ్య సమితి నిబంధనావళిలో ఆర్టికల్ 2ను ఉల్లంఘించి ఇజ్రాయిల్ ఎలాంటి కవ్వింపు చర్యలు లేకుండానే, అత్యంత ఆటవికంగా దాడులకు, దూకుడు చర్యలకు పాల్పడిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవన్నీ యుద్ధ నేరాలేనని ఆయన స్పష్టం చేశారు. ఇరాన్ ఆ దాడులను సమర్ధవంతంగా తిప్పికొడుతోందని చెప్పారు. విధుల్లో లేని సైనిక సిబ్బంది, సామాన్య పౌరులపై కూడా అత్యంత విచక్షణారహితంగా దాడులు జరపడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. టికే యుద్ధం జరుగుతున్నందున ఇక అమెరికాతో అణు చర్చలు జరిపేది లేదని తేల్చి చెప్పారు. ఈ యుద్ధం ఆగనంత కాలం అమెరికాతో చర్చలు జరగవని స్పష్టం చేశారు. దౌత్యానికి, చర్చలకు తావు లేదని అన్నారు. ఇజ్రాయిల్‌ను ఇరాన్ ప్రతిఘటిస్తోంది. ఇజ్రాయిల్‌లోని బీర్షబన్ ప్రాంతంలో ఇరాన్ జరిపిన క్షిపణి దాడుల్లో పలు భవనాలు నేలమట్టమయ్యాయి.

# ఆందోళనకరంగా ఉద్యోగాల కల్పన

### కొత్తవారికి ఎదురుచూపు..ఉన్నవారి తొలగింపు

### ఫీల్‌గుడ్ భావనలో ప్రధాని మోడీ



**ముంబై,జూన్21( వెలుతురు):**
దేశంలో ఐటి ఉద్యోగాలు ఆందోళన కలిగిస్తున్నాయి. పలు దిగ్గజ సంస్థలు ఉద్యోగులను ఉన్నపళంగా తొలగించడం మరింత ఆందోళనకు గురి చేస్తోంది. కొత్తగా ఉద్యోగాల కల్పన కూడా అంతంతమాత్రంగానే ఉంటోంది. పట్టాలు పుచ్చుకుని బయటకు వస్తున్న వారిలో చాలామంది ఉద్యోగాలు దొరక్క ఆందోళన చెందుతున్నారు. దేశీయ ఐటీ దిగ్గజ సంస్థలు ఆరేడు త్రైమాసికాలుగా వెల్లడిస్తున్న ఆర్థిక ఫలితాల్లో నికర ఉద్యోగుల సంఖ్య తగ్గడమే కానీ, పెరిగింది లేదు. అయితే తాజా జులై-సెప్టెంబరు ఫలితాల్లో మాత్రం ఇందుకు భిన్నంగా ఉద్యోగుల సంఖ్య పెరగడం, తాజా ఉత్తీర్ణుల ఎంపికలనూ ప్రణాళిక మేరకు చేపడుతున్నామని ఆయా యాజమాన్యాలు ప్రకటించడం.. ఉద్యోగార్థులకు భవిష్యత్తుపై ఆశలు చిగురింప చేశాయనే చెప్పాలి. వివిధ సంస్థల్లో ఉద్యోగుల క్షీణత గణనీయంగా పెరుగతూ వచ్చింది. కృత్రిమమేధ ప్రాజెక్టుల్లోనూ ఆర్డర్లు వస్తున్నట్లు వెల్లడించడం, అధునాతన సాంకేతికతలపై మన నిపుణులకు ఉన్న సామర్థ్యాన్ని ప్రపంచ వాణిజ్య సంస్థలు గుర్తించినట్లయ్యింది. కళాశాల ప్రాంగణాల్లో ఎంపిక చేసి, గతంలో ఆఫర్ లెటర్ ఇచ్చిన అందరినీ తప్పనిసరిగా చేర్చు కుంటున్నట్లు ఈ సంస్థలన్నీ ప్రకటించాయి. కానీ జీతాలు పెరిగే కొద్దీ కొత్తవారిని తీసుకుంటూ పాతవారిని తొలగిస్తున్నారు. దేశం ప్రతి రంగంలో శరవేగంగా అభివృద్ధి చెందుతోందని మోడీ అభివర్ణించారు. పేదలకు 3 కోట్ల కొత్త పక్కా గృహాలు ఇచ్చాం. రూ.9 లక్షల కోట్ల ఇన్ఫ్రా ప్రాజెక్టులపై పని మొదలైంది. 15 వందేభారత్ రైళ్లు ప్రారంభించాం. 8 కొత్త ఎయిర్ పోర్టుల పనికి శ్రీకారం చుట్టాం. యువతకు రూ.2లక్షల కోట్ల రూపాయల ప్యాకేజీ ఇచ్చాం. రైతుల ఖాతాల్లో రూ.21 వేల కోట్లను బదిలీ చేశాం. 70 ఏళ్లు దాటిన వృద్ధులకు ఉచిత వైద్యానికి ఏర్పాట్లు చేశాం. 5 లక్షల ఇళ్లలో రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థలు ఏర్పాటు చేశాం. స్టాక్‌మార్కెట్ సూచీల్లో దాదాపు 7 శాతం వృద్ధి నమోదైంది. విదేశీ మారకద్రవ్యం 700 బిలియన్ డాలర్లను దాటేసింది. అంటూ ప్రధాని ఎక్కడికి వెళ్లినా చెబుతున్నారు. ప్రపంచ భవిష్యత్తును భారత్ నిర్ణయిస్తుంది. మా ప్రభుత్వ మూడో విడత పాలనతో రేటింగ్ ఏజెన్సీలు దేశ వృద్ధిరేటును గణనీయంగా పెంచాయి' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. భారత్ వేగంగా వృద్ధి చెందుతున్న దేశమని ప్రధాని మోదీ అభివర్ణించారు. పేదల కష్టాలు తమకు బాగా తెలుసన్నారు. అయితే క్షేత్రస్థాయిలో పరిస్థితులు వేరుగా ఉన్నాయని గుర్తించడం లేదు.

# ఆషాఢ బోనాలకు రంగం సిద్ధం

## హైదరాబాద్‌లో ఇక సందడిగా జాతర

**హైదరాబాద్,జూన్21( వెలుతురు):**
ఆషాడ జాతర వచ్చేస్తుంది. గోల్కొంబోనాలతో ఆషాఢ బోనాల జాతర ఆరంభం కానుంది. అమ్మవారిని తమ ఇంటి బిడ్డగా భావించి అత్త ఇంటి నుంచి పుట్టింటికి తీసుకువచ్చి ఎంతో అందంగా అలంకరించి ధూప నైవేద్యాలతో సారె తో తిరిగి అత్తింటి వారికి పంపించేటటువంటి సాంప్రదాయమే ఈ బోనాల పండుగ. అంతేకాకుండా వర్షాలు పడేటటువంటి ప్రారంభం. దీంతో పంటలు బాగా పండి రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకునేటటువంటి పండుగ కూడా.. అలాంటి బోనాల పండుగ అతి దగ్గరలోనే ఉంది. ఆషాడ మాసంలోని తొలి ఆదివారం లేదా తొలి గురువారం గోల్కొండ లోని జగదాంబిక ఆలయంలో నిర్వహించే ఉత్సవాలతో బోనాలు మొదలవుతాయి. అప్పటి నుంచి నెల రోజుల పాటు జరిగేటటువంటి ఈ పండుగ ఎన్నో విశేషాలతో కొనసాగుతుంది. ఈ ఏడాది జూన్ 26 నుంచి జూలై 26 వరకు ఈ వేడుకలు జరగనున్నాయి. జూన్ 26న గోల్కొండ బోనాలు ఉత్సవాలతో ప్రారంభమవుతాయి. జూన్ 29న విజయవాడ కనకదుర్గమ్మకు బోనం సమర్పిస్తారు. జూలై 13న సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతర ఉంటుంది. ఆ తర్వాత రోజు జులై 14న రంగం భవిష్యవాణి.. జులై 20న భాగ్యనగర లాల్ దర్వాజా బోనాల జాతర ఉంటుంది. జులై 21న ఉమ్మడి దేవాలయాల ఘట్టాల ఊరేగింపు నిర్వహించనున్నారు. 24న బోనాల ఉత్సవాల ముగింపు కార్యక్రమాలు ఉంటాయి. నెల రోజులు పాటు జరిగేటటువంటి బోనాలలో భక్తులు రద్దీ నెలకొంటుంది. దేశ విదేశాల నుంచి బోనాల జాతరను చూసేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలి వస్తారు. ఈ విధంగా ఆషాడ మాసం అనగానే హైదరాబాదులో జరిగే బోనాలు జాతరే గుర్తుకొస్తుంది. ఈసారి ఈ బోనాల జాతరకు పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉండడంతో అధికారులు కూడా సన్నద్ధమవుతున్నారు.



### కావాలనే బీఆర్ఎస్

# నేతల అరెస్టులు

- మధుసూదనాచారి



**హైదరాబాద్,జూన్21( వెలుతురు):**
ప్రజల తరపున ప్రశ్నిస్తున్న హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని రాజకీయ దురుద్దేశంతోనే అరెస్టు చేశారని మండలిలో బీఆర్ఎస్ పార్టీ పక్ష నేత మధుసూదనాచారి విమర్శించారు. కౌశిక్ రెడ్డి అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే ఆయనపై ఎన్నో అక్రమ కేసులు బనాయించారని ఆరోపించారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే శని, ఆదివారాలు కోర్టుకు సెలువు రోజులని చూసి కౌశిక్ రెడ్డిని అరెస్టు చేసిందన్నారు. రెండు రోజులైనా జైల్లో పెట్టాలని కుట్ర చేశారని విమర్శించారు. అక్రమ కేసులను న్యాయ పోరాటం ద్వారా ఎదుర్కొంటామని చెప్పారు. కోర్టుల్లో వరస ఎదురు దెబ్బలు తగిలినా నవ్విపోదురు గాక నాకేమిటీ సిగ్గు అనే రీతిలో ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. హామీల అమలు చేతకాక అక్రమ అరెస్టులకు దిగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. కృష్ణుడు కూడా శిశు పాలుడి వంద తప్పులను భరించారని, వరసగా తప్పులు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తప్పనిసరిగా ప్రజల చేతిలో శిక్ష తప్పదన్నారు. కౌశిక్ రెడ్డిపై పెట్టిన అక్రమ కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్....



**కూకట్ పల్లి జూన్ 21 వెలుతురు:**
అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా హైద్రాబాద్ కలెక్టర్ హరిచందన దాసరి ఆధ్వర్యంలో శనివారం జూబ్లీహిల్స్ లోని కేబీఆర్ నేషనల్ పార్క్ లో నిర్వహించిన యోగా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పాల్గొని యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి ప్రభాకర్ గౌడ్ , కలెక్టర్ లు మాట్లాడుతూ ఆరోగ్యంతో ఆనందమయ జీవితం గడపడానికి యోగా ఎంతో మేలు చేస్తుందని అన్నారు. పని ఒత్తిడి, ఆందోళనతో సతమతమవుతున్న ప్రస్తుత బిజీ జీవితానికి యోగా ఎంతో అవసరమని అన్నారు. సంప్రదాయక జీవితానికి దూరమై మన పనులు కూడా మనం చేసుకోకుండా ఎలక్ట్రిక్ పరికరాల మీద ఆధారపడుతున్న నేటి యాంత్రిక జీవితంలో యోగసనాలు వేయడం అందరికి ఎంతో అవసరమని, యోగా ద్వారా శారీరిక దృఢత్వం, మానసిక ప్రశాంతత లభిస్తుందనీ మనమందరం యోగా ను ప్రతినిత్యం ఆచరిస్తూ, దినచర్యలో భాగం చేసుకోవాలని పేర్కొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ జీవితం అందరికీ ఆదర్శం...

- కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి జూన్ 21 వెలుతురు:**
తెలంగాణా సిద్ధాంతకర్త తెలంగాణ రాష్ట్ర సాధనే తన జీవిత లక్ష్యంగా యావత్ జీవిత కాలాన్ని ఉద్యమంలో గడిపి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ చరిత్రలో నిలిచిపోయారని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. శనివారం జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని జయశంకర్ కాలనీలోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి ఆయన పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతు తెలంగాణా ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషిచి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఎందుకు అవసరమో తెలియచేస్తూ అనేక వ్యాసాలు, పుస్తకాలు రాసిన జయశంకర్ జీవితం మనందరికీ ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, పాండుగౌడ్, మహేష్, మల్లేష్, ఆదర్శ్, కటికరవి, ఖలీమ్, వెంకటకృష్ణ, ఉమేష్, రాజు, నరసింహ, అర్జున్, బాలకృష్ణ, బాగులు, రాజమని గౌడ్, శాంతమ్మ, బేగం తదితరులు పాల్గొన్నారు.

## సంగీతంతో మానసిక ఉల్లాసం

- రవీంద్ర భారతిలో ఘనంగా ప్రపంచ సంగీత దినోత్సవం
- ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి



**వెలుతురు, హైదరాబాద్ జూన్ 21 :**
సంగీత, నృత్య కార్యక్రమాలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజ న్యంతో పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసి యేషన్, ఎస్.ఆర్.ఆర్. చారి టబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఉద యం హైదరాబాద్ లోని రవీంద్రభారతి ఏ/సి కాన్ఫరెన్స్ హాలు నందు ప్రపంచ సంగీత దినోత్సవం సందర్భంగా కవి సమ్మేళనం, సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రముఖులకు ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ముందుగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్ర మానికి పైడి రాకేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మా ట్లాడుతూ సంగీతం...ప్రతి ఒక్కరి జీవి తంలో గొప్ప పాత్ర పోషిస్తుందని అన్నా రు. సంగీతానికి జాతి, కుల, మత, ప్రాం త, దేశ భే దాలు లేకుండా మనుషుల్ని కలిపే శక్తి ఉంటుందని తెలిపారు. అనం తరం ప్రతిభా పురస్కార గ్రహీతలు టి.శుభాకర్ రావు, డాక్టర్ అం జయ్య, జి.ఎల్.వీరాంజనేయులు, ఎల్.అనురు ద్రరెడ్డి, డాక్టర్ బి.గంగా ధర్ రెడ్డి, ఎ.మధు సూధన్, లయన్ డాక్టర్ మేడిశెట్టి వెంకటే శ్వర్లు లను ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో బిజెపి జాతీయ నాయకు లు పేరాల శేఖర్ రావు, ఏబీవీపీ మాజీ ప్రెసిడెంట్ డాక్టర్ పి.మురళీ మనోహర్, మారంరాజు రామచంద్ర రావు, డాక్టర్ రాధ కుసుమ, వి.వి. మహేశ్వరరావు, నిర్వాహకులు కె. మురళీమోహన్ రాజు, డాక్టర్ ఎస్. రామచంద్ర రావు, రజని, కవులు, కళాకారులు, సంగీత ప్రియులు తది తరులు పాల్గొన్నారు.

## హెూప్ ఆఫ్ హంగర్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం...

- కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్...



**కూకట్ పల్లి జూన్ 21 వెలుతురు:**
హెూప్ ఆఫ్ హంగర్ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో చేపట్టిన ప్రాజెక్ట్ నారీ తేజం కార్యక్రమంలో భాగంగా ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ లో ఏర్పాటుచేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తమ డివిజన్ లోని పేద ప్రజలకు సేవ చేస్తున్న హెూప్ ఆఫ్ హంగర్ సంస్థ వ్యవస్థాపకురాలు ఆలేఖ్యకు వారి బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. మా డివిజన్ లో పేద మధ్యతరగతి కుటుంబాలు ఎక్కువగా ఉన్నాయని వారికి అండగా నిలుస్తూ ప్రాజెక్ట్ నారీ తేజం లో భాగంగా నిరుపేద మహిళలకు కుట్టు మిషన్ ట్రైనింగ్ ఇచ్చి వారికి స్వయం ఉపాధి కల్పిస్తున్న హెూప్ ఆఫ్ హంగర్ బృందాన్ని అభినందించారు. అనంతరం ఆలేఖ్య మాట్లాడుతూ సమాజంలో కటిక దరిద్రం అనుభవిస్తూ, ఆకలితో అలమటిస్తూ, నిత్యం గడ్డు పరిస్థితులు ఎదుర్కొటున్న పేదవారిని చూసి అటువంటి వారికి ఎలాగైనా సాయం చేయాలన్న చిన్న కోరికతో మొదలైన ఈ సేవా కార్యక్రమాలు అందరి సహకారంతో సంస్థగా ఏర్పడి ఇప్పుడు ఎక్కువ మందికి సేవా చేసే అవకాశం వచ్చిందని అన్నారు. వెన్నంటే ఉంటూ ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, సహకారం అందించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, వెంకటేశ్వరరావు, షౌకత్ అలీ మున్నా, మీరయ్య, ప్రభాకర్, మల్లేష్, రాక్ టెక్ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## జీవితమంతా తెలంగాణ కోసమే బతికిన మహనీయుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్

- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.



**కూకట్ పల్లి జూన్ 21 వెలుతురు:**
ఆచార్య జయశంకర్ చూపిన మార్గం, ఉద్యమ పాఠాలు, చైతన్యం యావత్తు తెలంగాణ సమాజం గుండెల్లో చిరస్మరణీయం అని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. శనివారం జయశంకర్ వర్ధంతి సందర్భంగా మూసాపేట ఆంజనేయ నగర్ చౌరస్తాలో బిసి వికాస సమితి రాష్ట్ర అధ్యక్షులు భాశెట్టి నర్సింగ్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన హాజరై జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ చీకట్లు కమ్మిన తెలంగాణాలో ప్రత్యేక ఉద్యమాన్ని ప్రజ్వలింప చేసిన జ్వాల ఆసమానతల సమాఖ్య రాష్ట్రం నుంచి తెలంగాణకు న్యాయం కోసం కొట్లాడిన గొంతు ఐదు దశాబ్దాలుగా ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి మార్గ దర్శనం చేసిన ధ్రువతార సొంత కుటుంబాన్ని నిర్మించుకోకుండా తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసిన ఆజన్మ బ్రహ్మచారి అని అన్నారు. తెలంగాణ కోసం రాజకీయ పక్రియ అనివార్యమని ప్రగాడంగా విశ్వసించారు. కానీ దాని ద్వారానే ప్రత్యేక తెలంగాణ సాధ్యం కాదని జీవితమంతా బోధించారు. తెలంగాణ భావజాలాన్ని విస్తృతంగా వ్యాప్తి చేసారు. ‘ మా వనరులు మాకున్నాయి. మా వనరులపై మాకు అధికారం కావాలి యాచక దశ నుంచి శాసన దశకు తెలంగాణ రావాలి. మా తెలంగాణ మాగ్గావాలి ‘ అంటూ పోరాటం, అవగాహనా, రాజకీయ పక్రియ .. ఈ మూడు ఏకకాలంలో జరగాలని, ఆ దిశగా నిత్యం తెలంగాణ ప్రజల్లో చైతన్య దివిటీని వెలిగించారని అన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, తెలంగాణ ఓబీసీ సెల్ వైస్ చైర్మన్ తూము వినయ్ కుమార్, టీపీసీసీ లేబర్ సెల్ నాయకులు సప్పిడి భాస్కర్, బిసి ఐక్యవేదిక నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## యోగా శరీరానికి, మనసుకు, ఆరోగ్యాన్ని అందించే విధానము.

- యోగా వలన జీవనశైలి, ఆలోచన ధోరణి కూడా మారుతుంది.
- ఒత్తిడికి సంబంధిత వ్యాధులు తగ్గుతాయి, మానసిక శాంతి పెరుగుతుంది.
- డా: వెంకటి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి. హైదరాబాద్



**హైదరాబాద్ వెలుతురు జూన్ 21:**
శనివారం రోజున అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య , ఆరోగ్యశాఖ కార్యాలయ సమావేశ మందిరంలో యోగా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్స్, వివిధ విభాగాల అధికారులు , సిబ్బంది యోగాసనాల్లో పాల్గొన్నారు. ఈ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా వైద్య ,ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉద్యోగి ప్రతిరోజు ఒక అరగంట యోగాసనాలకు కేటాయించి ఆరోగ్యము, మానసిక ప్రశాంతత పొంద వచ్చని తద్వారా విధి నిర్వహణలో మానసిక ఒత్తిడి లేకుండా ఆరోగ్యకరమైన వాతావరణంలో విధులు నిర్వహించవచ్చని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సంవత్సరము అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా “ఒక భూమి, ఒక ఆరోగ్యం కోసం అనే యోగానినాదం ప్రకటించారు. ప్రతిరోజు యోగా చేయడం వల్ల శరీర స్థితి మెరుగవుతుందని చెప్పారు. యోగ వల్ల శ్వాసక్రియ మెరుగవుతుందని, ఇమ్యూన్ సిస్టం బలోపేతం అవుతుందని ఈ సందర్భంగా తెలియ జేశారు. రక్తపోటు, మరియు షుగర్ నియం త్రణలో ఉంటుందని చెప్పారు. ఒత్తిడి తగ్గుతుందని, మానసిక శాంతి పెరుగుతుందని మరియు నిద్ర మెరుగ వుతుం దని, ఆత్మవిశ్వాసం, ఆత్మ బలాన్ని పెంపొం దిస్తుందని, మానసిక స్థిరత్వాన్ని అందిస్తుందని ఈ కార్య క్రమం సందర్భంగా తెలియజేశారు. చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకు యోగాను తగిన మార్గంలో నేర్చుకొని పాటించ వచ్చు అని చెప్పారు. యోగా దినోత్సవ కార్యక్రమంలో Dr. శ్రీధర్ DIO, డాక్టర్ సాయిబాబా AO, డాక్టర్ శ్రీ కల, ప్రోగ్రాం ఆఫీసర్, జిల్లా మాస్ మీడియా అధికారి జక్కుల రాములు, డాక్టర్ సుకన్య , యోగ శిక్షకురాలు, గణాంక అధికారి హెూమర్, నరసింహ, Dy demo, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శాస్త్రీయ కళారూపాలను ప్రోత్సహించాలి

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య









**వెలుతురు, హైదరాబాద్ జూన్ 21:**
శాస్త్రీయ కళారూపాలను ప్రోత్సహించడం భవిష్యత్తు తరాలకు ఎంతో అవసరమని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షు లు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య అన్నారు. నృత్యమాల నాట్య కళా వెల్ఫేర్ సొసైటీ, సిరి ఆర్ట్స్ అకాడమీ ఆధ్వ ర్యంలో బాసర సరస్వతి అమ్మవా రికి సంగీత నృత్య నిరాజనం 2025 పేరిట రవీంద్రభారతిలో నృత్య కళా ప్రదర్శనలు వైభవంగా నిర్వహించారు. నృత్య ప్రదర్శనలో వివిధ ప్రాంతాలకు చెందిన చిన్నారులు పాల్గొని కూచి పూడి, భరతనాట్యం, కథక్ వివిధ కళ రూపాల ప్రదర్శనను అద్భుతం గా ప్రదర్శించి ఆకట్టుకున్నారు. అనంతరం జరిగిన సభాకార్యక్రమానికి ఎంపీ.ఆర్. కృష్ణయ్య ముఖ్య అతిథిగా హాజరై పలువురు నృత్య గురువులను సత్కరించి, చిన్నారి కళాకారులను అభినందించి ప్రశంసాప త్రాలను అందజేశారు. అనంతరం ప్రము ఖ కవి డాక్టర్ వేమూరి అనంత రామకృ ష్ణశర్మకు జ్ఞాన సరస్వతి అవార్డు, ప్రముఖ గాయని డాక్టర్ వేమూరి మంజులకు సరస్వతి నందీశ్వర అవార్డుతో పాటు 20మంది ఆయా రంగాల ప్రముఖులకు అవార్డులను ప్రదానం చేసి, ప్రసంగించా రు. భారతదేశ సంస్కృతి సంప్రదాయాలు ప్రపంచ దేశాలకే ఆదర్శం అన్నారు. అ లాంటి గొప్ప సంస్కృతిలో మనం పుట్టి నందుకు గర్వించాలని పేర్కొన్నారు. చి న్నారుల తల్లిదండ్రులు భారతీయ సాంస్కృతి సంప్రదాయాలపై ఆసక్తి పెంచాలని సూచించారు. సంస్థ నిర్వా హకులు వీరేశ్ యాదవ్ ఏ కార్యక్రమం చేసిన ఎంతో వినూత్నంగా ఉంటుందని తెలిపారు. ఆయన దశాబ్దాల పాటు కలల్ని, కళాకారులను ప్రోత్సహించడం అభినందనీయమని కొనియాడారు. సర స్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ సభాధ్యక్షత వహించిన వేదికపై సంస్థ అధ్యక్షులు వీరే ష్ యాదవ్, రామ్ దేవ్ తదితరులు పాల్గొ న్నారు.

## ఇండ్లు కోల్పోయిన బాధితులకు అండగా ఉంటా

- వెల్దండ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు



**వెలుతురు, చారకొండ జూన్ 21:**
ఆలయ భూముల్లో ఇండ్లు కోల్పోయిన బాధితులకు అండగా ఉంటామని అధైర్యపడొద్దని వెల్దండ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు అన్నారు. శనివారం మండలంలోని శిరుసనగండ్ల శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ భూముల్లో హైకోర్టు ఉత్తర్వులతో ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులను పరామర్శించి ఒక్కొక్కరికి 25 కిలోల బియ్యంతో పాటు రూ.10 వేలు నగదు అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభు త్వం ఆలోచించించి బాధితులకు పునరావాసం కల్పించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో మాజీ వైస్ ఎంపీపీ వెంక టయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి రవితేజ, మాజీ సర్పంచులు శారద, సాయికుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్, నాయకులు కమలాకర్ రావు, రమేష్, సలీం, శ్రీశైలం, చండీశ్వర్, శ్రీను, మధు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనా లో ప్రభుత్వ స్కూళ్లపై పెరిగిన విశ్వాసం

-టీపీసీసీ రాష్ట్ర నేత డాక్టర్ సాగరపు ప్రసాద్



**హైదరాబాద్, వెలుతురు జూన్ 21 :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనా లో ప్రభుత్వ స్కూళ్లపై ప్రజల్లో విశ్వాసం పెరిగిందని పీసీసీ రాష్ట్ర నేత డా.సాగరపు ప్రసాద్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం దిగ్విజయం అయ్యిందన్నారు. ఇంటింటికి తిరుగుతూ బడీడు చిన్నారులు, డ్రాప్ అవుట్ పిల్లలను గుర్తించి ఆయా స్కూళ్లలో టీచర్లు చేర్పించారని అన్నారు. ప్రైవేటు నుంచి ప్రభుత్వ స్కూళ్లలోకి పెద్ద సంఖ్యలో విద్యార్థులు చేరారని అన్నారు. మంచిర్యాలలో 5,804, ఆదిలాబాద్ లో 5,816 మంది, ఆసిఫాబాద్ లో 2,928, నిర్మల్ లో 2534 మంది విద్యార్థులు చేరడం నశించదగ్గ విషయం అన్నారు.

## నేడు వెలిజాల వెంకటేష్‌కు సేవా ఐకాన్ అవార్డు ప్రదానం....



**వెలుతురు, చారకొండ జూన్ 21 :**
విశ్వ ఆర్ట్స్, మన కళాక్షేత్రం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించ నున్న ‘సేవా ఐకాన్ అవార్డు-2025కు ప్రముఖ సామాజిక సేవకులు, మాజీ వార్డు సభ్యులు వెలిజాల వెంకటేష్ ఎంపి కయ్యారు. ఈ మేరకు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ డాక్టర్ రంజిత్ శనివా రం ఒక ప్రకటనలో తెలిపారు. నాగర్ కర్నూలు జిల్లా చారకొండ మండలం జేప ల్లి గ్రామానికి చెందిన వెలిజాల వెంకటేష్ గతంలో వార్డు సభ్యుడిగా చేసిన అనేక సేవా కార్యక్రమాలకు, కరోనా సమయం లో తనవంతుగా గ్రామ ప్రజలకు అందిం చిన సేవలకు ఈ అవార్డు అందజేస్తున్న ట్లు తెలిపారు. ఈ నెల 22న (నేడు) ఆది వారం సాయంత్రం 5గంటలకు హైదరా బాద్ లోని చిక్కడపల్లి, శ్రీ త్యాగరాయ గానసభలో ఈ అవార్డుతో సత్కరించను న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రము ఖ నటుడు బాబు మోహన్ ముఖ్య అతిథిగా పాల్గొని అవార్డు బహూకరిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా వెలిజాల వెంకటేష్ మాట్లాడుతూ...తాను చేస్తున్న అనేక సేవా కార్యక్రమాలకు గాను ఈ అవార్డుకు ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. అవార్డు ప్రకటించడం పట్ల పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు, గ్రామస్తులు వెలిజాల వెంకటేష్ కు అభినందనలు తెలిపారు.

## చౌక ధరలకు (ప్రజా పంపిణీ వ్యవస్థకు) సంబంధించిన పరీక్షలో ఎవరెవరికి ఎన్ని మార్కులు వచ్చాయో బహిర్గత పరచాలి

- సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ గారికి విజ్ఞప్తి చేసిన బీసీ నేత లింగంగౌడ్






**హైదరాబాద్ వెలుతురు జూన్ 21:**
ఈనెల 18న జరిగిన చౌక ధరలకు (ప్రజా పంపిణీ వ్యవస్థకు) సంబంధించిన పరీక్షలో ఎవరెవరికి ఎన్ని మార్కులు వచ్చాయో బహిర్గత పరచాలని కోరుతూ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ గారిని కలిసి విజ్ఞప్తి చేసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ మిర్యాలగూడ డివిజన్ పరిధిలో తెలంగాణ ప్రజా పంపిణీ వ్యవస్థ కింద మే 18న 30 గ్రామాలకు సంబంధించిన ప్రభుత్వ చౌక ధరల దుకాణాల డీలర్ల ఖాళీలకు పరీక్షలు రాశారని అందులో ఉత్తీర్ణులైన వారికి మెరిట్ లిస్ట్ ఆధారంగా ఐదుగురిని ఇంటర్వ్యూకు సెలెక్ట్ చేశారని కానీ మార్కుల యొక్క లిస్టును బహిర్గత పరచకపోవడంతో మిగతా అభ్యర్థులు అపోహ పడుతున్నారని కావున పరీక్ష రాసిన అభ్యర్థులందరి మార్కులను బహిరంగపరచాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు లింగంగౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు సింగం నరేష్ యాదవ్ ధోనీటి శేఖర్ పాల్గొన్నారు.

## ప్రతిరోజు ఉదయం యోగా చేయడం వలన ఆరోగ్యం శరీర దృఢత్వం మంచి మేరస్సు చాలా చురుకుగా ఉంటుంది

- జైపాల్ రెడ్డి చైర్మన్ శాంతినగర్ మౌంట్ లీ పబ్లిక్ స్కూల్





**హయత్ నగర్ వెలుతురు జూన్ 21:**
హయత్ నగర్ శనివారం రోజున శాంతినగర్ మౌంట్ లీ పబ్లిక్ స్కూల్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా భారత ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ గారు ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో అంతర్జాతీయ యోగ దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకోవడం జరుగుతున్నది కావున స్కూల్ చైర్మన్ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ నిత్య జీవితంలో ప్రతి ఒక్కరు విద్యార్థిని, విద్యార్థులకు ప్రతిరోజు ఉదయం యోగా చేయడం వలన ఆరోగ్యం శరీర దృఢత్వం మంచి మేరస్సు చాలా చురుకుగా ఉండడం నేటి సమాజంలో చదువుతోపాటు ప్రతి ఒక్క విద్యార్థికి వ్యాయామము చాలా ఉపయోగపడుతుంది అని తెలిపారు శనివారం రోజున విన్యాసాలు చేయడం ఎంతో అబుపరిచారు కోచ్ ఎం శివ గౌడ్ ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తో పాటు తల్లిదండ్రులతో మరియు విద్యార్థులు ఈ యొక్క కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు,

## కొద్ది రోజుల్లో అమ్రాబాద్ మండల కేంద్రములోని రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం.

- పంచాయతీరాజ్ శాఖ డీఈ చెన్నయ్య



**వెలుతురు న్యూస్, అమ్రాబాద్ జూన్ 21:**
అమ్రాబాద్ మండల కేంద్రంలో అతి త్వరలో రోడ్డు విస్తరణ పనులు చేపట్టనున్నామని స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కృషితో అట్టి పనులు ప్రారంభిస్తామని పంచాయతీ శాఖ డీఈ చెన్నయ్య తెలిపారు. ఈ రోడ్డు విస్తరణ పనులకు వ్యాపారస్తులు, గ్రామ ప్రజలు, మేధావులు అందరూ సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ ఏఈ రుక్మన్ గద, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ డాక్టర్ వెంకటయ్య, రోడ్డు కాంట్రాక్టర్స్, హేమంత్, రాజేష్ రెడ్డి, అమ్రాబాద్ గ్రామస్తులు, కల్ముల నాసరయ్య, ఖైరత్, వ్యాపారస్తులు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసాలో 1 లక్షా 44 వేల 307 మంది రైతుల ఖాతాలలో నగదు జమ

- జిల్లా వ్యవసాయ అధికారి కల్పన



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 21**
రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన రైతుభరోసా పథకంలో భాగంగా 1 లక్షా 44 వేల 307 రైతుల ఖాతాలలో 165 కోట్ల 53 లక్షల 14 వేల 87 రూపాయలు జమ చేయడం జరిగిందని జిల్లా వ్యవసాయ అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 18 మండలాలలోని 419 గ్రామాలలో 1 లక్షా 71 వేల 307 మంది రైతులకు 205 కోట్ల రూపాయల రైతు భరోసా అందించవలసి ఉండగా 1 లక్షా 48 వేల 890 మంది రైతులకు సంబంధించిన 189 కోట్ల 70 లక్షల రూపాయలు ప్రభుత్వ ఖజానాకు పంపించడం జరిగిందని, 1 లక్షా 44 వేల 307 రైతుల ఖాతాలలో 165 కోట్ల 53 లక్షల 14 వేల 87 రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు.

## సివిల్ సర్వీసెస్ బ్యాచ్ లో ప్రవేశం కొరకు దరఖాస్తుల స్వీకరణ

జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు రాజేశ్వరి

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 21**
యు.పి.ఎస్.సి. సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్, మెయిన్స్) బ్యాచ్ లో ప్రవేశం కొరకు అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం 3 లక్షల రూపాయల లోపు ఉండి, ఏదైనా గ్రాడ్యుయేషన్/ ప్రొఫెషనల్ డిగ్రీ కలిగిన షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు (బి.సి.ఇ, దివ్యాంగులు కలుపుకొని) నిరుద్యోగ అభ్యర్థులు జూలై 7, 2025 లోగా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు 2025 – 26 సంవత్సరానికి గాను తెలంగాణ ఎస్. సి., ఎస్. టి. స్టడీ సర్కిల్ – హైదరాబాద్ లో 10 నెలల వ్యవధికి ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ అందించడం జరుగుతుందని, జూలై 13 వ తేదీ ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇతర వివరాల కొరకు http://tsstudycircle.co.in లో సంప్రదించాలని, ఈ అవకాశాన్ని అర్హత గల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## తెలంగాణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్




**ఆదిలాబాద్ వెలుతురు జూన్ 21:**
తెలంగాణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు. శనివారం ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఆదిలాబాద్‌లోని ఆయన విగ్రహానికి విశ్వకర్మ సంఘం సభ్యులతో కలిసి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాదనలో జయశంకర్ కీలకపాత్ర వహించారని పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని అధికారికంగా నిర్వహించడంతోపాటు రాష్ట్ర జాతిపితగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రొఫెసర్ జయశంకర్ జీవిత చరిత్రను భావితరాలకు తెలియజేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

## కళాకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి.

- ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు




**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 21**
ప్రభుత్వం ఎన్నికలకు ముందు కళాకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని,ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష,కార్యద ఈర్లపల్లి ముత్యాలు, గంటెపాక శివకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం రోజున రామన్నపేట మండల కేంద్రం స్థానిక కాచం కృష్ణమూర్తి భవన్లో జరిగిన ప్రజానాట్యమండలి మండల మూడవ మండల మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు కళాకారులను ఆదుకుంటామని హామీ ఇచ్చి వారికి నెలకు 5000/– రూపాయల పెన్షన్ మరియు ఇళ్ల స్థలాలను ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, ఇచ్చిన హామీని అమలు చేయడం లేదని, అన్నారు.వెంటనే ప్రభుత్వం హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కోలాటం మరియు డప్పు, జానపద కళాకారుల అందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని,వృద్ధ కళాకారులకు ఉచిత బస్సు పాస్ సౌకర్యం కల్పించాలని ప్రతి మండల కేంద్రంలో కళాకారుల భవనాలను ప్రభుత్వం నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయని పక్షంలో కళాకారుల ఆట–పాట చేపట్టి ప్రజలను చైతన్యవంతం చేసి ప్రభుత్వ విధానాలను ఎండగడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి సీనియర్ నాయకులు కందుల హనుమంతు, అధ్యక్ష, కార్యదర్శులు మేడి పృథ్వి, గంటెపాక శ్రీకృష్ణ, తుర్కపల్లి నరేష్, బర్రె మధు, శివగళ్ల సంపత్, మద్దూరు సాయికుమార్, వల్లమళ్ల నరేష్, జంపాల ఉమాపతి, వడ్లకొండ రమేష్, తొలుపునూరు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్రాబాద్ భారతీయ జనతా పార్టీ కి భారీ షాక్

అధికార కాంగ్రెస్ పార్టీ అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సమక్షంలో బిజెపి పార్టీ నాయకులు చేరిక



**వెలుతురు న్యూస్, అమ్రాబాద్ జూన్ 21:**
అమ్రాబాద్ మండలానికి చెందిన బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గోలి శివ బిజెపి మండల ఉపాధ్యక్షులు, కుమార్ గౌడ్ బిజెపి యువ నాయకులు కంచర్ల అంజి, ఆంజనేయులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అమ్రాబాద్ మండల బిజెపి నాయకుల వైఖరి నచ్చక తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారం ఎప్పటికైనా రాదు అని తెలుసుకుని బిజెపి పార్టీలో %శ్రీ%సరైన గుర్తింపు లేక ఆ పార్టీకి రాజీనామా చేసి లోకల్ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో భాగంగా 6 గ్యారంటీల సంక్షేమ పథకాలు అమలు అవుతున్న నేపథ్యంలో పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఈ నేపథ్యంలో అధికార కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని కాంగ్రెస్ పార్టీపై మాకు పూర్తిస్థాయి విశ్వాసం ఉందని వారు తెలిపారు. రాబోయే స్థానిక ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీని గెలుపు దిశగా పనిచేస్తామని వారు తెలిపారు భారతీయ జనతా పార్టీలో ఉంటే ఎప్పటికైనా వెనుకబాటుకు గురైతున్నాము అని ఆ పార్టీలో ఉంటే ఏమి ప్రయోజనం లేదని తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ కాంగ్రెస్ పార్టీలో, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి స్థానిక గౌరవ శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మంచి మంచితనం వారి పరిపాలన సంక్షేమ పథకాలు అందిస్తున్న నేపథ్యంలో వారి వెంట నడవాలని ఎమ్మెల్యే పై పూర్తి విశ్వాసంతో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నాము అని అన్నారు. రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. గౌరవ శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు హరి నారాయణ గౌడ్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు బాల్ లింగం గౌడ్, ఉమామహేశ్వర దేవస్థాన కమిటీ డైరెక్టర్ తిరుపతయ్య గౌడ్ ,మండల కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షులు జాల మల్లేష్ యాదవ్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోలి మల్లేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు సాజిద్ , మామ సమీ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్‌లో "సివిల్ సర్వీసెస్ ఎలా క్లియర్ చేయాలి" అనే అంశంపై సెమినార్ ఘనంగా నిర్వహణ



**వరంగల్ వెలుతురు జూన్ 21:**
హైదరాబాద్‌కు చెందిన ఆర్క్ రిఫ్లెక్షన్స్ ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో, వింగ్స్ మీడియా, జి5 మీడియా హౌస్, మరియు గీత అడ్వర్టైజింగ్ సంయుక్తంగా, హనమకొండ, వరంగల్‌లోని హరిత కాకతీయ హోటల్ ప్రాంగణంలో "సివిల్ సర్వీసెస్ ఎలా క్లియర్ చేయాలి" అనే అంశంపై ఒక ప్రత్యేక సెమినార్‌ను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్క్ రిఫ్లెక్షన్స్ ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ మరియు UPSC ర్యాంకర్ (2014) అయిన డా. జి. వివేకానంద కీలక వక్తగా హాజరై, విద్యార్థులకు సివిల్ సర్వీసెస్ పరీక్ష సిద్ధత, లక్ష్య నిర్ధారణ, మరియు విజయానికి అవసరమైన మానసిక స్థితిపై విలువైన సూచనలు అందించారు. అయన మాట్లాడుతూ, సివిల్ సర్వీసెస్ క్లియర్ చేయాలంటే రోజుకు 15 గంటలు చదవాల్సిన అవసరం లేదు, బదులుగా నిరంతరమైన ప్రాక్టీస్, క్రమశిక్షణ, మరియు ఫోకస్ ఉన్న అధ్యయనం అవసరమని అన్నారు. "సివిల్ సర్వీసెస్ అనేది ఇంటెలిజెన్స్ కంటే ఫోకస్ గేమ్" అని చెప్పుతూ, శ్రమ కన్నా స్మార్ట్ ప్రిపరేషన్‌కి ప్రాముఖ్యతనిచ్చారు. అలాగే, ఐఐటీ లు లేదా పెద్ద పెద్ద యూనివర్సిటీల్లో చదివినవారే UPSC పరీక్షలో విజయం సాధిస్తారు అన్న సాధారణ అపోహను ఖండిస్తూ, సాధారణ డిగ్రీ కళాశాలల నుండి వచ్చిన విద్యార్థులు కూడా సరైన ప్రిపరేషన్‌తో సివిల్ సర్వీసెస్‌ను క్లియర్ చేయగలరు అని ఆయన స్పష్టం చేశారు. ఒక విద్యార్థి అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ, "UPSC అనేది అన్ని పరీక్షలకు తల్లి" అని పేర్కొన్నారు డా. వివేకానంద. UPSC కోసం చేసే ప్రిపరేషన్ ద్వారా విద్యార్థులు ఇతర ప్రభుత్వ ఉద్యోగాల పరీక్షలలో కూడా సులభంగా విజయం సాధించగలగడం సాధ్యమవుతుందని చెప్పారు. ఈ సందర్భంగా, ఆర్క్ రిఫ్లెక్షన్స్ ఐఏఎస్ అకాడమీ అడ్మినిస్ట్రేషన్ హెడ్ అయిన బి. అవినాష్, UPSC పరీక్షా విధానం గురించి విపులంగా వివరించి, ఐఏఎస్, ఐపీఎస్, IFS మరియు ఇతర కేంద్ర సర్వీసుల గురించి సమగ్రంగా వివరించారు. ఈ సెమినార్‌లో వింగ్స్ మీడియా డైరెక్టర్ గిరి ప్రకాష్ మరియు జి5 మీడియా గ్రూప్ డైరెక్టర్ శ్రీ గణేశ్ గార్లు పాల్గొని, విద్యా ??రీరిని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలను మరింతగా నిర్వహించాల్సిన అవసరం ఉందని అన్నారు.

## మానవ ఆనందకర జీవితానికి యోగా ముఖ్యమైనది

- డి.సి.పి. ఎ.భాస్కర్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 21**
మానవ ఆనందకర జీవితంలో యోగా ముఖ్య పాత్ర పోషిస్తుందని డి.సి.పి. ఎ.భాస్కర్ అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. హరీష్ రాజ్, ఎ.సి.పి. ప్రకాష్ లతో కలిసి హాజరై వ్యాయామం, యోగా చేశారు. ఈ సందర్భంగా డి. సి. పి. మాట్లాడుతూ యోగా ద్వారా మానసిక పరిపూర్ణత, శారీరక ఆరోగ్యం కలుగుతుందని, మానవ జీవితంలో ప్రతిరోజు యోగా, వ్యాయామానికి కొంత సమయం కేటాయించుకోవాలని తెలిపారు. యోగా ప్రపంచానికి భారతదేశం అందించిన గొప్ప వరమని, ఒత్తిడి, ఆందోళనలతో సతమతమవుతున్న ప్రస్తుత యువత వారి దినచర్యలలో యోగా ను భాగం చేసుకోవాలని తెలిపారు. ప్రతిరోజు యోగా చేయడం ద్వారా మానసికంగా, శారీరకంగా సమతుల్యం సాధిస్తారని, ఎన్నో సమస్యలకు యోగ పరిష్కారం చూపుతోందని తెలిపారు. యోగాకు ఎలాంటి వివక్షత ఉండదని, ప్రతి ఒక్కరు యోగా చేయాలని తెలిపారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండటంలో మనిషి మానసిక స్థితిని మెరుగుపరుచుకుని దృఢంగా ఉండేందుకు యోగా దోహదపడుతుందని తెలిపారు. ప్రతిరోజు యోగా చేయడం ద్వారా శరీరంలో, జీవనశైలిలో మార్పులు సంభవిస్తాయని, అసంక్రమణ వ్యాధుల నుండి కాపాడుకోవడంలో రోగ నిరోధక శక్తి పెంపొందుతుందని తెలిపారు. ప్రతి దినం యోగా చేయడం పిల్లలకు అలవాటు చేయాలని, జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. జిల్లా అధికారులు, వైద్యాధికారులు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది, పిల్లలు, ఆయుష్ కార్యక్రమం ఇన్చార్జులు యోగాసనాలు సాధన చేశారు. అనంతరం యోగాలో శిక్షణ పొందిన విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, జిల్లా పౌర సంబంధాల అధికారి యం.కృష్ణమూర్తి, వైద్యాధికారులు డా. పద్మజ, డా. నీరజ, ఆయుష్ వైద్యులు రవికుమార్, డా. ప్రసాద్, డా. అనిత, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## బీసీ ముఖ్యమంత్రి అయినప్పుడే జయశంకర్ సార్ గారికి అసలైన నివాళి

- బీసీ నేత జాజుల లింగం గౌడ్



**మిర్యాలగూడ వెలుతురు జూన్ 21:**
తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ 14వ వర్ధంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనునిత్యం పరితపించి,మన ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని ఎలుగెత్తి చాటి తన జీవితాన్ని ధారబోసిన మహనీయుడు జయశంకర్ సార్. తెలంగాణ రాష్ట్రమే లక్ష్యంగా బ్రతికి ఎంతోమందిలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించారు. అంకెలు,లెక్కలు ఆధారాలతో సహా ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని సహేతుకంగా వివరిస్తూ.. ప్రజలను చైతన్యపరిచిన మహా మనిషి జయశంకర్ గారు అని అన్నారు. బీసీ ముఖ్యమంత్రి అయినప్పుడే జయశంకర్ సార్ గారికి అసలైన నివాళి అని లింగంగౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, యర్రబెల్లి దుర్గయ్య,దోనేటి శేఖర్, జానపాటి రవి,బంటు సైదులు, సింగం నరేష్ యాదవ్ నక్క శేఖర్,కోలా యల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## క్రమం తప్పకుండా యోగ చేయాలి.

- ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్.శిరీష





**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 21**
క్రమం తప్పకుండా యోగ చేయడం వల్ల అందరూ ఆరోగ్యంగా ఉంటారని రామన్నపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్.శిరీష అన్నారు. శనివారం నాడు ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా రామన్నపేట కోర్టు ప్రాంగణంలో, ఏర్పాటు చేసిన యోగ కార్యక్రమానికి వారు హాజరయ్యారు. అక్కడ యోగ మాస్టర్ చందన గైడెన్స్ ప్రకారం జడ్జీ తో పాటు పాల్గొన్న వారందరూ వివిధ రకాల ఆసనాలు చేస్తూ మానసికంగా, శారీరకంగా వత్తిడి ల నుండి విముక్తి పొందారు. అనంతరం వారు మాట్లాడుతూ యోగ అనేది జీవితంలో వ్యక్తి రోజు వారీగా చేసే పనులలో ఎంతో ట్రేస్ కి గురై ఉంటారు కావున ప్రతి రోజు కొంత సమయం కేటాయించడం వల్ల మనస్సు, తేలికపడి యాక్టివ్ గా ఉంటూ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కోర్టు అడ్వకేట్ లు, లీగల్ సర్వీస్ టీమ్ సభ్యులు, విద్యార్దులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 26న జరిగే సిపిఐ 18వ మండల మహాసభలను జయప్రదం చేయండి

- సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ్మా.



**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 21**
ఈనెల 26వ తేదీన మల్లికార్జున ఫంక్షన్ హాల్ లో, జరిగే సిపిఐ 18వ మండల మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో, కరపత్రం విడుదల చేసారని సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ్మా తెలిపారు. ఈ మహాసభలు సిపిఐ పార్టీని బలోపేతం చేయడానికి,ప్రజాసమస్యలపై నిర్మాణాత్మక పోరాటాలు చేయడానికి దోహద పడతాయని అన్నారు. కరపత్రం విడుదల చేసిన వారిలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్, సిపిఐ పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి, రెబ్బసు రాములు, ఊట్కూరి. భగవంత, శివరాత్రి సమ్మయ్య, గంగాపురం వెంకటయ్య, వీరమళ్ళ ముత్తయ్య, శ్రీరామోజు నర్సింహ్మా చారి ఊట్కూరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా11 వ అంతర్జాతీయ యోగ దినోత్సవం



**వెలుతురు న్యూస్, అమ్రాబాద్ జూన్ 21:**
నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు శనివారం రోజున కళాశాల ప్రిన్సిపాల్ కె. గోపాల్ అధ్యక్షతన NSS UNIT ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగ దినోత్సవమును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె. గోపాల్ మాట్లాడుతూ ప్రతిరోజు యోగ చేయడం వల్ల మానసికంగా శరీరకంగా ఆరోగ్యంగా వుండటమే కాకుండా (ఆయు ప్రమాణం ) పెరుగుతుందన్నారు, ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ,పి ఓ ఎ. చంద్రయ్య, అకాడమిక్ కోఆర్డినేటర్ డా, కె. రాధ అధ్యాపకబృందం, అధ్యపాకేతర బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 11 వ అంతర్జాతీయ యోగ దినోత్సవం పురస్కరించుకొని యాచారం మండల కేంద్రంలో యోగసనాలు



**యాచారం వెలుతురు జూన్ 21:**
11 వ అంతర్జాతీయ యోగ దినోత్సవం పురస్కరించుకొని యాచారం మండల కేంద్రం లో బిజెపి అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్ ఆధ్వర్యంలో గురువు కొండాపురం వెంకటేష్ గారు వచ్చిన నాయకులు కార్యకర్తలకు యోగసనాలు నేర్పించి యోగ ప్రాముఖ్యత గురించి తెలియచేసారు, ఇట్టి కార్యక్రమం లోపాల్గొన్న రాష్ట్ర నాయకులు కొప్పు బాష గారు, మర్రిపల్లి అంజయ్య యాదవ్ గారు, మాట్లాడుతూ యోగ అనేది భారతదేశం ప్రపంచానికి ఇచ్చిన బహుమతి లాంటిదని 2014 జూన్ 21 నా %ఖచీూ% యోగ ను అంతర్జాతీయ యోగ దినోత్సవంగా జరుపుకోవాలని ప్రపంచ దేశాలకు సూచిస్తే ఈరోజు యోగాను ప్రపంచం వ్యాప్తంగా 193 దేశాలకు పైగా జరుపుకుంటునాయని ఇది కేవలం మన గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ వల్లనే సాధ్యం అయిందని ప్రతి రోజు యోగ చేయడం వల్ల అనారోగ్య సమస్యలు లేకుండా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు, ఇట్టి జిల్లా కార్యదర్శి డెరంగుల రాజు, బిజెపి మాజి మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు గొల్లపల్లి జంగయ్య గౌడ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు గోగికర్ రమేష్,యువమోర్చ రాష్ట్ర నాయకులు పగడాల శ్రీశైలం ,బీజేవైఎం జిల్లా నాయకులు గోరిగే బీరప్ప, దొంతగోని నరేందర్ గౌడ్, మేకం ఐలేష్, యువమోర్చ ఇబ్రహీంపట్నం అసెంబ్లీ కన్వినర్ వన్నవడా రవీందర్ రెడ్డి, పత్తి రాజు, నడుకుడి కృష్ణ, మాధం జంగయ్య, కొండాపురం నాగరాజు, సంగేమ్ శ్రీనాథ్, కుంచారం సందీప్ రెడ్డి, కుంటి మల్లేష్, బిసు సురేష్ తో పాటు అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



శనివారం రోజున అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా హిమాయత్ నగర్ డివిజన్ లోని మెల్కోటి పార్క్ లో యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ విచ్చేశారు. ఈ సందర్భంగా వారు వాకర్స్ తో కలిసి యోగాసనాలు వేయడం జరిగింది మరియు వాకర్స్ కి యోగా మేట్ అందించారు. వాకర్స్ అందరికీ యోగా అనంతరం షుగర్ కేన్ జ్యూస్ అందించడం జరిగింది.

**హైదరాబాద్ వెలుతురు జూన్ 21:**

## విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 21**
విద్యార్థినీ, విద్యార్థులకు విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి తరగతి గదులు, వంటశాల, ఆర్.ఓ. ప్లాంట్, హాజరు పట్టికలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు ఇతర అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులను నియమించి నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు నూతన మెనూ అమలు చేస్తూ సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు ఆహారం తయారు చేసే సమయంలో తాజా కూరగాయలు, నాణ్యత గల నిత్యవసరాలను వినియోగించాలని, విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. మూత్రశాలలు, తరగతి గదులు, పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, పారిశుద్ధ్య నిర్వహణపై పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బడి బయట ఉన్న పిల్లలు, మధ్యలో బడి మానివేసిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు విద్య ఆవశ్యకతను వివరించి వారిని తిరిగి పాఠశాలలో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి విద్యార్థికి పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు అందించాలని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రతి నెల 3వ శనివారం రోజున పేరెంట్స్ కమిటీ సమావేశాలు నిర్వహించాలని, వారందరితో ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో పాఠశాలలో నెలకొన్న సమస్యలు, విద్యార్థులకు గల ఇబ్బందులపై చర్చించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తరగతి గదిలో విద్యార్థుల పఠన ట్టణ సామర్థ్యాలను పరిశీలించి వారితో మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని, ఈ నేపథ్యంలో ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని సాధించే దిశగా ఏకాగ్రతతో కృషి చేయాలని తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులు తమతో పాటు చదువుకుని పాఠశాలకు రానివారిని గుర్తించి తిరిగి పాఠశాలకు వచ్చే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బనకచర్ల ప్రాజెక్టును ఆపాల్సిందే.

- రాష్ట్రంలో మార్పు తేవాలనే ప్రయత్నంలో కాంగ్రెస్కు మద్దతు ఇచ్చాము.
- గత ప్రభుత్వం ఫోన్ టాపింగ్ చేసి అరెస్టు లు చేసేది.
- కాలేశ్వరం కట్టి తెలంగాణను అప్పులపాలు చేశాడు.
- రంగారెడ్డి జిల్లా తెలంగాణ జన సమితి ప్లీనరీ సమావేశంలో ప్రొఫెసర్ కోదండరాం.

**రంగారెడ్డి జిల్లా వెలుతురు జూన్ 21:**
కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి మంచి సంబంధాలు ఉండడంతో బనకచర్ల ప్రాజెక్టును ముందుకు తీసుకు వెళ్తామంటే ఊరుకునే ప్రసక్తి లేదని , ఆ ప్రాజెక్టును వెంటనే ఆపాలని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. శనివారము మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురం డివిజన్లోని భాగ్యనగర్ ఫంక్షన్ హాల్లో తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె వినయ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్లీనరీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో అన్ని రంగాల ప్రజలు ఎంతో ఇబ్బందులు పడ్డారని, ప్రజలు మార్పు కోరుకున్నారని ఆ మార్పు కోసమే తెలంగాణ జన సమితి పార్టీ కాంగ్రెస్ కు గత ఎన్నికల్లో మద్దతు ఇచ్చి కాంగ్రెస్ గెలుపులో ముఖ్య భూమిక పోషించామని ఆయన అన్నారు. గత బి ఆర్ స్ పాలనలో ప్రజా సమస్యలపై ఎలాంటి కార్యక్రమాల్లో పాల్గొనాలన్న మాకన్నా ముందే పోలీసులకు తెలిసేదని ఫోన్ టాపింగ్ వల్లనే ఆ సమాచారం వాళ్లకు ముందే తెలిసిందని అన్నారు. కొలువుల కొట్లాట, కృష్ణ జలాలపై పోరాటం లపై తెలంగాణ జన సమితి తెలంగాణ ప్రజల గొంతుకగ పనిచేసింది అన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వంలో సమావేశాలు ధర్నాలు ప్రశాంతంగా నిర్వహించుకుం



టున్నామని, ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి, మంత్రుల దృష్టికి అధికారుల దృష్టికి తీసుకువెళ్తే పనులు చేస్తున్నారని అన్నారు. కెసిఆర్ పాలనలో నాలుగు లక్షల ఇరవై వేల ఎకరాల భూసేకరణ జరిగిందని, అందులో 44 వేల ఎకరాలు పేద రైతులకు ఇచ్చినవే అని అన్నారు. ఫార్మా సిటీలో 2300 ఎకరాల భూమిని సేకరణ నుండి మినహాయించాలని ప్రభుత్వానికి విన్నవించారు. రైతు భరోసా, లోన్లు కూడా ఆ భూములకు ఇవ్వాలని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల జీవితాలతో ఆడుకుందని అన్నారు. భూ సేకరణ విషయంలో విధివిధానాలు కచ్చితంగా ఉండాలని అన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టును కట్టి తెలంగాణను అప్పుల పాలు చేశారని తెలిపారు. జాబ్ క్యాలెండర్, నోటిఫికేషన్లు కూడా రావాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రస్తుత రాజకీయాలు డబ్బు చుట్టే తిరుగుతున్నాయని, అలా కాకుండా రాజకీయాలు ప్రజల చుట్టే తిరగాలని అన్నారు. అందరికీ ప్రభుత్వ పనిలో వాటా దొరకాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. రాష్ట్ర కమిటీ సభ్యులుగా కేవీ రంగారెడ్డిని తీసుకున్నట్లు తెలిపారు. అనంతరం రంగారెడ్డి జిల్లా నూతన కమిటీని ప్రకటించారు. రంగారెడ్డి జిల్లా అధ్యక్షునిగా దార సత్యం, ప్రధాన కార్యదర్శిగా కొత్త రవి, ఉపాధ్యక్షులుగా ఆర్ కే నాగని, షేక్ ఇమామ్ హుస్సేన్, పగడాల రమణ, జాయింట్ సెక్రెటరీలు గా నిరంజన్, ఓబుల్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, వేణుగోపాల్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీలుగా జంగయ్య,లింగయ్య ,రమేష్ యాదవ్, పెంటా రెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు ధర్మార్జున్, బైరి రమేష్, ఆశప్ప, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు లక్ష్మి, కార్యదర్శి హనుమంత రెడ్డి, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు నరసయ్య ,మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు ,యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు దేశపాక శ్రీనివాస్, జనగాం జిల్లా అధ్యక్షుడు అశోక్ వర్ధన్ రెడ్డి ,రాష్ట్ర కార్మిక విభాగం కన్వీనర్ ఆకుల శ్రీనివాస్ , శేఖర్ యాదవ్, జంగయ్య, కల్లెం శ్రీను, వినీల్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని బూతుస్థాయికి తీసుకెళ్లే వారికే డీసీసీలు ఇవ్వాలి..!?

- ప్రతి పక్షంను తిప్పి కొట్టటం లో పార్టీదే కీలక పాత్ర...!
- ప్రభుత్వంలో ఉండి కూడా పార్టీ బలోపేతం శూన్యం....!?
- టీపీసీసీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజనుకు బహిరంగ లేఖ..!

**హైదరాబాద్ వెలుతురు జూన్ 21, 2025:**
ప్రతి పక్షంను తిప్పి కొట్టటం లో పార్టీదే కీలక పాత్ర, ప్రభుత్వంలో ఉండి కూడా పార్టీ బలోపేతం శూన్యం, దానికి గల కారణాలను, వాటిలో చేయాల్సిన మార్పులను, కార్యకర్తల అభీష్టం మేరకు, తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల్లో జరుగుతున్న తప్పిదాలను తూ.చా తప్పకుండా వివరిస్తూ తెలియజేస్తున్న అంశాలను పరిగణలోకి తీసుకుంటే పార్టీ పటిష్టంతో పాటు మరోమారు ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం ఉండటమే కాక కాంగ్రెస్ పార్టీ సెంట్రల్ కమిటీని సైతం బలమైన నిర్మాణంగా మార్చుకునేందుకు అంశాలను క్రోడీకరిస్తూ ఈ లేఖ రాయడం జరుగుతుంది.

వాస్తవాల్లోకి వెళితే గత 30 సంవత్సరాల కాంగ్రెస్ పార్టీని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తో పాటు ప్రత్యేక రాష్ట్రమైన తెలంగాణ రాష్ట్రాన్ని పరిగణలోకి తీసుకొని పార్టీ బలోపేతంలో, పార్టీ నిర్మాణంలో అనేక వడుదుడుకులతో పాటు పార్టీని భ్రష్టు పట్టించిన అంశాలను సైతం పరిగణలోకి తీసుకొని ఆలోచిస్తే, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ఓటమి పాలు అవ్వడంతో పాటు గెలిచిన ఎమ్మెల్యేలు సైతం ఆనాడు బిఆర్ఎస్ లోకి వెళ్లటాన్ని పరిశీలిస్తే రాష్ట్రంలో సరైన నాయకత్వం లోపించి గెలిచిన వారి నమ్మకాన్ని వమ్ముచేసి, పిరికివాళ్లుగా తయారుచేసిన డిసిసిలను సైతం తెలంగాణ రాష్ట్ర పార్టీ అధిష్టాన్ని సైతం ప్రక్షాళన చేయవలసిన పరిస్థితులు ఎన్నో ఉన్నప్పటికీ ఆనాడు సరియైన నిర్ణయాలు తీసుకోకపోవడంతోనే పది సంవత్సరాల ప్రభుత్వ పాలనను పార్టీ కోల్పోయేందుకు కారణాలు అని చెప్పవచ్చు. ఇదిలా ఉంటే ప్రస్తుతం డిసిసిల నియామకాలు చేపట్టిన కాంగ్రెస్ పార్టీ నియామకాలలో అనేక ఒత్తిళ్ళను సైతం ఎదుర్కొంటున్న అంశాలను పరిగణలోకి తీసుకుంటే గత పది సంవత్సరాల్లో ఉన్నటువంటి డిసిసిల అనుభవం దృష్ట్యా, వారి పరిస్థితుల దృష్ట్యా చాలా దారుణాతి దారుణమైన పార్టీ నిర్మాణం జరిగిందని నిస్సంకోచంగా చెప్పవచ్చు. ఎందుకంటే డిసిసి అధ్యక్షుడిగా ఎన్నికైన వ్యక్తి ఆ జిల్లా పై పూర్తిస్థాయిలో పట్టు సాధించడమే కాక బూతుస్థాయి కమిటీల వరకు పటిష్టమైన కమిటీల నిర్మాణం చేపట్టినట్లయితే ఆ జిల్లాలో ఏ మూలన ఏం జరుగుతుందో తెలుసుకునేటువంటి అవకాశం మెండుగా ఉంటుంది. కానీ దౌర్భాగ్యం ఏమిటంటే కనీసం జిల్లా కమిటీని కూడా పూర్తిస్థాయిలో వేయని నీచమైన చరిత్రను చవిచూసిన పరిస్థితులు కాంగ్రెస్ పార్టీలో ప్రతి జిల్లాలో పనిచేసిన డీసీసీ ల చరిత్ర లు ఉన్నాయి. ఇది ఒకెత్తు అయితే కొన్ని జిల్లాలో మూడు నుండి నాలుగు నియోజకవర్గాలు ఉంటే కేవలం ఒక్క నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉన్నటువంటి వ్యక్తి ముందర డిసిసిలు చేతులు కట్టుకొని నుంచున్న పరిస్థితులు దాదాపుగా 20 నుండి 25 జిల్లాల్లో చూడటం జరిగింది. ఇంకా దారుణం ఏమిటంటే బీఫామ్ ఇచ్చే పూర్తి విచక్షణ కలిగిన డిసిసిలు కేవలం ఒక్క నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చెప్పు చేతల్లో కొట్టుమిట్టాడిన పరిస్థితులను తలచుకుంటే కాంగ్రెస్ పార్టీ మనుగడ ఎంతటి దారుణ పరిస్థితులను చవిచూసిందో అంచనా వేయవచ్చు. కావున డిసిసిల నియామకం బలమైన నాయకత్వ లక్షణాలతో పాటు, బూతు స్థాయి పర్యవేక్షణ చేయగల కమిటీలను సైతం నిర్మించగల సత్తా ఉన్నవారికి, అట్టి ప్రభావం చూపగలిగే పట్టణ, మండల స్థాయి కార్యకర్తలకు సైతం అవకాశం కల్పించినట్లయితే ఆ జిల్లా పూర్తిస్థాయిలో కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా మారే అవకాశాలు మెండుగా ఉండే అవకాశాలు ఉన్నాయి. లేదా నిజమైన కార్యకర్తల ఓటింగ్ విధానం సైతం పార్టీ బలోపేతానికి కృషి చేసే అవకాశం లేకపోలేదు. కావున వేసే విత్తనం బలమైనదైతే ఎదిగే చెట్టు వృక్షంగా మారి, కాచే పళ్ళు ప్రతి ఒక్కరికి నిత్య ఫలాలుగా అందించే అవకాశం సైతం లేకపోలేదు. కావున కాంగ్రెస్ పార్టీ బలమైన పార్టీగా తెలంగాణ రాష్ట్రంలో మరింత పుంజుకోవాలంటే చేతకాని వారికి కాకుండా జిల్లాను పూర్తిస్థాయిలో అదిమిపట్టి అదే స్థాయిలో పార్టీ నిర్మాణం చేపట్టగలిగే సిసలైన కార్యకర్తలకు ఇవ్వవలసిందిగా కాంగ్రెస్ పార్టీ వ్యక్తిగా, ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా, పార్టీ పాటిష్టత కోసం రాష్ట్ర వ్యాప్తంగా కార్మిక బాట కార్యక్రమం చేపట్టిన వ్యక్తిగా, ఈ లేఖ రాయడం అయినది.



డాక్టర్ మురహరి బుద్ధారం

# తాండూరు మండలంలో అక్రమ దందాలు పట్టించుకోని రెవెన్యూ అధికారులు

- సమాచారం ఇచ్చిన స్పందించని తాసిల్దార్
- గత వారం రోజులుగా చెరువు మట్టి తరలిస్తున్న పట్టించుకోని వైనం
- నిద్రమత్తులో తాండూర్ తాసిల్దార్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 21**


*మంచిర్యాల జిల్లా తాండూరు మండల కేంద్రంలోని నీలయపల్లి గ్రామం చెరువు సీకంపై పలువురు మట్టి మాఫియా గత 15 రోజులుగా మట్టి తరలిస్తున్న తాండూరు ఎమ్మార్వో జోష్న పట్టించుకోని వైనం పై ప్రత్యేక కథనం*

వెల్తురు ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ నీలయపల్లిలో జరుగుతున్న అక్రమ మట్టి తరలింపుపై పలుమార్లు ఎమ్మార్వో సమాచారం ఇచ్చిన స్పందించని తాసిల్దారు జోష్న తాండూరు మండలంలో నీలయపల్లిలో గత 15 రోజులుగా వందల సంఖ్యలో చెరువులు మట్టి ఒక ట్రిప్పుకు 1500 తీసుకుంటూ కొంతమంది మట్టి మాఫియా చేస్తున్నటువంటి దందాకు తాండూరు తాసిల్దార్ జోష్న మద్దతు గత పది రోజులుగా నీలాయపల్లి చెరువు నుండి అక్రమంగా తరలిస్తున్న తాండూరు రెవెన్యూ తాసిల్దార్ వెలుతురు ప్రతినిధి బండి



ప్రవీణ్ కుమార్ ప్రశ్నించగా అక్కడ ఎలాంటి మట్టి తరలింపు లేవని ఎదవ చేశారు దానికి సంబంధించిన ఫోటోలు తాసిల్దార్ జోష్న గారికి పంపించగా అట్లాంటిది ఏం జరగడం లేదని ముడుపులు తీసుకుని పత్రిక విలేకరులను తప్పుదోవ పట్టిస్తున్నారు. తాసిల్దార్ జోష్నాతో వాట్సాప్ లో చేసిన సంభాషణ, అలాగే ఫోన్ సంభాషణలు మాట్లాడిన తాసిల్దార్ జోష్న మేడంతో వెలుతురు ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ అక్కడ ఎలాంటి తవ్వకాలు జరగలేదని ఎద్దేవా చేశారు









## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 21**
వివిధ సమస్యలపై ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల కలెక్టర్ చాంబర్ లో మున్సిపల్ కమిషనర్లతో ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ రకాల సమస్యలపై అర్జీదారులు సమర్పించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల వివరాలపై సంబంధిత శాఖల అధికారులతో పెండింగ్ కు గల కారణాలపై సమీక్షించి త్వరగా పరిష్కరించేలా ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అధికంగా వస్తున్న అంశాల సంబంధిత దరఖాస్తులపై తీసుకున్న చర్యలతో నివేదిక అందించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లపై వచ్చే దరఖాస్తులపై సంబంధిత అధికారుల సమన్వయంతో తక్షణమే చర్యలు తీసుకోవాలని, మున్సిపల్ పరిధిలో



కొనసాగుతున్న ప్రభుత్వ అభివృద్ధి పనులకు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉచిత ఇసుక సరఫరా, పారిశుద్ధ్యం, అనుమతి లేని నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అంతర్గత రహదారులు, మురుగు కాలువలు, వన మహోత్సవం అంశాలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. వీధి దీపాలు, కూడళ్లలో విద్యుత్ దీపాల నిర్వహణపై దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శివాజీ, ఇతర మున్సిపాలిటీల కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లెపూలు పెట్టుకునే మహిళలను కించపర్చడం వెనుక పెద్ద కుట్ర

- అన్యమతంలోకి మార్చడమే వారి లక్ష్యం
- హిందూ ధర్మంపై దాడిని తిప్పికొట్టండి
- రామచంద్ర మిషన్ చేస్తున్న సేవలు భేష్...
- యోగా... ప్రపంచానికి మోదీ అందించిన మహా 'యోగం'
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు
- కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో, తిమ్మాపూర్ రామచంద్రమిషన్ లో యోగా వేడుకులకు హాజరు









**కరీంనగర్ జిల్లా వెలుతురు జూన్ 21:**

మల్లెపూలు పెట్టుకునే మహిళలను కించపరుస్తూ ఆంధ్రాలో కొందరు చేస్తున్న వ్యాఖ్యల వెనుక పెద్ద కుట్ర కోణం దాగి ఉందని కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ఇట్లాంటి వ్యాఖ్యలతో హిందూ మహిళల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసి అన్యమతంలోకి మార్చుకోవాలనే కుట్ర జరుగుతోందన్నారు. ఇది ముమ్మాటికీ హిందూ ధర్మంపై జరిగిన దాడిగా భావించి తిప్పికొట్టాల్సిన అవసరం ఉందన్నారు. శనివారం రోజున మధ్యాహ్నం మానకొండూరు నియోజకవర్గంలోని తిమ్మాపూర్ మండలంలోని రామక్రిష్ణానగర్ కాలనీలో రామచంద్ర మిషన్ హార్ట్ ఫుల్ నెస్ ధ్యాన శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో చేపట్టిన యోగా వేడుకలకు బండి సంజయ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ అన్ని టెన్షన్లు దూరం చేసిన మానసిక ప్రశాంతత కలిగించే శక్తి యోగా, ధ్యాన ప్రక్రియలకు ఉందని చెప్పారు. ఈ విషయంలో రామచంద్ర మిషన్ చేస్తున్న సేవలను కొనియాడారు. హిందూ ధర్మ రక్షణ కోసం రామచంద్ర మిషన్ చేస్తున్న సేవలు ఎనలేనివని అభిప్రాయపడ్డారు. అంతకుముందు ఉదయం కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో జరిగిన అంతర్జాతీయ యోగా వేడుకలకు హాజరైన కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ యోగాను ప్రపంచానికి పరిచయం చేసిన మహనీయుడు ప్రధానమంత్రి మోదీయేనని కొనియాడారు. "ప్రధానమంత్రి బాధ్యతలు చేపట్టిన 2014లో ఇదే రోజున(జూన్ 21) ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ వేదికగా 'యోగా' గొప్పతనాన్ని, యోగావల్ల జరిగే మేలును వివరిస్తూ 'అంతర్జాతీయ యోగా డే' నిర్వహించాలని ప్రతిపాదించిన నాయకుడు మోదీ. ఆయన కృషివల్లే ఐక్యరాజ్యసమితి ప్రతి ఏటా జూన్ 21న ప్రపంచవ్యాప్తంగా 'అంతర్జాతీయ యోగా దినోత్సవం' జరుపుకోవాలని ప్రకటించింది. ఇయాళ ప్రపంచలోని 200 దేశాలకుపైగా ప్రజలు యోగా దినోత్సవాలు జరుపుకుంటున్నారంటే మోదీ చేసిన కృషి, మన దేశ సంస్కృతి, సాంప్రదాయాలపట్ల ఉన్న నిబద్ధతే కారణం"అని పేర్కొన్నారు. "ఇయాళ ప్రపంచంలో ఏ దేశాల మధ్య చూసినా ఉద్రిక్త పరిస్థితులే కన్పిస్తున్నాయి. రష్యా, ఉక్రెయిన్, ఇజ్రాయిల్ ఇరాన్ యుద్ధాలతోపాటు పాకిస్తాన్ పెంచి పోషిస్తున్న ఉగ్రవాద చర్యలతో ప్రపంచమంతా ఆందోళన చెందుతోంది. ఇటువంటి తరుణంలో దేశాల మధ్య, మనుషుల మధ్య వైరం తగ్గించడానికి 'యోగా' ఎంతో మేలు చేస్తుంది. టెన్షన్లను దూరం చేసి మానసిక, ఆధ్యాత్మిక ప్రశాంతత కలిగించే సాధనమే యోగా. యోగ అంటే సాధన చేయడం.. అంతిమంగా మానవత్వాన్ని సాధించడమే యోగా లక్ష్యం. ప్రపంచమంతా మానవత్వం పరిమళిస్తే ఇక యుద్ధాలకు తావే ఉండదు. అంతటి గొప్ప శక్తిని మోదీ నాయకత్వంలో ప్రపంచానికి అందించిన మహా'యోగమే యోగా..' అని తెలిపారు. "పోటీ ప్రపంచంలో తీవ్రమైన ఒత్తిళ్లకు లోనవుతూ బీపీ, షుగర్ వంటి అనారోగ్యాలను కొనితెచ్చుకుంటున్నాం. యోగాతో వాటిని దరి చేరనీయకుండా చేయవచ్చు. సంవత్సరంలో ఒకరోజు మాత్రమే యోగా చేసి చేతులు దులుపుకునేందుకు ఇది పెళ్లిరోజో, పుట్టినరోజో కాదని గుర్తుంచుకోండి. మీ ఆరోగ్యం బాగుండాలంటే, టెన్షన్ ను జయించాలంటే నిత్య సంతోషంగా ఉండాలంటే ప్రతిరోజు యోగాను మన జీవితంలో తప్పనిసరిగా భాగం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది"అని అభిప్రాయపడ్డారు.

## ప్రభుత్వ పథకాలు నేరుగా లబ్ధిదారులకు అందేల తన వంతు కృషి చేస్తాను

- ఎమ్మెల్యే పాయల్ శంకర్





**ఆదిలాబాద్ వెలుతురు జూన్ 21:**

ప్రభుత్వ పథకాలు నేరుగా లబ్ధిదారులకు అందేల తన వంతు కృషి ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు, శనివారం మావల రైతు వేదికలో 37 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. దీనికి ఎమ్మెల్యే ముఖ్య అథితిగా హాజరై లబ్ధిదారులకు చెక్కులను అందిస్తు వివరాలను తెలుసుకున్నారు. ప్రభుత్వాలు ఎవైన పేదల సంక్షేమమం కోసమే పని చేస్తాయన్నారు. ప్రభుత్వ పథకాలను పొందడానికి దళారులను నమ్మవద్దని సూచించారు. కార్యక్రమంలో మావల మండల MRO అధికారులు బిజెపి నాయకులు రఘుపతి. రవి రెడ్డి సతీష్ దశరథ్ సూర్య నాందేవ్ తదితరులు ఉన్నారు.

## ఆరోగ్యవంతమైన జీవనానికి యోగ అవసరం- ఏబిజిపి




**కరీంనగర్ వెలుతురు జూన్ 21:**

అఖిల భారతీయ గ్రాహక్ పంచాయతీ కరీంనగర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వక్తగా విచ్చేసిన సామాజిక కార్యకర్త దావునూరి మురళి మాట్లాడుతూ మానవ జీవనం ఆరోగ్యం గా ఉండాలంటే జీవితంలో యోగ అంతర్భాగం కావాలని, తద్వారా ఆరోగ్య భారత్ సాధ్యమౌతుందని తెలిపారు.అంతర్జాతీయ యోగ దినోత్సవంను ప్రపంచం ముందు ఉంచి ప్రపంచ దేశాలను ఏకం చేసే సత్తా భారత్ కి దక్కిందని, తద్వారా భారత్ విశ్వగురు పాత్ర వహిస్తుందని చెప్పారు.మానసిక ఎదుగుదలకు,ఆరోగ్యవంతంగా ఉండడానికి యోగ జీవితంలో ఒక భాగం కావాలి అప్పుడే ఆరోగ్య భారత్ సార్తకం అవుతుంది.అనంతరం యోగ మాస్టార్ సాయిలు కారిక్రమానికి వచ్చిన వారికి యోగ ఆసనాలు నేర్పించి వాటి ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. ఈ కారిక్రమంలో ఏబిజిపిబాద్యులు నాగమల్ల సురేష్, నలువాలా రాజేందర్,జి.సత్యనారాయణ రావు శ్రీధర్, రాంమోహన్, డి. శ్రీనివాస్, ఆర్. శ్రీనివాస్,డి. సంతోష్,సంతోష్, ఐలయ్య, రాంరెడ్డి,శోభరాణి, ఉదయ,సుమలత,అంజన్ రావు తదితరులు పాల్గొన్నారు.



# గిన్నిస్ రికార్డును సాధించిన యోగాంధ్ర



ప్రతిష్ట మరింత పెరిగింది. పదేళ్లుగా ప్రపంచ ప్రజలందరూ జరుపుకుంటున్న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 11వ ఏడాది కార్యక్రమం ఈసారి ఏపీకి ప్రతిష్టాత్మకమైంది. ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా విశాఖ వేదికగా యోగాడే జరిగింది. ఈ విశేష కార్యక్రమాన్ని ఏ.పి.ప్రభుత్వం రికార్డు స్థాయిలో నిర్వహించింది. ఈ అపూర్వ కార్యక్రమంలో మూడు లక్షలకు పైగా యోగ సాధకులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు. విశాఖ నగరంలోని సుందరమైన రామకృష్ణ బీచ్ నుంచి భీమిలి వరకు విస్తరించిన సుదీర్ఘ మార్గంలో లక్షలాది మంది యోగా సాధకులు ఏకకాలంలో వివిధ యోగాసనాలు వేశారు. క్రమశిక్షణతో, సమన్వయంతో సాగిన ఈ యోగా ప్రదర్శన చూపరులను అబ్బురపరిచింది. ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు ఒకే చోట, ఒకే సమయంలో యోగా చేయడం ద్వారా గతంలో గుజరాత్‌లోని సూరత్‌లో నమోదైన రికార్డును 'యోగాంధ్ర-2025' అధిగమించడం విశేషం.

### యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం

యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం లభిస్తాయని సీఎం చంద్రబాబు తెలిపారు. విశాఖలో ఏర్పాటు చేసిన యోగాంధ్ర కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 'యోగా దినోత్సవం రోజు విశాఖలో రికార్డు సృష్టించబోతున్నాం. 1.44 లక్షల మంది యోగా శిక్షకులు ఈ కార్యక్రమంలో నమోదు చేసుకున్నారు. శుక్రవారం 22 వేల మంది గిరిజన విద్యార్థులు సూర్య నమస్కారాలతో గిన్నిస్ రికార్డు సాధించారు. రోజూ గంట సేపు యోగా చేస్తే ఎంతో మంచి ఫలితాలు ఉంటాయి. యోగా అంటే కేవలం వ్యాయామం మాత్రమే కాదు. యోగాతో క్రమశిక్షణ, ఏకాగ్రత పెరుగుతాయి. యోగా దినోత్సవాన్ని 130 దేశాల్లో నిర్వహించుకుంటున్నారు. యోగాను అన్ని క్రీడల్లో భాగం చేయాలి. స్వర్ణాంధ్ర 2047 సాధనలో యోగాకు భాగస్వామ్యం కల్పిస్తాం. యోగాను ప్రపంచ ఆరోగ్య ఉద్యమంగా ప్రధాని మోదీ మార్చారు. వికసిత్ భారత్‌లో భాగంగా రాష్ట్రాన్ని హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీగా మారుద్దాం. ప్రధాని స్ఫూర్తితో ఏపీలో నెల పాటు యోగాంధ్ర నిర్వహించాం. శరీరం, మనసు, ఆత్మ కలయికే యోగా. దీని వల్ల రోగనిరోధక శక్తి, ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. యోగా ప్రజా ఉద్యమంగా మారింది.. జీవనశైలిలో భాగమైంది. రోజూ గంట పాటు యోగా చేయాలని పిలుపునిస్తున్నా. ఆసియా క్రీడలు, కామన్వెల్త్, ఒలింపిక్స్‌లో యోగాను చేర్చాలి. వన్ ఎర్త్-వన్ హెల్త్ సాధనకు అందరం కృషి చేద్దాం. యోగాంధ్ర కార్యక్రమం ట్రెండ్ సెట్టర్‌గా మారింది. ఇందులో భాగంగా 1.44 లక్షల మందికి శిక్షణ ఇచ్చాం. 1.40 లక్షలకు పైగా ప్రాంతాల్లో 2.17 కోట్ల మంది యోగాలో పాల్గొన్నారు. విశాఖలో నిర్వహించిన యోగాంధ్రలో 3 లక్షల మందికిపైగా పాల్గొన్నారు. యోగాంధ్రలో భాగంగా 1.70 కోట్ల మందికి ధ్రువపత్రాలు జారీ చేశాం' అని చంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ.. యోగాంధ్ర సూపర్ హిట్ అని అన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహణ ద్వారా సరికొత్త చరిత్ర సృష్టించామని తెలిపారు. 3 లక్షల 3వేల మందికి పైగా అనుకున్న సమయానికి వేదిక వద్దకు చేరుకున్నారని.. ఒకేసారి రెండు గిన్నీస్ రికార్డులు సృష్టించటం ఇదే ప్రథమమని అన్నారు. ప్రజా చైతన్యంతోనే ఈ విజయం సాధించామన్నారు. ప్రకృతి కూడా కరుణించిందని చెప్పారు. 20 రోజుల క్రితం వర్షం పడుతుందని చూపించటంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశామని.. వరుణదేవుడు కూడా కరుణించాడన్నారు. అన్ని దేశాలు గుర్తించేలా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ (ఖఓ ఓనీటతి) యోగాంధ్రకు విశేష ప్రాచుర్యం కల్పించారని అన్నారు. ఇంత పెద్ద వేడుకను చిన్న ఇబ్బంది కూడా లేకుండా సాంకేతిక సాయంతో విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికీ అభినందనలు తెలియజేశారు. ఒకేసారి రెండు గిన్నీస్ రికార్డులు సృష్టించటం ఇదే ప్రథమమని అన్నారు. ప్రజా చైతన్యంతోనే ఈ విజయం సాధించామన్నారు. ప్రకృతి కూడా కరుణించిందని చెప్పారు. 20 రోజుల క్రితం వర్షం పడుతుందని చూపించటంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశామని.. వరుణదేవుడు కూడా కరుణించాడన్నారు. అన్ని దేశాలు గుర్తించేలా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ (ఖఓ ఓనీటతి) యోగాంధ్రకు విశేష ప్రాచుర్యం కల్పించారని అన్నారు. ఇంత పెద్ద వేడుకను చిన్న ఇబ్బంది కూడా లేకుండా సాంకేతిక సాయంతో విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికీ అభినందనలు తెలియజేశారు. యోగాంధ్ర పిలుపుతో అర్ధరాత్రి లేచి అన్ని వయసుల వారు వచ్చేశారన్నారు. 26 జిల్లాల్లో 26 థీమ్ బేస్ యోగా నిర్వహించామన్నారు. 100 పర్యాటక ప్రదేశాల్లో అనుకుంటే 101 చోట్ల చేశారని తెలిపారు. లక్షకు పైగా ప్రదేశాల్లో రెండున్నర కోట్లమంది యోగా చేసినట్లు వెల్లడించారు. విశాఖలో 10 ఏళ్ల క్రితం హుద్ హుద్ పరిణామాలను ఈ సందర్భంగా సీఎం గుర్తుచేసుకున్నారు. నాడు దీపావళి టపాసులు కాల్చొద్దంటే మానేశారని.. నేడు యోగాకు రమ్మంటే ఉత్సాహంగా తరలివచ్చారని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భాగస్వాములైన ప్రతీ ఒక్కరికీ సీఎం అభినందనలు తెలియజేశారు. 11వ అంతర్జాతీయ యోగా డే నిర్వహణపై ప్రత్యేక డిక్లరేషన్ ప్రకటిస్తామన్నారు. గేమ్ ఛేంజర్‌గా నిలిచిన ఈ వేడుకకు ఓ లాజికల్ ముగింపు ఇస్తామని తెలిపారు. యోగా వల్ల కుటుంబానికి భారం కాదని.. రాష్ట్రానికి భారం కాదని గుర్తించాలన్నారు. ఇంకా పెద్ద ఎత్తున యోగాంధ్రను ప్రోత్సహిస్తామని చెప్పారు. డిజిటల్ హెల్త్ కార్డులకు సంబంధించి బిల్ గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి నూతన ఒరవడిలు సృష్టిస్తున్నామన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుతూ వైద్య ఖర్చులు బాగా తగ్గేలా ఈ ప్రాజెక్టు రూపొందుతోందన్నారు. మంత్రి లోకేష్ నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం పనితీరు వల్ల ప్రజా చైతన్యం పెరిగిందని ప్రధాని గుర్తించారన్నారు. వాస్తవాలు లేకుంటే ప్రధాని మాట్లాడరని.. ప్రధాని ప్రశంసలకు సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు.

### ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుక

విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యారు. లక్షలాదిగా జనం తరలివచ్చి ఉత్సాహంగా యోగాలో పాల్గొన్నారు. కిలోటర్ల మేర యోగా చేస్తూ ఉత్సాహంగా కనిపించారు. విశాఖ ఆర్కే బీచ్ వేదికగా అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకగా ముగిసింది. లక్షలాది మంది సాగర తీరానికి చేరుకుని యోగాసనాలు వేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, గవర్నర్ అబ్దుల్ నజీర్, కేంద్ర, రాష్ట్ర మంత్రులు సహా పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. యోగా ప్రాముఖ్యతను తెలియజేస్తూ..

ప్రపంచ రికార్డులు నెలకొల్పడమే లక్ష్యంగా యోగా కార్యక్రమాన్ని ఏపీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి లక్షలాది మంది ప్రజలు తరలివచ్చారు. ఈ సందర్భంగా ప్రధానికి సీఎం చంద్రబాబు జ్ఞాపికను బహూకరించారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ...



'అందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. యోగా ప్రపంచ దేశాలను ఏకం చేసిందని, ఆ ఘనత భారత్‌కు దక్కిందన్నారు. యోగా దినోత్సవ ప్రతిపాదనకు 175 దేశాలు మద్దతిచ్చాయి. 175 దేశాల్లో యోగా చేయడం సాధారణ విషయం కాదు. యోగా అనేది మానవతను పెంచే సామూహిక పక్రియ అన్నారు.. గత పదేళ్లలో కోట్ల మంది జీవితాల్లో యోగా వెలుగులు నింపింది. గ్రామగ్రామాల్లో యువకులు యోగాను అనుసరిస్తున్నారు. యోగాకు వయసుతో పనిలేదు.. యోగాకు హద్దులు లేవు' అని మోదీ అన్నారు. 'ప్రకృతి సౌందర్యానికి, ప్రగతికి చిరునామా విశాఖపట్నం. ప్రకృతిలో మనిషి భాగస్వామి అని యోగా గుర్తు చేస్తుంది. యోగాతో వ్యక్తిగత క్రమశిక్షణ అలవడుతుంది. యోగా ద్వారా నేను అన్న భావన మనంగా మారుతుంది. మనం అన్న భావన మానవత్వాన్ని పెంచుతుంది. ప్రపంచంలో అశాంతి, అస్థిరత పెరుగుతున్నాయి. యోగా వల్ల శాంతి స్థిరత్వం సాధించవచ్చు' అని మోదీ పేర్కొన్నారు. నెలన్నర రోజుల్లో యోగాంధ్రను విజయవంతం చేయడంలో మంత్రి లోకేశ్ పాత్ర కీలకమైందని.. కొత్త కార్యక్రమాల రూపకల్పనలో ఆయన చొరవ ప్రశంసనీయమని ఈ సందర్భంగా మోదీ కొనియాడారు. 'యోగా కేవలం వ్యాయామం కాదు.. అదొక జీవన విధానం. ఈ ఏడాది విశాఖలో యోగ దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం అద్భుతం' అని మోదీ ఎక్స్‌లో పేర్కొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం.

- తూప్రాన్ మండల ఎంఈఓ పర్వతి సత్యనారాయణ



**మెదక్ తూప్రాన్ వెలుతురు న్యూస్ :**



అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని తూప్రాన్ మండలంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల తూప్రాన్ మరియు ఎంపియుపిఎస్ రావెల్లి పాఠశాలలో శనివారం ఉదయం ఒక విశిష్ట కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మండల విద్యాధికారి (ఎంఈఓ) శ్రీ పర్వతి సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులతో కలసి యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ – "యోగ సాధన ద్వారా మనిషి సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందగలడని, ఇది కేవలం శారీరక వ్యాయామమే కాకుండా మనసుకు ప్రశాంతతనిచ్చే మహత్తర సాధనగా పరిగణించాలి. ప్రతిఒక్కరూ, ముఖ్యంగా విద్యార్థులు, యోగాను తమ నిత్యజీవితంలో భాగంగా చేసుకోవాలి" అని సూచించారు. ఉదయం 6.30 నిమిషాలకు పాఠశాల కు చేరుకున్న ఎంఈఓ గారు స్వయంగా పలు ఆసనాలను ప్రదర్శించి విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. తానే చేయడం ద్వారా పిల్లలకు ప్రేరణనిచ్చారు. విద్యార్థులకు యోగాభ్యాసం వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుందని, పాఠశాలలో చదువులో ఉత్తమ ఫలితాలను సాధించేందుకు ఇది దోహదపడుతుందని వివరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక పెద్దలు పాల్గొని యోగాదినోత్సవాన్ని ఉత్సాహంగా జరిపారు. పాఠశాల ఆవరణ యోగంతో నిండి, ఆరోగ్యంపై అవగాహన పెరిగేలా ఈ కార్యక్రమం సాగింది. ఈ సందర్భంగా మిగతా పాఠశాలలకూ ఈ విధమైన కార్యక్రమాలను నిర్వహించాలని ఎంఈఓ శ్రీ పర్వతి సత్యనారాయణ పిలుపునిచ్చారు. యోగం అనేది మనిషి శరీరం, మనస్సు, ఆత్మను సమన్వయపరచే సాధన. దీన్ని అలవాటు చేసుకున్న వారు ఆరోగ్యంగా, ఆనందంగా జీవించగలరు" అని ఆయన స్పష్టం చేశారు.

## మాధవ సేవా సమితి ఆధ్వర్యంలో యోగా దినోత్సవం....




**కరీంనగర్ వెలుతురు జూన్ 21:** అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని కరీంనగర్ మాధవ సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక కోతిరాంపూర్ లోని గిద్దె పెరుమాళ్ళ గ్రౌండ్ లో ఉదయం యోగా దినోత్సవం నిర్వహించారు. యోగాచార్యులు వనమాల రాజేశ్వర్ యోగా యొక్క నిర్వచనాన్ని, ప్రాముఖ్యతను తెలియజేశారు . యోగ అనేది అష్టాంగములు , యమ, నియమ, ఆసన,



ప్రాణాయామ, ప్రత్యాహార, ధారణ, ధ్యాన , సమాధి లతో కూడినదన్నారు. యోగ అనేది మనసు, బుద్ధి, శరీరం ఈ మూడింటిని ఏకీకృతం చేసి ఆత్మలో పరమాత్మను కలపడమే యోగ అని తెలిపారు. యోగా సాధనలో ముఖ్యమైన సూర్య నమస్కారాలు, ఆసనాలు, ముద్రలు , ప్రాణాయామం లను ఈ సందర్భంగా చేయించారు. మాధవ సేవా సమితి అధ్యక్షులు సి ఎ, డి నిరంజనా చారి మాట్లాడుతూ యోగా మన జీవితంలో ఒక భాగమని, మనకు ఉన్నంతలో ఆరోగ్యం పై శ్రద్ధ నియమాలు పాటిస్తూ జీవితాన్ని ఆనందమయంగా మనమే మలుచుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ విభాగ కార్యవాహ ఆదరణీయ పాక సత్యనారాయణ , పురప్రముఖులు, మాధవ సేవా సమితి అధ్యక్షులు, కార్యదర్శి కామారపు ప్రసాద్ , సంయుక్త కార్యదర్శి నగునూరి చంద్రశేఖర్ , సమితి సభ్యులు సంఘ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చైతన్యపురిలో రూ.1.06 కోట్లతో సీసీ రోడ్డు పనులకు కేంద్ర మంత్రి శ్రీకారం



**కరీంనగర్ వెలుతురు జూన్ 21:**

కరీంనగర్ లోని చైతన్యపురి డివిజన్ లో రూ. 1 కోటి 06 లక్షల రూపాయల మున్సిపల్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా శనివారం రోజున ఉదయం 57వ డివిజన్ లోని విజేత సూపర్ మార్కెట్ వద్ద 45 లక్షల 20 వేల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. వీటితోపాటు చైతన్యపురిలోని బేతల్ చర్చి సమీపంలో రూ. 28 లక్షల వ్యయంతో నిర్మించనున్న డ్రైనేజీ, సీసీ రోడ్ల పనులను, విజేత సూపర్ మార్కెట్ సమీపంలో 33 లక్షల 60 వేల రూపాయల వ్యయంతో చేపట్టిన ఆర్సీసీ శ్లాబ్ కల్వర్ట్, సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఆయా పనులన్నీ కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ జనరల్ ఫండ్స్ నిధులతోనే చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, స్థానిక మాజీ కార్పొరేటర్ బండ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పవర్ ప్లాంట్ నిర్మాణానికి సింగరేణి శ్రీకారం

- 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి తొలి అడుగు
- డి పి ఆర్ తయారీకి వ్యాప్కోస్ కి పని అప్పగింత
- సింగరేణి సీ ఎండీ ఎన్ బలరామ్ వెల్లడి
- రామగుండం-1 ఏరియాలోని మూతబడిన మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గని నీటి సంపు ఆధారంగా ప్లాంట్ నిర్మాణం
- రాష్ట్రంలో ఇదే తొలి పీఎస్పీ ప్లాంట్




**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 21**

వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా ఇప్పటికే థర్మల్ విద్యుత్, సోలార్ విద్యుత్ ప్లాంట్లను నెలకొల్పిన సింగరేణి సంస్థ మరో వినూత్న విద్యుత్ ఉత్పాదన ప్లాంట్ ఏర్పాటుకు రంగంలోకి దిగింది. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశం మేరకు రామగుండం–1 ఏరియాలో మూతబడిన మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గని వాటర్ సంపు ఆధారంగా పంప్డ్ స్టోరేజీ పవర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. దీనికి సంబంధించిన ప్రాథమిక అధ్యయనాలు పూర్తిచేసిన కంపెనీ సంపూర్ణ ప్రాజెక్టు రిపోర్ట్ రూపొందించడానికి వ్యాప్కోస్ లిమిటెడ్ అనే ప్రభుత్వ రంగ సంస్థకు బాధ్యతలను అప్పగిస్తూ లెటర్ ఆఫ్ అవార్డును అందజేసినట్లు సీఎండీ ఎన్. బలరామ్ తెలియజేశారు. ఈ తరహా ప్రాజెక్టు ఇప్పటి వరకు రాష్ట్రంలో ఎవరూ చేపట్టలేదని సింగరేణి సంస్థ దీనిని ప్రయోగా త్మకంగా చేపట్టడమే కాక విజయవంతంగా నిర్వహిస్తుందన్న నమ్మకం తమకుందన్నారు. ప్లాంటును ఏర్పాటు చేయనున్న మేడిపల్లి ఓపెన్ కాస్ట్ సంపు ను, నిర్మాణ ప్రాంతాన్ని ఇప్పటికే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధనశాఖా మాత్యులు భట్టి విక్రమార్క మల్లు స్వయంగా సందర్శించారని, ఈ వినూత్న ప్రాజెక్టును చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు.

ప్రాజెక్టు వివరాలు ఈ విధంగా ఉన్నాయి..

సింగరేణి సంస్థ అప్పగించిన బాధ్యతల ప్రకారం వ్యాప్ కో స్ లిమిటెడ్ సంస్థ మేడిపల్లి ఓపెన్ కాస్ట్ సంపు ఆధారంగా 500 మెగావాట్ల పంపుడు స్టోరేజ్ ప్రాజెక్టు నిర్మించడానికి సంబంధించిన పూర్తి అధ్యయనం జరుపు తుంది., జియోలాజికల్, జియోటెక్నికల్, హైడ్రాలజీ అధ్యయనాలతో పాటు సివిల్ డిజైన్లు, ఉత్పత్తి సామర్థ్య అంశాలు మెకానికల్ ,ఎలక్ట్రికల్ డిజైన్లు, పర్యావరణ సంబంధ అంశాలు, రక్షణ చర్యలు వంటి విషయాలపై సమగ్ర అధ్యయనాన్ని జరిపి డిపిఆర్ ను రూపొందించాల్సి ఉంటుంది. ప్లాంట్ నిర్మాణానికి పట్టే సమయం, నిర్మాణపు ఖర్చు, ప్లాంట్ పూర్తయిన తర్వాత ఇక్కడ ఉత్పత్తి అయ్యే విద్యుత్తు అమ్మకాలకు గల అవకాశాలు తదితర అనేక విషయాలను డిపిఆర్ లో పొందుపరచనున్నారు. పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టు ప్రత్యేకతలు ఈ పంపుడు స్టోరేజ్ ప్లాంట్ ఒక రకంగా చెప్పాలంటే జల విద్యుత్తు ప్రాజెక్టు తరహాలో పనిచేస్తుంది. జల విద్యుత్తు కేంద్రాలలోనీటి ప్రవాహ ఉధృతికి టర్బైన్లు తిరగటం వల్ల విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది. అయితే అక్కడ సహజ సిద్ధమైన జలపాతాల నీటిని ఇందుకోసం వినియోగిస్తారు. కాగా పంపుడు స్టోరేజీ ప్లాంట్లు ఎత్తయిన ప్రదేశానికి తోడిన నీటిని కిందికి వదలడం ద్వారా టర్బైన్లను తిప్పి విద్యుత్ ఉత్పత్తి చేయడం జరుగుతుంది. ప్రస్తుతం మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గనిలో సుమారు 157 మీటర్ల లోతున భారీ నీటి సంపు ఏర్పడి ఏడాది పొడుగునా భారీ పరిమాణంలో నీరు నిలవ ఉంటుంది. ఈ నీటిని ఉపరితలంపై నిర్మించనున్న దాదాపు ఇదే పరిమాణం గల మరో భారీ నీటి రిజర్వాయర్ లోనికి పగటిపూట సోలార్ విద్యుత్ ద్వారా పంపింగ్ జరుపుతారు. ఈ విధంగా పగటిపూట నింపిన నీటిని భారీ పైపుల గుండా రాత్రివేళ కిందికి పంపిస్తూ ఆ జల శక్తితో, మధ్యలో ఏర్పాటు చేసిన టర్బైన్లను తిప్పడం వలన విద్యుత్ ఉత్పత్తి జరుగుతుంది. కింద ఉన్న నీటిని పైకి పంపిణీ చేసి, అలా అక్కడ నిలువ చేసిన నీటిని కిందికి పంపి విద్యుత్తును ఉత్పత్తి చేస్తున్నారు కనుక దీనినీ పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టు అని పిలుస్తున్నారు మూతబడిన మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గని లో గల భారీ నీటి సంపు, ఉపరితలంలో రిజర్వాయర్ నిర్మించడానికి ఖాళీ ప్రదేశ లభ్యతలు ఇక్కడ ఉండటం వల్ల సింగరేణి మొత్తంలో ఈ ప్రాజెక్టును ఇక్కడే ఏర్పాటు చేయాలని ప్రాథమిక అంచనాకు వచ్చారు. ఉపరితలంపై నీటి నిల్వ కోసం సుమారు 2,350 మీటర్ల పొడవు తో 23 మీటర్ల లోతు గల రిజర్వాయర్ డ్యాము ను నిర్మించనున్నారు. ఈ రిజర్వాయర్ లో 9.64 మిలియన్ క్యూబిక్ మీటర్ల పరిమాణం



గల నీటిని నిలువ చేసి దీనిలో నుండి పంపింగ్ కోసం 8 మిలియన్ క్యూబిక్ మీటర్ల నీటిని వినియోగిస్తారు. ప్రాజెక్టు వ్యయం సుమారు 3000 కోట్ల రూపాయల వరకు ఉండొచ్చని అంచనా. అయినప్పటికీ 40 ఏళ్ల పాటు 500 మెగావాట్ల సామర్థ్యం గల ఈ పంప్డ్ స్టోరేజీ ప్లాంటు సింగరేణికి గట్టి ఆర్థిక పరిపుష్టిని కలిగిస్తుంది. వ్యాప్కోస్ లిమిటెడ్ సంస్థ డిపిఆర్ సిద్ధం చేయగానే నిర్మాణానికి సంబంధించిన టెండర్లు పిలిచే అవకాశం ఉంది. హైదరాబాద్ సింగరేణి భవన్ లో జరిగిన కార్యక్రమంలో ఛైర్మన్ , ఎండీ ఎన్. బలరామ్ తో పాటు డైరెక్టర్ ఈ అండ్ ఎం డి. సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్ వి. సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) అండ్ ప్లానింగ్ కే. వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్డిఎం సుభాని, జనరల్ మేనేజర్ సిపిపి ఏ. మనోహర్, జనరల్ మేనేజర్ ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఎం. సుబ్బారావు, ఇంకా వివిధ విభాగాల కార్పొరేట్ జనరల్ మేనేజర్లు , ఏరియా, సంబంధిత జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు .

## 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా కన్హా వెల్‌నెస్ సెంటర్‌లో రికార్డు స్థాయిలో 3400 మందికి పైగా దివ్యాంగుల సామూహిక యోగా సాధన




**హైదరాబాద్ 21 జూన్ (వెలుతురు):**

భారత ప్రభుత్వ సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖకు చెందిన వికలాంగుల సాధికారత విభాగం (డీఈపీడబ్ల్యూడీ) ఆధ్వర్యంలో.. తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా చేగూర్ కన్హా వెల్‌నెస్ సెంటర్‌లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రికార్డు స్థాయిలో 19కి పైగా రాష్ట్రాల నుంచి 3400 మందికి పైగా దివ్యాంగులు (పీడబ్ల్యూడీలు) పాల్గొని సామూహిక యోగా సాధన చేశారు. ఒకే వేదికపై అత్యధిక సంఖ్యలో దివ్యాంగులు ప్రదర్శించిన అతిపెద్ద యోగా ప్రదర్శనగా ఇది నిలిచింది. కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ మంత్రి డాక్టర్ వీరేంద్ర కుమార్ ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో.. డీఈపీడబ్ల్యూడీ కార్యదర్శి శ్రీ రాజేష్ అగర్వాల్, సంయుక్త కార్యదర్శి శ్రీ రాజీవ్ శర్మ, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ శ్రీమతి రిచా శంకర్ సహా సీనియర్ అధికారులు పాల్గొన్నారు. డాక్టర్ వీరేంద్ర కుమార్ మాట్లాడుతూ... ఈ కార్యక్రమం సమ్మిళిత యోగాలో సరికొత్త రికార్డును సృష్టించిందన్నారు. దివ్యాంగుల హక్కుల చట్టం–2016 కింద గుర్తించిన 21 రకాల వైకల్యంగల దివ్యాంగులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారని తెలిపారు. యోగాను ప్రపంచవ్యాప్తం చేయడంలో, అందరికీ అందుబాటులో ఉండేలా ప్రోత్సహించడంలో గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ కీలక పాత్ర పోషించారని ఆయన ప్రశంసించారు. యోగాను "సమ్మిళిత తత్వశాస్త్రం"గా ప్రస్తావించిన ఆయన.. ఎవరూ వెనుకబడిపోకుండా, ప్రతి వ్యక్తి అంతర్గత సామర్థ్యానికి గుర్తింపు దక్కేలా చూసుకోవడానికి ఈ యోగా దినోత్సవ వేడుకలకు మించి స్ఫూర్తిని కొనసాగించాలని



సమాజానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం కుమారి జెడ్ అన్వి విజయ్‌భాయ్ అద్భుత యోగా ప్రదర్శనతో ప్రారంభమైంది. ఈ ప్రదర్శన ద్వారా ఆమె యోగా చేయడంలో అద్భుత ప్రావీణ్యాన్ని ప్రదర్శించారు. అనంతరం సుప్రీంకోర్టు న్యాయవాది, దివ్యాంగులు అయిన శ్రీ తేజస్వి శర్మ యోగా ప్రదర్శన ఈ దివ్యాంగుల సామూహిక యోగా ప్రదర్శనకు స్ఫూర్తిదాయకంగా నిలిచింది. విశాఖపట్నంలో నిర్వహించిన యోగా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రసంగాన్ని ఇక్కడ ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రదర్శించారు. ప్రధానమంత్రి ప్రసంగం తర్వాత, కన్హా శాంతి వనంలో దివ్యాంగులు సామూహిక యోగా ప్రదర్శనను





నిర్వహించారు. ఇది సరికొత్త జాతీయ రికార్డును నమోదు చేసింది. ఇక్కడ ఒకే చోట అత్యధిక సంఖ్యలో దివ్యాంగులు యోగా సాధన చేసిన రికార్డును ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ రెండూ ధ్రువీకరించాయి.

ఉత్సాహభరితమైన సాంస్కృతిక ప్రదర్శనలు.. కళాత్మక ప్రతిభను, ఆశయ స్ఫూర్తిని ప్రదర్శించిన దివ్యాంగుల ప్రదర్శనలు.. ఉద్యోగ మేళాతో ఈ వేడుకలు ముగిశాయి. 20 స్టాళ్లలో వినూత్న ఉత్పత్తులు.. సేవలను ప్రదర్శించారు. 10 ఇంటరాక్టివ్ గేమ్‌లున్న గేమింగ్ జోన్ కార్యక్రమం ఆహ్లాదకరమైన వినోదాన్ని అందించింది.

## అతి త్వరలో నెరవేరనున్న గన్నేరువరం ప్రజల చిరకాల వాంఛ

- కేంద్ర నిధులతో హైలెవెల్ బ్రిడ్జి నిర్మించేందుకు కేంద్రం సుముఖత
- రూ.77 కోట్ల వ్యయంతో 18 కి.మీల పొడువునా హైలెవెల్ బ్రిడ్జి, రోడ్డు నిర్మాణ ప్రతిపాదనలు సిద్ధం
- గన్నేరువరం బ్రిడ్జిపైనే చర్చ

**తిమ్మాపూర్ వెలుతురు జూన్ 21:**

మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ విజప్తి మేరకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ శనివారం రోజున తిమ్మాపూర్ ఎల్ఎండీ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి విచ్చేశారు. తిమ్మాపూర్ మండలంలోని రామక్రిష్ణానగర్ కాలనీలో జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించిన రోడ్డును ప్రారంభించేందుకు వెళుతున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు కవ్వంపల్లి స్వాగతం పలికి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులోకి తోడ్కొని వెళ్లారు. ఈ సందర్భంగా గన్నేరువరం మండలం గుండ్లపల్లి పోతారం నుండి బావూపేట, ఖాజీపేట వరకు హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణం ప్రతిపాదనలపై చర్చించారు. మానేరు నదిపై హైలెవెల్ బ్రిడ్జి నిర్మించాలని స్థానిక ప్రజలంతా ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారని ఎమ్మెల్యే ప్రస్తావించగా, తప్పకుండా మండల ప్రజల కల



నెరవేర్చుతామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం సహకరిస్తే ఎప్పుడో గన్నేరువరం బ్రిడ్జి పూర్తయ్యేదని, రాజకీయ కక్షతో వ్యవహరిస్తూ ప్రజలను ఇబ్బందికి గురిచేసిందని బండి సంజయ్ చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం నుండి హైలెవెల్ బ్రిడ్జి ప్రతిపాదనలు కేంద్రానికి వెళ్లాయన్నారు. మొత్తం రూ. 77 కోట్లతో 18 కిలోమీటర్ల పొడవునా నిర్మించేందుకు కేంద్రం సుముఖంగా ఉందన్నారు. ఈ మేరకు కేంద్ర రహదారుల మౌలిక సదుపాయాల నిధి(సీఆర్ఎఫ్ఐ) కింద ఈ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయబోతున్నట్లు తెలిపారు. అతి త్వరలోనే కేంద్రం ఆమోదం తెలపనుందని, గన్నేరువరం ప్రజల చిరకాల వాంఛ నెరవేరబోతోందని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కవ్వంపల్లితో కలిసి తిమ్మాపూర్ రామక్రిష్ణానగర్ కాలనీకి విచ్చేసిన కేంద్రమంత్రి బండి సంజయ్ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను కవ్వంపల్లితో కలిసి సంయుక్తంగా ప్రారంభించారు. అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ తిమ్మాపూర్ మండలంలో మొత్తం 1 కోటి 10 లక్షల రూపాయల జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో పలు గ్రామాల్లో రోడ్లను నిర్మించినట్లు తెలిపారు. ఒక్కో రోడ్డుకు సగటున 10 లక్షల రూపాయలు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఇప్పటికే దాదాపు 31 కోట్ల 12 లక్షల రూపాయల విలువైన పనులు జరుగుతున్నాయని వివరించారు. అందులో భాగంగా తిమ్మాపూర్ మండలంలో ఈ ఏడాది 1



కోటి 10 లక్షల రూపాయలను ఖర్చు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. "రోడ్లు, జాతీయ రహదారుల విస్తరణకు మోదీ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. మన కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోనే CRIF కింద 291 కోట్లను ఖర్చు చేసి 1341 కిలోమీటర్ల మేరకు రోడ్లను నిర్మించగలిగినం. తెలంగాణలోనే అత్యధికంగా CRIF నిధులను తీసుకొచ్చిన ఘనత మన కరీంనగర్ పార్లమెంట్ దే. జాతీయ రహదారుల నిర్మాణం కోసం దాదాపు 5 వేల కోట్లు ఖర్చు చేసినం... కరీంనగర్ నుండి వరంగల్, సిద్దిపేట నుండి ఎల్కతుర్తి నేషనల్ హైవేల నిర్మాణ పనులు చాలా ఫాస్ట్ గా జరుగుతున్నాయి. వాటి రూపురేఖలే మారిపోయినయ్. అతి త్వరలోనే కరీంనగర్–జగిత్యాల రోడ్ల నిర్మాణ పనులను కూడా ప్రారంభించబోతున్నం."అని పేర్కొన్నారు.

# పైసలు రాని శాఖ సురేఖది...

## - కొండా మురళీ హాట్ కామెంట్స్



**వరంగల్, జూన్ 21, ( వెలుతురు)**

మంత్రులకు ఆదాయం ఉండదా? ముఖ్యంగా దేవాదాయ శాఖ, అటవీ శాఖ, పర్యావరణ శాఖలను పర్యవేక్షించే మంత్రికి ఇన్ కం అసలే ఉండదా? ఒకవేళ ఆ శాఖను గనుక ఒక మహిళ పర్యవేక్షిస్తే.. ఆమెకు డబ్బు భర్తనే పంపాలా? అంటే ఈ ప్రశ్నలకు అవును అనే సమాధానం చెబుతున్నారు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎమ్మెల్సీగా తెరపైకి వచ్చారు కొండా మురళి. అంతకుముందు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని శాయంపేట నియోజకవర్గ రాజకీయాలను ఆయన శాసించారు. కాలక్రమంలో ఎర్రబెల్లి దయాకర్ రావుతో ఆయనకు విరోధం ఏర్పడింది. అది కాస్త తారాస్థాయి దాకా వెళ్ళింది. ఒకానొక దశలో కొండా మురళి ఇబ్బంది పడుతున్న క్రమంలో.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఆయన భార్య కొండా సురేఖ శాయంపేట ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఆ తర్వాత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశీస్సులతో కొండా మురళి ఎమ్మెల్సీ అయ్యారు. డిసిసిబి చైర్మన్ గా కూడా పనిచేశారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణం తర్వాత ఆయన కుమారుడు వైయస్ జగన్మోహన్ రెడ్డితో కొంత కాలం పాటు కొండా సురేఖ ప్రయాణం చేశారు. ఆ తర్వాత బయటకు వచ్చారు. అనంతరం మారిన రాజకీయ పరిణామాలతో మురళి, సురేఖ గులాబీ కండువా కప్పుకున్నారు.2018లో జన ఎన్నికల్లో కొండా సురేఖకు టికెట్ దక్కకపోవడంతో ఆమె తన రాజకీయ ప్రయాణాన్ని మళ్ళీ కాంగ్రెస్ పార్టీతో కొనసాగించాల్సి వచ్చింది. ఇక ఇటీవల ఎన్నికల్లో కొండా సురేఖ వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలిచారు. ప్రస్తుతం ఆమె పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రిగా పనిచేస్తున్నారు. ఆమధ్య భారత రాష్ట్ర సమితి కార్య నిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు పై కొండ సురేఖ చేసిన ఆరోపణలు తీవ్రస్థాయిలో దుమారం రేపాయి. తెలంగాణ రాజకీయాలలో సంచలనం సృష్టించాయి. ఆ తర్వాత ఇటీవల మంత్రులు డబ్బులు తీసుకుంటారని కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు కూడా ప్రకంపనలను సృష్టించాయి. కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు వ్యక్తిగతంగా ఆమెకు ఇబ్బంది తీసుకొస్తున్న క్రమంలో.. ఇటీవల కాలంలో ఆమె కాస్త నిశ్శబ్దంగా ఉన్నారు. వరంగల్ జిల్లాలో జరిగిన ఒక కార్యక్రమంలో సురేఖ భర్త మురళి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వచ్చిన కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. చాలా రోజుల తర్వాత మురళి ఉత్సాహంగా మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు." మంత్రి పదవి పోతుందని కొంతమంది వ్యాఖ్యానిస్తున్నారు. రేవంతన్న ఉండంగా, పైన సోనియాగాంధీ, రాహుల్ గాంధీ ఉండంగా కొండా సురేఖ మంత్రి పదవి ఎక్కడికి పోతుంది.. ఎక్కడికీ పోదు. అసలు ఆమెకు పైసలు వచ్చే శాఖలు లేవు. దేవాదా శాఖలో డబ్బులు రావు. పర్యావరణ శాఖలో పైసలు వచ్చే మార్గం లేదు. అటవీ శాఖ పూర్తిగా కేంద్రం ఆధీనంలో ఉంటుంది.కెసిఆర్ ఉన్నప్పుడు పర్యావరణ శాఖ పచ్చగా ఉన్నట్టు కనపడేది. ఆ తర్వాత అది మాయమైంది. కెసిఆర్ ఏదో భ్రమ కల్పించిండు. కొండా సురేఖకు నేనే నెలకు 5 లక్షల పంపిస్తా. ఆమె ఖర్చులకోసం ఉంటాయని డబ్బులు ఇచ్చేస్తా." అని మురళి వ్యాఖ్యానించారు. ఇటీవల సంచలన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచిన కొండా సురేఖ ఇప్పుడు సైలెంట్ కాగా.. ఆమె భర్త కొండా మురళి మాత్రం ఒక్కసారిగా కీలక వ్యాఖ్యలు చేశారు. తన భార్యను ఉద్దేశించి, ఆమె మంత్రి పదవిని ఉద్దేశించి ఓపెన్ గా మాట్లాడేశారు. ఆయన చేసిన వ్యాఖ్యలను గులాబీ అనుకూల సోషల్ మీడియా విపరీతంగా వైరల్ చేస్తోంది. ఇటీవల సురేఖ.. ఇప్పుడు మురళి కేవలం డబ్బులు గురించి మాట్లాడుతున్నారని గులాబీ అనుకూల సోషల్ మీడియా వ్యాఖ్యానిస్తోంది.

# పటాన్‌చెరు రైతులకు రైతు భరోసా జమ కాకపోవడంపై మంత్రులతో కాట శ్రీనివాస్ గౌడ్ భేటీ

*మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి దామోదర్ రాజనర్సింహలకు వినతిపత్రం అందజేసిన కాట శ్రీనివాస్ గౌడ్*

**పటాన్‌చెరు వెలుతురు జూన్ 21:**




పటాన్‌చెరు నియోజకవర్గంలో సుమారు 22,000 మంది అర్హులైన రైతులకు రైతు భరోసా నిధులు ఇప్పటికీ జమ కాకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ పటాన్‌చెరు నియోజకవర్గ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్, ఈ సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారిని మరియు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా గారిని సచివాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ – "రైతులు వ్యవసాయాన్ని నమ్ముకుని తమ జీవితం కొనసాగిస్తున్నారు. ఇలాంటి సమయంలో రైతు భరోసా నిధులు అందకపోవడం చాలా బాధాకరం. పటాన్‌చెరు నియోజకవర్గంలో 22,000 మంది రైతులు 43,000 ఎకరాలకు పైగా భూమిలో సాగు చేస్తున్నారు. వీరికి నిధులు అందకపోవడం వలన విత్తనాలు, ఎరువుల కొనుగోళ్లలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి" అని వివరించారు. మంత్రులు ఈ విషయాన్ని గమనించి సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారితో చర్చించి, అర్హులైన రైతులకు నిధులు వెంటనే జమ అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ –"రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ అధైర్య పడకండి. నిధులు అందేవరకు, అర్హులైన ప్రతి రైతుకు రైతు భరోసా వచ్చేలా కాంగ్రెస్ పార్టీ పూర్తి స్థాయిలో రైతుల పక్షాన నిలుస్తుంది."

# బనకచర్ల ప్రాజెక్టు చుట్టూ రాజకీయం

**హైదరాబాద్, జూన్ 21, ( వెలుతురు)**

బనకచర్ల ప్రాజెక్టు అనగానే రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వివాదాస్పద ప్రాజెక్టుగా చర్చల్లో నలుగుతోంది. అయితే ఇది రెండు తెలుగు రాష్ట్రాల్లో తమ రాజకీయ ప్రత్యర్థులను దెబ్బకొట్టే రాజకీయాస్త్రంగా మారింది. రెండు తెలుగు రాష్ట్రాలు ఈ ప్రాజెక్టు విషయంలో తమ వైఖరిపై కుండబద్దలు కొట్టినట్లు వ్యవహరిస్తున్నాయో, ప్రత్యర్థులను దెబ్బకొట్టేందుకు కూడా అదే పట్టుదలతో వ్యవహారం నడుపుతున్నాయి. ఈ ప్రాజెక్టు అటు ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు వర్సెస్ జగన్మోహన్ రెడ్డి మధ్య, ఇటు తెలంగాణలో రేవంత్ రెడ్డి వర్సెస్ కేసీఆర్ మధ్య పొలిటికల్ వార్‌గా మారింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో అంతర్గతంగా రాజకీయ దుమారం రేపుతోన్న బనకచర్ల ప్రాజెక్టును రాజకీయంగా ఎలా ఉపయోగపడుతుందా అన్న కోణంలోనే నేతలు ఆలోచన ఉన్నట్టు స్పష్టమవుతోంది. బనకచర్ల ప్రాజెక్టును తీవ్రంగా వ్యతిరేకిస్తున్న రేవంత్ రెడ్డి, ఈ ప్రాజెక్టు తెలంగాణ ప్రయోజనాలకు తీరని నష్టంగా అభివర్ణిస్తున్నారు. దీనికి ప్రధాన కారణం బీఆర్ఎస్ పార్టీ, ఆ పార్టీ అధినేత కేసీఆర్ అని పదే పదే చెబుతున్నారు. తెలంగాణ ప్రజలకు కేసీఆర్ చేసిన ద్రోహంగా చిత్రీకరించి, ప్రజల్లో కేసీఆర్‌ను దెబ్బకొట్టే ప్రయత్నం చేస్తున్నారు. కేవలం ఆరోపణలే కాకుండా, కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు నాటి ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డితో గోదావరి జలాలపై రహస్య ఒప్పందాలు చేసుకున్నారని ఆరోపిస్తున్నారు. 2017, 2019లో జరిగిన సమావేశాలను ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రస్తావిస్తున్నారు. గోదావరి జలాలను రాయలసీమకు తరలించడానికి అంగీకరించారన్నది రేవంత్ రెడ్డి ప్రధాన ఆరోపణ. ఇది తెలంగాణ ప్రయోజనాలను కాలరాయడమే కాకుండా, తెలంగాణను వెన్నుపోటు పొడవడమే అని కేసీఆర్‌పై ధ్వజమెత్తుతున్నారు. ఈ వ్యాఖ్యల ద్వారా తెలంగాణ ద్రోహిగా కేసీఆర్‌ను చిత్రీకరించి రాజకీయంగా దెబ్బకొట్టే వ్యూహంతో రేవంత్ ముందుకు సాగుతున్నారు.బనకచర్ల ప్రాజెక్టును తాము వ్యతిరేకిస్తున్నట్లు బీఆర్ఎస్ చెబుతున్నప్పటికీ, గత బీఆర్ఎస్ ప్రభుత్వమే గోదావరి జలాలు తరలింపుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని కాంగ్రెస్ పార్టీ చెబుతోంది. గతంలో ఓ మాట, ఇప్పుడు ఓ మాట మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ ద్వంద్వ వైఖరికి ఇది నిదర్శనమని రేవంత్ రెడ్డి చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. అంతే కాకుండా, ఈ ప్రాజెక్టును అడ్డుకోవడానికి తాము అన్ని ప్రయత్నాలు చేస్తున్నట్లు, ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రాజెక్టు అనుమతులు రాకుండా చూస్తామని ప్రకటించారు. టెక్నికల్‌గా, పొలిటికల్‌గా, లీగల్‌గా అడ్డుకుంటామని చెబుతున్నారు. తద్వారా తెలంగాణ పరిరక్షకుడిని తానేనని రేవంత్ రెడ్డి చెప్పకనే చెబుతున్నారు. ఈ వ్యాఖ్యల ద్వారా తాను తెలంగాణ పరిరక్షకుడిగా, కేసీఆర్‌ను తెలంగాణ ద్రోహిగా చిత్రీకరించడమన్నది రేవంత్ రెడ్డి వ్యూహంలో భాగమని చెప్పవచ్చు.ఒకే దెబ్బకు రెండు పిట్టలు అన్న చందాన రేవంత్ రెడ్డి రాష్ట్రంలో తమ ప్రత్యర్థి అయిన బీఆర్ఎస్‌ను దెబ్బకొట్టే ప్రయత్నం చేస్తూనే, అటు జాతీయ స్థాయిలో బీజేపీని కూడా ఈ ప్రాజెక్టు విషయంలో దోషిగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ప్రాజెక్టు అడ్డుకునే విషయంలో అఖిలపక్ష



సమావేశానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని ఆహ్వానిస్తే హాజరు కాలేదని రేవంత్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ పట్ల చిత్తశుద్ధి లేదని ఆక్షేపించారు. ఈ సమావేశం జరుగుతున్నప్పుడే కేంద్రమంత్రిగా కిషన్ రెడ్డి, జలవనరుల శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌ను రహస్యంగా కలవడం వెనుక మతలబేంటని ప్రశ్నలు సంధిస్తున్నారు. తెలంగాణ ప్రయోజనాలకు కిషన్ రెడ్డి ఆటంకంగా మారారన్న విమర్శలు చేశారు. మోదీ–చంద్రబాబు బంధం కోసమే కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలంగాణ ప్రయోజనాలను పక్కనపెట్టి ఆంధ్రాకు వత్తాసు పలుకుతున్నట్లు రేవంత్ విమర్శలు చేశారు. తద్వారా బీజేపీ కూడా తెలంగాణ వ్యతిరేక పార్టీగా చూపించే ప్రయత్నం రేవంత్ రెడ్డి చేయడం గమనార్హం.తెలంగాణలో బనకచర్ల ప్రాజెక్టు రాజకీయ మంటలు రేపుతుంటే, ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఈ ప్రాజెక్టు రాజకీయాస్త్రంగా మారింది. ఈ ప్రాజెక్టు ద్వారా రాయలసీమ సస్యశ్యామలంగా మారుతుందని చెబుతోన్న చంద్రబాబు, తానే రాయలసీమ పరిరక్షకుడిగా చెప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు. గత వై.ఎస్. జగన్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు విషయంలో నిర్లక్ష్యం వహించిందని చంద్రబాబు చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు అనుమతులు పొందే విషయంలో జగన్ ఉద్దేశ్యపూర్వకంగా వ్యవహరించారన్నది ప్రధాన ఆరోపణ. జగన్ ఐదేళ్ల పాలనలో రాయలసీమ ప్రయోజనాలను విస్మరించారని చెబుతున్నారు. జగన్ తన సొంత జిల్లా కడపకే ఏం చేయలేనిది, రాయలసీమ ప్రాంతానికి ఏం చేస్తారన్నది చంద్రబాబు ప్రశ్న. తద్వారా జగన్ రాయలసీమకు ద్రోహిగా జగన్‌ను ఎత్తిచూపే ప్రయత్నాలు ఈ ప్రాజెక్టు ద్వారా ప్రారంభించారు. తమ ప్రభుత్వం రాగానే రాయలసీమ ప్రయోజనాలను పరిరక్షించేందుకు బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణం విషయంలో దూకుడుగా తాము ముందుకు వెళుతున్నామనే సంకేతాలు ఇచ్చేందుకు చంద్రబాబు యత్నిస్తున్నారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు బనకచర్ల ప్రాజెక్టు ద్వారా ప్రయోజనాలు ఇవే .తాము అధికారం చేపట్టగానే తెలంగాణ ప్రయోజనాలను రక్షించేందుకు బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకుంటున్నామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, రాయలసీమ ప్రాంత ప్రయోజనాలను కాపాడేందుకే బనకచర్ల ప్రాజెక్టు కట్టి తీరతామని ఏపీ సీఎం చంద్రబాబు చెప్పుకుని రాజకీయంగా ప్రజల మన్ననలు పొందే అవకాశం కలిగింది.అధికారంలో ఉన్నప్పుడు బనకచర్ల ప్రాజెక్టుకు పచ్చ జెండా ఊపి కేసీఆర్ తెలంగాణ ప్రయోజనాలను కాలరాసే పద్ధతిలో వ్యవహరించారని, తెలంగాణ వ్యతిరేకిగా అభివర్ణించే అవకాశం ఈ ప్రాజెక్టు కల్పించింది.

కేసీఆర్‌తో ఉన్న స్నేహ బంధం వల్లే జగన్ రాయలసీమ ప్రయోజనాలు మరిచిపోయి, ఈ ప్రాజెక్టు కట్టే విషయంలో అలసత్వం ప్రదర్శించారని, రాయలసీమ ద్రోహిగా జగన్‌ను చిత్రీకరించే అవకాశం చంద్రబాబుకు ఈ ప్రాజెక్టు కల్పించింది.రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు బనకచర్ల ప్రాజెక్టు ద్వారా తమ రాష్ట్రాల్లో సెంటిమెంట్ రేపే ఉత్ప్రేరకంగా బనకచర్ల ప్రాజెక్టు మారింది. ప్రాంతీయ సెంటిమెంట్ ద్వారా లబ్ధి పొందే అవకాశం ఇరు రాష్ట్రాల సీఎంలకు కలగడానికి కారణం బనకచర్ల ప్రాజెక్టే. బనకచర్ల ప్రాజెక్టుపై నిరంతరం చర్చ పెట్టడం ద్వారా అధికార పార్టీలు, ప్రతిపక్ష పార్టీలపై ప్రజలు విశ్వాసం కోల్పోయేలా చేసే అవకాశం కల్పించిందీ ప్రాజెక్టు. ప్రతిపక్షాలు రాజకీయం చేస్తున్నాయని ప్రజలను తమ వైపు తిప్పుకునే అవకాశం ఈ ప్రాజెక్టు రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలకు అవకాశం కల్పించిందనడంలో సందేహం లేదు.బనకచర్ల ప్రాజెక్టును రెండు రాష్ట్రాల సీఎంలు ప్రధాన రాజకీయ అంశంగా మార్చడం ద్వారా రాజకీయ అజెండాను వారే డిసైడ్ చేస్తున్నారు. ఈ ఉచ్చులో ప్రతిపక్షాలు పడిపోవడం వల్ల పాలనా వైఫల్యాలు, హామీల అమలు వంటివి చర్చకు రాకుండా చూసే వ్యూహాన్ని అమలు చేసే అవకాశం కల్పించిందీ బనకచర్ల ప్రాజెక్టు. ఓ రకంగా చెప్పాలంటే రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రతిపక్ష పార్టీలను ఆత్మరక్షణలోకి పడవేసేలా చేసింది బనకచర్ల.

# బనకచర్లపై తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీ



**హైదరాబాద్, జూన్ 21, ( వెలుతురు)**

తెలుగు రాష్ట్రాల సీఎంల మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, గోదావరి–బనకచర్ల ప్రాజెక్టును చట్ట వ్యతిరేకమని అభివర్ణించారు. కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్. పాటిల్‌కు ఢిల్లీలో అభ్యంతరాలు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టాన్ని ఈ ప్రాజెక్టు ఉల్లంఘిస్తుందన్నారు. రాష్ట్ర ప్రజలు, రైతుల ఆందోళనలు పరిగణనలోకి తీసుకుంటామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు. కృష్ణా ట్రైబ్యునల్ తీర్పు త్వరగా రావాలని కోరారు. ఇచ్చంపల్లి–నాగార్జునసాగర్ అనుసంధానంపై చర్చకు సిద్ధమన్నారు. ఇరు రాష్ట్రాల సీఎంల భేటీకి పాటిల్ హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు, మూసీ పునరుజ్జీవానికి నిధులు మంజూరు చేయాల్సిందిగా కేంద్రాన్ని కోరినట్లు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదించిన గోదావరి–బనకచర్ల ప్రాజెక్టు చట్ట వ్యతిరేకమని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుపై తెలంగాణ ప్రజలు, రైతుల ఆందోళనలను కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సి.ఆర్. పాటిల్‌కు ఢిల్లీలో వివరించిన అనంతరం ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు. తమ అభ్యంతరాలను కేంద్ర మంత్రి పరిగణనలోకి తీసుకుంటామని హామీ ఇచ్చారని.. ఇది తెలంగాణ నదీ జలాల హక్కుల పరిరక్షణకు ఒక ముఖ్యమైన అడుగు అని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు గోదావరి నదీ జలాల వివాదాల ట్రిబ్యునల్ 1980 అవార్డు, ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014 నిబంధనలను ఉల్లంఘిస్తుందని తెలంగాణ ప్రభుత్వం బలంగా వాదిస్తోంది.బనకచర్ల ప్రాజెక్టు గోదావరి జలాలను పోలవరం నుంచి రాయలసీమకు తరలించే లక్ష్యంతో ఉంది. ఇది తెలంగాణకు కేటాయించిన 968 టీఎంసీల నీటి వినియోగానికి ఆటంకం కలిగిస్తుందని తెలంగాణ వాదన. ఈ చర్య గోదావరి నది దిగువ ప్రాంతాలైన భద్రాచలం వంటి వాటిలో వరదల ప్రమాదాన్ని పెంచుతుందని, తద్వారా భారీ నష్టం వాటిల్లే అవకాశం ఉందని తెలంగాణ ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేస్తోంది. ప్రాజెక్టులు చేపట్టే ముందు నదీ జలాల పంపకంపై స్పష్టమైన అవగాహన, ట్రైబ్యునల్ అవార్డుల ఆధారంగా అనుమతులు ఇవ్వాలని తెలంగాణ కోరుతోంది.ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఈ సందర్భంగా కృష్ణా ట్రైబ్యునల్ తీర్పు త్వరగా వచ్చేలా చూడాలని కేంద్రాన్ని కోరారు. ఇది తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య కృష్ణా జలాల పంపిణీ వివాదాన్ని పరిష్కరిస్తుంది. అంతేకాకుండా... ఇచ్చంపల్లి–నాగార్జునసాగర్ లింక్ ద్వారా పెన్నా బేసిన్‌కు నీటిని తీసుకెళ్లవచ్చని.. ఇచ్చంపల్లి–సాగర్ అనుసంధాన అంశంపై చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని కేంద్రానికి తెలియజేసినట్లు పేర్కొన్నారు. ఇది కేవలం బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవడమే కాకుండా.. నదీ జలాల వినియోగంపై తెలంగాణకు ఉన్న దీర్ఘకాలిక వ్యూహాన్ని తెలియజేస్తుంది. ఈ రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీని త్వరలో ఏర్పాటు చేస్తామని కేంద్ర మంత్రి పాటిల్ హామీ ఇచ్చారని మంత్రి తెలియజేశారుతెలంగాణలోని పలు ప్రాజెక్టులకు కేంద్రం నుంచి ఇంకా అనుమతులు లభించలేదని.. అయితే ఏపీ ప్రాజెక్టులకే త్వరగా అనుమతులిస్తున్నారని ఉత్తమ్‌కుమార్ రెడ్డి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఇది తెలంగాణపై కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందనే భావనను రాష్ట్రంలో పెంచుతోంది. మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలని, రాష్ట్ర ప్రాజెక్టులైన పాలమూరు–రంగారెడ్డి, సమ్మక్క సారక్క, తుమ్మడిహట్టి వంటి వాటికి నీటి కేటాయింపులు చేయాలని ఆయన విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.ఈ ప్రాజెక్టులు తెలంగాణ ఆర్థికాభివృద్ధికి, రైతుల సాగునీటి అవసరాలకు అత్యంత కీలకమైనవి. ఈ సమావేశం కేవలం బనకచర్ల ప్రాజెక్టుపై అభ్యంతరాలను తెలియజేయడానికే కాకుండా.. తెలంగాణ ఎదుర్కొంటున్న ఇతర నదీ జలాల సమస్యలను, కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, అనుమతులను కూడా చర్చించడానికి ఒక వేదికగా మారింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం, న్యాయబద్ధమైన పంపకాలు మాత్రమే నదీ జలాల వివాదాలకు శాశ్వత పరిష్కారాన్ని అందిస్తాయి. తెలంగాణ తన నీటి హక్కులను పరిరక్షించుకోవడంలో ఎలాంటి రాజీ పడదని.. అవసరమైతే న్యాయపోరాటానికి కూడా సిద్ధమని సీఎం రేవంత్ రెడ్డి కూడా ఈ విషయం గురించి మాట్లాడిన సంగతి విధితమే.

# ఇమడలేకపోతున్న ఈటెల

**హైదరాబాద్, జూన్ 21, ( వెలుతురు)**

ఈటల రాజేందర్ బీజేపీ నుంచి బయటపడేందుకు ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తుంది. ఆయన అందులో ఇమడలేకపోతున్నారు. అయితే కేంద్రంలో అధికారంలో ఉండటంతో ఇప్పుడే ఆ పనిచేయకపోవచ్చు. ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో ఈటల రాజేందర్ బీజేపీ నుంచి బయటపడే ఛాన్స్ ఉందని అంటున్నారు. నిజానికి బీజేపీ సిద్ధాంతాలకు ఈటల ఆలోచనలకు అసలు పొంతన లేదు. ఈటల రాజేందర్ మావోయిస్టు ఉద్యమాల నుంచి రాజకీయాల్లోకి వచ్చారు. అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్ర మంత్రి కాగలిగారు. బీఆర్ఎస్ లో ఉద్యమకాలం నుంచి పనిచేసి కేసీఆర్ కు చేదోడు వాదోడుగా నిలిచారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించక ముందు కూడా కేసీఆర్ ఈటల రాజేందర్ కు ప్రయారిటీ ఇచ్చారు. శాసనసభలో పార్టీ నేతగా అవకాశం కల్పించారు తర్వాత కేసీఆర్ వైఖరి వల్లనో, తనకు మంత్రి పదవి ఇచ్చినా తన మాటలు చెల్లుబాటు కావడం లేదన్న అక్కసుతోనే ఈటల రాజేందర్ గులాబీ పార్టీని లక్ష్యంగా చేసుకుని మాట్లాడారు. కేసీఆర్ కు కాలేలా మాటలు మాట్టాడటంతో కేబినెట్ నుంచి బయటకు పంపారు. దీంతో ఆయన కాంగ్రెస్ లో చేరాలనుకున్నప్పటికీ అక్కడ తనకు రక్షణ లేదని భావించి ఈటల రాజేందర్ బీజేపీలో అనివార్యంగా చేరాల్సి వచ్చింది. బీజేపీ కేంద్రంలో ఉండటం, తనపై భూముల ఆక్రమణల కేసులు నమోదు కావడంతో ఊపిరి సలపని పరిస్థితుల్లో కమలం పార్టీలో సేద తీరేందుకు సిద్ధమయ్యారు. బీజేపీలో రాను రాను తన పరిస్థితి ఏంటో తెలిసిపోయింది. బీజేపీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చే అవకాశం లేదు. కేంద్రంలో అధికారంలోకి వచ్చినా తనకు మంత్రి పదవి సీనియర్ నేతలను దాటి తనకు అందే అవకాశాలు అంతంత మాత్రమేనన్న అంచనాకు వచ్చారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు పిలిచినప్పుడు కూడా ఈటల రాజేందర్ అప్పటి ప్రభుత్వానికి అనుకూలంగా మాట్లాడారంటున్నారు. అంతటితో ఆగకుండా తనతో బీఆర్ఎస్ నేతలకు మంచి సంబంధాలున్నాయన్నఈటల, కేసీఆర్ మినహా తనతో అందరూ మాట్లాడుతున్నారని ఒక ఛానెల్ ఇంటర్వ్యూలో చెబుతూ బీజేపీకి సిగ్నల్స్ పరోక్షంగా పంపినట్లయిందని అంటున్నారు. తనకు ప్రాధాన్యత దక్కకుంటే పార్టీ వీడతానని కూడా చెప్పకనే ఆయనచెప్పినట్లు స్పష్టమవుతుంది. బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి కూడా తనకు రానివ్వకుండా కొందరు అడ్డంపడ్డారని అందుకే బీజేపీలో ఉండి కేవలం పార్లమెంటు సభ్యుడిగానే మిగిలి పోవాల్సి వస్తుందని ఆయన ఒక అభిప్రాయానికి వచ్చినట్లుచెబుతున్నారు. 2024లో జరిగినలోక్ సభ ఎన్నికల్లో మల్కాజ్‌గిరి నియోజకవర్గం అభ్యర్థిగా బీజేపీ నుంచి పోటీ చేసి విజయం సాధించారు. కేంద్రంలో బీజేపీ



అధికారంలోకి రావడంతో తన వల్లనే ఎనిమిది పార్లమెంటు స్థానాలు తెలంగాణలో బీజేపీకి వచ్చాయన్న నమ్మకంతో ఉన్న ఈటల రాజేందర్ కేంద్ర మంత్రి పదవిపై ఆశలు పెంచుకున్నారు. కానీ మోదీ ఈటల వైపు చూడలేదు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ లకు కేంద్ర మంత్రి పదవి వరించింది. బీజేపీలో ఉంటే తన రాజకీయ ఎదుగుదల ఉండదని భావిస్తున్న ఈటల రాజేందర్ ఎంపీగా ఉన్నప్పటికీ ఢిల్లీలో కూడా తాను ఏమీ చేయలేని పరిస్థితుల్లో ఉన్నట్లు అర్థమయింది. బీజేపీలో కొనసాగితే తనకు భవిష్యత్ లోనూ పదవియోగం లభించదని భావించి ఆయన బీజేపీ నుంచి బయటకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారని అంటున్నారు. ఈటల రాకను బీఆర్ఎస్ నేతలు కూడా కోరుకుంటుండటంతో ఆయన చేరిక ఎంతో దూరం లేదంటున్నారు.

https://epaper.velthuru.com

వెలుతురు

cinema

# కుబేరా సినిమాపై శేఖర్ కమ్ముల స్పందన ఇలా

దర్శకుడు శేఖర్ కమ్ముల రూపొందించిన 'కుబేరా' చిత్రం శుక్రవారం ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చి పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. ధనుష్ కథానాయకుడిగా నటించిన ఈ చిత్రంలో రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటించగా.. నాగార్జున, జిమ్ సర్భ్ ప్రత్యేక పాత్రల్లో నటించారు. ఈ సినిమా చూసిన అభిమానులు చాలా రోజుల తర్వాత తెలుగులో ఒక మంచి సినిమా వచ్చింది అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు. అయితే ఈ సినిమాకు వచ్చిన రెస్పాన్స్ సందర్భంగా చిత్రయూనిట్ నేడు సక్సెస్‌మీట్‌ను ఏర్పాటు చేసింది. మీట్‌లో నాగార్జునతో పాటు దర్శకుడు శేఖర్ కమ్ముల పాల్గొని కుబేరని హిట్ చేసినందుకు ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలిపారు. అయితే ఈ సినిమా రన్‌టైం (181 నిమిషాలు) ఎక్కువగా ఉందని సోషల్ మీడియాలో కామెంట్లు వినిపిస్తున్న విషయం తెలిసిందే. సినిమా రన్‌టైం కాస్త తగ్గించి ఉంటే బాగుండేదని టాక్ వినిపిస్తుంది. అయితే ఈ విషయంపై తాజాగా స్పందించారు శేఖర్ కమ్ముల. కుబేర రన్‌టైం గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఈ సినిమా కథ అనుకున్నప్పటి నుంచి రియాలిటీకి దగ్గరగా తీయాలి అనుకున్నాం. అందుకే అల తెరకెక్కించాం. ఈ సినిమా రన్‌టైం విషయంలో కామెంట్స్ వినిపిస్తున్న మాటా నిజమే కానీ. ఎంతవరకు కత్తిరించాలో.. ఎంత చూపించాలి అనేది దర్శకుడికి అతడి టీమ్‌కి తెలియనిది కాదు. అందుకే సినిమాను కత్తిరించకుండా ఉంచాం. అప్పుడే సినిమాకి న్యాయం చేసినట్లు ఉంటుంది. ప్రేక్షకులకు సినిమా నచ్చితే రన్‌టైం గురించి ఆలోచించరంటూ శేఖర్ చెప్పుకోచ్చాడు.




## పెళ్లి తర్వాత మెగా కోడలి మొదటి సినిమా

మెగా కోడలు లావణ్య త్రిపాఠి పెళ్లి తర్వాత కొన్ని రోజులు సినిమాలకు బ్రేక్‌నిచ్చిన విషయం తెలిసిందే. 2023లో వరుణ్ తేజ్‌తో కలిసి వివాహ బంధంలో అడుగుపెట్టిన లావణ్య సుమారు ఏడాదిపాటు సినిమాలకు గ్యాప్ ఇచ్చింది. అయితే పెళ్లి తర్వాత మెగా కోడలిగా రీ ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు తెలిపింది. లావణ్య ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం సతీ లీలావతి(). భీమిలీ కబడ్డీ జట్టు సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న తాతినేని సత్య ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. దుర్గాదేవి పిక్చర్స్, ట్రియో స్టూడియోస్ పతాకాలపై నాగమోహన్ బాబు.ఎమ్, రాజేష్.టి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ నుంచి ఫస్ట్ లుక్‌ని విడుదల చేశారు మేకర్స్. ఈ ఫస్ట్ లుక్‌లో లావణ్య కోపంతో అరుస్తున్నట్లు కనిపిస్తుంది. అయితే మూవీ భార్య భర్తలమధ్య ఉన్న అనుబంధం ఆధారంగా ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. మలయాళ నటుడు దేవ్ మోహన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ మూవీకి మిక్కీ జె. మేయర్ సంగీతం అందిస్తుండగా, సినిమాటోగ్రాఫర్‌గా బినేంద్ర మీనన్, ఎడిటింగ్ బాధ్యతలను సతీష్ సూర్య చేపడుతున్నారు. మరోవైపు లావణ్య-వరుణ్ దంపతులు త్వరలోనే తల్లిదండ్రులం కాబోతున్నట్లు ఇటీవల ప్రకటించారు.




## కాంతారావు కుమారుడికి యండమూరి సాయం

ఇటీవలి కాలంలో చాలా మంది సినీ ప్రముఖులు ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం మనం చూస్తున్నాం. ఎవరైన ఆపదలో ఉన్నారంటే వెంటనే స్పందిస్తున్నారు. తాజాగా దివంగత నటుడు కాంతారావు కుమారుడు రాజేశ్వరరావుకి ప్రముఖ రచయిత యండమూరి వీరేంద్రనాథ్ రూ.లక్ష ఆర్థిక సాయం చేశారు. ఇటీవల యండమూరికి రఘుపతి వెంకయ్య అవార్డు అందించింది తెలంగాణ ప్రభుత్వం. ఇందులో ఓ లక్ష రూపాయలు తీసి కాంతారావు కుమారుడికి అందజేశారు యండమూరి.అయితే అవార్డ్ అందుకునే సమయంలోనే తాను ఈ బహుమతిలోని కొంత మొత్తాన్ని సేవా కార్యక్రమాలకి వినియోగిస్తానని చెప్పారు. ఇందులో భాగంగా కడపకు చెందిన ఆర్తి ఫౌండేషన్‌కు రూ.3లక్షలు, శ్రీకాకుళంలో పేద, అనాథ విద్యార్థులకు సాయం చేసే అభయం ఫౌండేషన్‌కి రూ.లక్ష ఆర్థిక సాయం అందజేశారు.ఇక కాంతారావు కుమారుడి కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న ఆయన రాజాని తన ఇంటికి పిలిపించుకుని రూ.లక్ష చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా యండమూరి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం కాంతారావు గారి పేరుమీద అవార్డు ఇస్తుందని తెలిసి ఫంక్షన్‌కి రమ్మని వారి కుటుంబానికి వెయ్యి రూపాయలు పంపాను. అయితే కాంతారావు గారి కుమారుడు ఇంటి అద్దె కూడా కట్టలేని పరిస్థితిలో ఉన్నాడని తెలిసి చాలా బాధపడ్డాను. అందుకే అవార్డ్ అందుకున్న వెంటనే ఇంటికి పిలిచి లక్ష అందించాను అని తెలిపారు. సినిమాల్లో శత్రువులపై కత్తి దూసి తన అద్భుత విన్యాసాలతో ప్రేక్షకులని ఎంతగానో అలరించేవారు కాంతారావు. వెండితెరపై ఓ వెలుగు వెలిగిన ఆయన చివరి దశలో అంతా పోగొట్టుకున్నారు. ఇక కాంతారావు చనిపోయాక కుటంబ పరిస్థితి దారుణంగా మారింది. గద్దర్ సినీ అవార్డుల సందర్భంగా టీఎస్ కాంతారావు పేరుతో అవార్డును హీరో విజయ్ దేవరకొండకి అందజేసిన విషయం తెలిసిందే.



## నా బాడీ నా ఇష్టం

-: శృతిహాసన్

కమల్ హాసన్ గారాల పట్టి శృతి హాసన్ ఎంత స్ట్రైట్ ఫార్వార్డ్ అనేది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తనకు సంబంధించిన ఏ విషయం అయిన నిర్మొహమాటంగా చెప్పేస్తుంది. మల్టీ టాలెంటెడ్ అయిన శృతి హాసన్ టీనేజ్‌లో ఉన్నప్పుడే సింగర్‌గా కెరీర్‌ను మొదలు పెట్టింది. ఆ తర్వాత స్వయంగా ఎన్నో ఆల్బమ్‌లను కూడా రూపొందించింది. ఈ క్రమంలోనే 'హే రామ్' అనే చిత్రంలో చిన్న పాత్రతో నటిగా ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ లక్ అనే హిందీ చిత్రంలో నిపించింది. ఇక, తెలుగులో వచ్చిన 'అనగనగా ఓ ధీరుడు'తో శృతి హీరోయిన్‌గా జర్నీని స్టార్ట్ చేసింది. అయితే పవన్ కళ్యాణ్ సరసన నటించిన గబ్బర్ సింగ్ చిత్రం శృతి హాసన్ ఫేట్‌ని మార్చేసింది అని చెప్పాలి. కుర్ర హీరోలతోనే కాకుండా సీనియర్ హీరోలతో కూడా శృతి హాసన్ సినిమాలు చేస్తుంది. ఆ మధ్య ప్రభాస్‌తో 'సలార్', బాలకృష్ణతో 'వీరసింహారెడ్డి', చిరంజీవితో 'వాల్తేరు వీరయ్య' మూవీలతో హ్యాట్రిక్ హిట్లు కొట్టింది. త్వరలో సలార్2తో సందడి చేయనుంది. అయితే కెరీర్ పరంగా శృతికి పెద్ద సమస్యలేమి లేవు కాని పర్సనల్ లైఫ్‌లోనే డిస్ట్రబెన్స్ ఎక్కువ అవుతుంది. అప్పట్లో విదేశీ గాయకుడు మైకేల్ కోర్సలేతో డేటింగ్ చేసిన ఈ అమ్మడు అతడిని కమల్ హాసన్‌కు పరిచయం కూడా చేసింది. దాంతో శృతి హాసన్, మైకేల్ కోర్సలే పెళ్లి చేసుకుంటారని అంతా అనుకోగా, కొద్ది రోజులకే వీళ్లు బ్రేకప్ చెప్పుకున్నారు.మైకేల్‌తో విడిపోయిన తర్వాత శృతి హాసన్.. డూడుల్ ఆర్టిస్టు అయిన శాంతను హజారికాతో ప్రేమాయణం కొనసాగించింది. అతడితో ఎంజాయ్ చేసిన ఫొటోలు అన్ని కూడా సోషల్ మీడియాలో షేర్ చేసేది. అతడితో రొమాంటిక్‌గా గడిపింది. కాని ఎందుకో ఏమో శాంతనుకు శృతి హాసన్ బ్రేకప్ చెప్పేసింది. అయితే తాజాగా శృతి హాసన్ ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర కామెంట్స్ చేసింది. టీనేజ్ లో ఉన్నప్పుడు నా ముక్కు నాకు నచ్చకపోవడంతో 'సర్జరీ' చేయించుకున్నాను అని తెలిపింది. ఇక ముఖం మరింత అందంగా కనిపించేందుకు పిల్లర్స్ కూడా వాడాను. కొంత మంది వీటిని బయటకి చెప్పుకోవడానికి ఇష్టపడరు. కానీ నేను అలా కాదు నా నాబాడీ నా ఇష్టమన్నారు శృతిహాసన్.



## వరుస సినిమాలతో ప్రియాంక మోహన్ బిజీ

ప్రియాంక మోహన్.. స్టార్ హీరోలతో వరుసగా సినిమాలు చేస్తోంది ఈ అమ్మడు. పేరుకు మలయాళ నటినే అయినా పక్కింటమ్మాయిలా కనిపిస్తూ తెలుగు ఆడియెన్స్ కు బాగా చేరవవుతోంది. తన అందం, అభినయంతో టాలీవుడ్ లో క్రమంగా స్టార్ హీరోయిన్ గా ఎదుగుతోంది. కెరీర్ ప్రారంభంలోనే నాని, శర్వానంద్ లాంటి ప్రామిసింగ్ హీరోలతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకుంది. ఈ అందాల తార ఇప్పుడు ఏకంగా పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సినిమాలో హీరోయిన్ ఛాన్స్ కొట్టేసింది. స్టైలిష్ డైరెక్టర్ సుజిత్ తెరకెక్కిస్తోన్నతెరకెక్కిస్తోన్న ఓజీలో ఈ బ్యూటీనే మెయిన్ హీరోయిన్ గా ఎంపికైంది ప్రియాంక మోహన్. చివరిగా సరిపోదా శనివారంతో బ్లాక్ బస్టర్ మూవీని ఖాతాలో వేసుకుంది ప్రియాంక అరుళ్ మోహన్. సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ యాక్టివ్ గా ఉండే ఆమె రెగ్యులర్ గా ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. మొన్నటివరకు గ్లామర్ డోస్ కు దూరంగా ఉండే ఈ అమ్మడు ఇప్పుడు తన బ్యూటీ ఫుల్ ఫోటోలతో అభిమానులను మెప్పిస్తుంది. 2019లో కన్నడ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది ప్రియాంక మోహన్. అదే సంవత్సరం న్యాచురల్ స్టార్ నాని 'గ్యాంగ్ లీడర్' సినిమాతో తెలుగు సినిమాకు పరిచయమైందీ అందాల తార. ఆతర్వాత శర్వానంద్ తో శ్రీకారం సినిమాలో నటించింది. ఆతర్వాత టాలీవుడ్ లో గ్యాప్ ఇచ్చింది. తాజాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు అభిమానులను కవ్విస్తున్నాయి. చీరకట్టులో అందాలు ఒలకబోస్తూ క్రేజీ ఫోటోలను పంచుకుంది. ఈ ఫోటోల పై నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. అమ్మడి అందాలను పొగుడుతూ కామెంట్స్ చేస్తున్నారు.



# వెలుతురు

రాష్ట్రీయం । జాతీయం

https://epaper.velthuru.com

ఆదివారం 22 జూన్ 2025


## సీఎం రేవంత్‌వి చిల్లర రాజకీయాలు

### - దాసోజు శ్రవణ్



**హైదరాబాద్,జూన్21( వెలుతురు):**
సీఎం రేవంత్ చిల్లర రాజకీయాలు చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ మండిపడ్డారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుతో పాటు బీఆర్ఎస్ నేతలపై నరనరాన విషం నింపుకుని రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నాడని ఆయన ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో దాసోజు శ్రవణ్ మీడియాతో మాట్లాడారు. మోదీని నొప్పించకుండా.. చంద్రబాబును మెప్పించాలి అనే ధోరణితో రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారు. మిడిమిడి జ్ఞానంతో మిడతలా ఎగిసిపడుతున్నాడు. తెలంగాణకు శాపంగా మారాడు రేవంత్ రెడ్డి. తెలంగాణ ప్రజల గురించి రేవంత్ రెడ్డికి పట్టదా..? చంద్రబాబుకు రేవంత్ రుణపడి ఉండాలి తప్పు లేదు. కొడంగల్‌లోనో, నీ ఫార్మ్ హౌజ్‌లో చంద్రబాబు గుడి కట్టుకో తప్పులేదు. చంద్రబాబు గురించి గోదావరి ,కృష్ణా జలాలను ఫణంగా పెడితే మాత్రం రేవంత్ రెడ్డికి కర్రు కాల్చి వాత పెడుదాం జాగ్రత్త అని దాసోజు శ్రవణ్ హెచ్చరించారు. బుద్ధి జ్ఞానం లేకే రేవంత్ రెడ్డి కేసీఆర్‌కు నీళ్ల పట్ల చిత్తశుద్ధి లేదంటున్నాడు. కేసీఆర్‌కు నీళ్లపై శ్రద్ధ లేకుంటే తెలంగాణ ఇంత సస్య శ్యామలం అయ్యేదా..? కేసీఆర్ హయంలో తెలంగాణలోని 86 శాతం సాగు యోగ్యమైన భూమిగా మారింది. రేవంత్ హయంలో 2 శాతం తగ్గింది. కేసీఆర్ గోదావరి జలాలను వాడుకుని తెలంగాణను సస్యశ్యామలం చేశాక రాయలసీమకు నీళ్లివ్వాలి అన్నాడు. ఇందులో తప్పు ఏం ఉంది..? అపెక్స్ కౌన్సిల్‌లో కేసీఆర్ చేసిన వాదనలు రేవంత్ రెడ్డి తప్పుగా ప్రచారం చేస్తున్నారు. ఎజెండా నెంబర్ 5ను ఉద్దేశపూర్వకంగా రేవంత్ విస్మరించి ఎజెండా 1 గురించి మాట్లాడుతున్నారు. తెలంగాణ అనుమతి లేకుండా ఏపీలో గోదావరి ప్రాజెక్టులకి అంగీకరించమని కేసీఆర్ స్పష్టం చేశారు. 2020 అక్టోబర్ 2న అప్పటి జలవనరుల శాఖ మంత్రి గజేంద్ర షెకావత్ కు రాసిన లేఖలో సముద్రం లో కలుస్తున్న 3 వేల టీఎంసీ ల్లో 1950 టీఎంసీలు తెలంగాణ కు కేటాయించాలని కేసీఆర్ కోరారు. గోదావరి లో హక్కుగా ఉన్న 968 టీఎంసీలకు తోడు 1950 టీఎంసీలు కావాలని అంటే దాదాపు 3 వేల టీఎంసీలు కావాలని కోరారు. వెయ్యి టీఎంసీలు చాలు అంటున్న రేవంత్ రెడ్డి తెలంగాణ ద్రోహి కాదా..? నీ తాత జాగీరా రేవంత్ రెడ్డి వెయ్యి టీఎంసీలు చాలు అనడానికి. చంద్రబాబును అడుక్కుంటావా..? అని దాసోజు శ్రవణ్ నిలదీశారు. 2023లో హరీష్ రావు కేంద్రానికి రాసిన లేఖను కళ్ళు పెద్దవి చేసుకుని చూడు రేవంత్ రెడ్డి వాస్తవాలు తెలుస్తాయి. 2017 జూన్ 26న కృష్ణా జలాల్లో వాటా కోసం మరో లేఖ కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం రాసింది. 299 టీఎంసీలు తాత్కాలిక అవగాహన మాత్రమే.. ఫైనల్ అగ్రిమెంట్ కాదు. ఇది రేవంత్‌కు కూడా తెలుసు. సెక్షన్ 3 ప్రకారం కృష్ణా ట్రిబ్యునల్‌లో వాదన జరగాలని 32 సార్లు లేఖలు రాసి కేసీఆర్ చివరకు విజయం సాధించారు అని శ్రవణ్ గుర్తు చేశారు.

## రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీ

### - సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



**హైదరాబాద్,జూన్21( వెలుతురు):**
రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తున్నదని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అక్రమ అరెస్టు చాలా దారుణమని మండి పడ్డారు. ప్రతిపక్ష నేతలను తప్పుడు కేసులతో వేధిస్తున్నారనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాంగ్రెస్ ప్రభుత్వం కాలరాస్తున్నదని ధ్వజమెత్తారు. విదేశాల నుంచి వస్తున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని అరెస్ట్ చేయడాన్ని తప్పుపట్టారు. మనోజ్ రెడ్డి అనే వ్యాపారిని బెదిరించిన కేసులో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని వరంగల్ సుబేదారి పోలీసులు శంషాబాద్ ఎయిర్‌పోర్టులో అరెస్ట్ చేశారు. అనంతరం వరంగల్‌కి తరలించారు. ఎమ్మెల్యే తరచూ బెరదింపులకు దిగుతున్నాడని, రూ.50 లక్షలు ఇవ్వాలని బెదిరిస్తున్నారని మనోజ్‌రెడ్డి భార్య కట్టా ఉమాదేవి హనుమకొండ సుబేదారి పోలీసులకు ఏప్రిల్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై 308(2), 308(4), 352 బీఎన్ఎస్ సెక్షన్ల కింద సుబేదారి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జీహెచ్ఎంసీలో ఒకేసారి 27మంది బదిలీ

**హైదరాబాద్,జూన్21( వెలుతురు):**
టౌన్ ప్లానింగ్ విభాగంలో ప్రక్షాళన మొదలుపెట్టారు జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ బల్దియాలో టౌన్ ప్లానింగ్‌లో ఒకేసారి 27 మంది అధికారులను బదిలీ చేస్తూ కమిషనర్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆకస్మిక బదిలీలతో టౌన్ ప్లానింగ్ అధికారులు షాక్ అవుతున్న పరిస్థితి. ఆరు జోన్ల పరిధిలో భారీగా అధికారుల బదిలీలు జరిగాయి. ప్రజావాణిలో టౌన్ ప్లానింగ్ అధికారులపై ఫిర్యాదులతో ఫోకస్ పెట్టిన కమిషనర్ ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.




## అరెస్టులను ప్రశ్నిస్తున్నందుకు సిగ్గుండాలి

### - బల్మూరి వెంకట్



**హైదరాబాద్,జూన్21( వెలుతురు):**
హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అరెస్ట్‌ను మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు ఖండిస్తున్నందుకు సిగ్గుండాలని కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ విమర్శించారు. పైసల దందాలో కౌశిక్‌రెడ్డి అరెస్ట్ అయ్యారని ఎద్దేవా చేశారు. కేటీఆర్, హరీష్‌రావు ఒక్క దొంగకి సపోర్ట్ చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజా సమస్యలపై కౌశిక్‌రెడ్డి ఏమైనా ఉద్యమం చేశారా అని ప్రశ్నించారు. పైసల కోసం క్రషర్ వాళ్లని బ్లాక్‌మెయిల్ చేసినందుకు కౌశిక్‌రెడ్డిని తెలంగాణ పోలీసులు అరెస్ట్ చేశారని చెప్పారు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్. కౌశిక్‌రెడ్డిది బ్లాక్‌మెయిల్ చరిత్ర అని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఆరోపించారు. ప్రజలను మోసం చేసిన చరిత్ర కౌశిక్ రెడ్డిదని విమర్శించారు. ఉద్యోగాలు ఇప్పిస్తానని నిరుద్యోగుల నుంచి కౌశిక్‌రెడ్డి చాలా పైసలు తీసుకున్నారని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ దొంగలను బయట దేశాలకు పంపించినట్లుగా కౌశిక్‌రెడ్డిని కూడా దేశం దాటించాలని చూశారని ఆరోపించారు. శనివారం గాంధీభవన్‌లో బల్మూరి వెంకట్ మీడియాతో మాట్లాడారు. తమ ఎమ్మెల్యే బ్లాక్ మెయిలర్ అని హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజలు బాధ పడుతున్నారని చెప్పారు. కౌశిక్‌రెడ్డిని గెలిపించినందుకు చాలా బాధపడుతున్నారని పేర్కొన్నారు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్. కేటీఆర్, హరీష్‌రావులు దొంగలకు సపోర్ట్ చేయొద్దని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ హితవు పలికారు. మీరు చేసిన దొంగతనాలు బయట పడతాయని బావ బామ్మర్ధులు బనకచర్ల విషయంలో ముందుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. బనకచర్ల విషయంలో వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డితో లోపాయికారి ఒప్పందాలు చేసుకుంది మీరు కాదా అని ప్రశ్నించారు. బావ బామ్మర్ధులకు దమ్ము ధైర్యం ఉంటే బనకచర్ల విషయంలో ప్రమాణం చేయాలని బల్మూరి వెంకట్ సవాల్ విసిరారు. వాసాలమర్రిలో ఆగమ్మకు ఇల్లు ఇస్తామని మాజీ సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారని.. ఆ హామీ ఎందుకు నిలబెట్టుకోలేదని ప్రశ్నించారు. కేసీఆర్ పేపర్ టైగర్ అని ఎద్దేవా చేశారు. ఆగమ్మకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిందని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ వెల్లడించారు.

## బీఆర్ఎస్ నేతలపై పగతోనే కేసులు

### - హరీశ్‌రావు



**సంగారెడ్డి జిల్లా,జూన్21( వెలుతురు):**
ఈ ఘటనపై మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు స్పందించారు. కౌశిక్‌రెడ్డిపై పగతో దొంగ కేసు పెట్టి శనివారం చూసి అరెస్టు చేశారని మండిపడ్డారు. శనివారం, ఆదివారం అరెస్టు చేయొద్దని తెలంగాణ హైకోర్టు ఎన్నిసార్లు చెప్పినా లెక్కజేయకుండా కౌశిక్‌రెడ్డిని అరెస్టు చేశారని ధ్వజమెత్తారు మాజీ మంత్రి హరీష్‌రావు. ఫార్ములా వన్ రేస్‌ని రాష్ట్రానికి తెచ్చిన మాజీ మంత్రి కేటీఆర్‌ని కూడా రేవంత్ ప్రభుత్వం సతాయించిందని హరీష్‌రావు అన్నారు. రాష్ట్రంలో కేడీలు, బేడీల రాజ్యం నడుస్తోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ అంటే రేవంత్‌కి భయం... నిద్రలో కూడా కేసీఆర్ పేరు తలచుకొని భయపడుతున్నారని విమర్శించారు. సీఎం కుర్చీకి ఉన్నా విలువను కూడా రేవంత్‌రెడ్డి తీస్తున్నారని ధ్వజమెత్తారు. శనివారం జిన్నారంలో పటాన్‌చెరు నియోజకవర్గ రైతులకు వెంటనే రైతు భరోసా ఇవ్వాలంటూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో హరీష్‌రావు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సునీతా లక్ష్మారెడ్డి, చింతా ప్రభాకర్, మానిక్‌రావు , ఎమ్మెల్సీ యాదవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. ఎనుముల రేవంత్‌రెడ్డి కాదు.. కోతల రేవంత్‌రెడ్డి. రైతు అయితే చాలు కేసీఆర్ ప్రభుత్వం రైతుబంధు ఇచ్చింది. రేవంత్‌రెడ్డి ఓఆర్ఆర్ లోపల ఉన్నా రెండు లక్షల ఎకరాలకు రైతుబంధు ఇవ్వట్లేదు. సంగారెడ్డి, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల రైతులపై రేవంత్‌రెడ్డి పగ పెంచుకున్నారు.. వారికి ఎందుకు రైతుబంధు ఇవ్వట్లేదు. సాగులో ఉన్న భూములకు రైతుబంధు ఎందుకు ఇవ్వరు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో లక్ష మందికి పెన్షన్లు తొలగించారు. అన్ని ఎగ్గొడుతున్నందుకే ఎగవేతల రేవంత్‌రెడ్డి అంటాం. కేసీఆర్ హయాంలో నాట్లకు నాట్లకు మధ్య రైతు బంధు ఇస్తే... రేవంత్‌రెడ్డి మాత్రం ఓట్లకు ఓట్లకు మధ్య ఇస్తున్నారు. ఒక్కో రైతుకు రేవంత్‌రెడ్డి రూ. 12 వేల రైతు భరోసా బాకీ పడ్డారు. ఓట్ల కోసం ఇప్పుడు రైతు భరోసా వేశారు. ఇంకా సగం మందికి రుణమాఫీ కాలేదు. రూ.40 వేల కోట్లు రుణమాఫీ చేస్తానని చెప్పి.. రూ.15 వేల కోట్లు మాత్రమే మాఫీ చేశారు. రూ. 2 లక్షల్లోపు అందరికీ మాఫీ కాలేదు. రైతు బీమా ప్రీమియం ఆరు నెలలుగా కట్టకపోవడంతో చనిపోయిన రైతు కుటుంబాలకు బీమా డబ్బులు రావడం లేదు. దేవుళ్లపై ఒట్టు వేసి మాట తప్పారు. కేసీఆర్ ఇచ్చిన పథకాల్లో కోతలు పెట్టడం తప్పా కొత్త పథకం ఒక్కటైనా తెచ్చారా. లగచర్ల, పెద్ద ధన్వాడ రైతులకు బేడీలు వేసిన చరిత్ర రేవంత్‌రెడ్డిది. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ కుదేలైంది. రైతుబంధు ఇవ్వకపోతే ఓఆర్ఆర్‌ను దిగ్బంధిస్తాం. దేవాదుల ఏ బేసిన్‌లో ఉందో ఏ రైతును, స్కూల్ పిల్లాడిని అడిగినా చెబుతారు. తెలంగాణలో అందాల పోటీలు పెడితే ఏం జరిగిందో అందరికీ తెలుసు’ అని హరీష్‌రావు పేర్కొన్నారు.

## ముంబై హైవేపై ప్రమాదాల నివారణ

### ప్రమాద ప్రాంతాలను పరిశీలించిన మంత్రి ఆనం



**నెల్లూరు,జూన్ 21( వెలుతురు):**
జిల్లాలోని ఆత్మకూరు సమీపంలో ముంబాయి హైవేపై ఏఎస్ పేట క్రాస్ రోడ్డు వద్ద నిత్యం ప్రమాదాలు జరుగుతూ ఉంటాయి. చాలా మంది ప్రాణాలు కోల్పోగా.. పలువురు క్షతగాత్రులుగా నిలిచింది. ఆ ప్రాంతాన్ని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి శనివారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కృష్ణపట్నం పోర్టు - ముంబాయి జాతీయ రహదారిపై నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని.. అధికారులతో స్వయంగా చర్చించినట్లు తెలిపారు. రాష్ట్ర అధికారులతో కలిసి చర్యలు తీసుకునేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. 2004 జూన్ నాటికి ఏడాది కాలంలో 22 ప్రమాదాలు జరిగాయన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక చేపట్టిన చర్యల వల్ల ఈ ఏడాది జూన్ నాటికి 10 ప్రమాదాలు జరిగాయని... ప్రమాదాలని పూర్తిగా నివారించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామన్నారు. ఆత్మకూరు సర్కిల్‌లో నాలుగు పోలీస్‌స్టేషన్‌ల కింద 2024లో 68 ప్రమాదాల్లో 37 మంది మృతిచెందారని.. ఈ ఏడాది 27 ప్రమాదాల్లో 16 మంది చనిపోయారని తెలిపారు. ఏపీ వ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమం విజయవంతమైందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ నేతృత్వంలో సాధ్యమైందన్నారు. భవిష్యత్తుతరాలకి ఆరోగ్య ఏపీని అందించే అవకాశం కలిగిందని అన్నారు. ఆదాయం లేని ఆలయాలకు దేవాదాయశాఖ నుంచి నెలకు రూ.10వేలు చొప్పున 5600 ఆలయాలకు ఇస్తున్నామన్నారు. మరిన్ని ఆలయాలను ఈ జాబితాలో చేరుస్తున్నామని... 481 ఆలయాలకు కూడా ఇస్తున్నామని చెప్పారు. అర్చకులకు గతంలో రూ.10 వేలు సంభావనని రూ.15వేలుకు పెంచామన్నారు. ఆలయాల కమిటీలు వేయడానికి రూ.5 లక్షల నుంచి రూ.25 లక్షలలోపు ఆదాయం ఉన్న వాటిని గుర్తించామన్నారు. కమిటీలో బ్రాహ్మణులు, నాయిబ్రాహ్మణలు ఉంటారన్నారు. పురాతన ఆలయాల పునర్నిర్మాణాలు జరుగుతున్నాయని అన్నారు. 600 మంది వేద పండితులకు నెలకు రూ.3వేలు చొప్పున ఇస్తున్నామన్నారు. ప్రధానమైన 21 ఆలయాల్లో నిత్య అన్నప్రసాదం కొనసాగుతుందని మంత్రి ఆనం రామనారాయాన రెడ్డి స్పష్టం చేశారు.

## 23న కూటమి ప్రభుత్వ విజయోత్సవ సభ

**అమరావతి,జూన్ 21( వెలుతురు):**
కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తయిన సందర్భంగా మొదటి వార్షికోత్సవ సభ సోమవారం జరగనుంది. సుపరిపాలన.. తొలి అడుగు పేరుతో సభ నిర్వహించనున్నది ఏపీ ప్రభుత్వం. ఏపీ సచివాలయం వెనక ప్రాంతంలో సభ నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సభలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు.. భవిష్యత్తు కార్యాచరణ.. సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ వివరించనున్నారు. ప్రభుత్వం ప్రాధాన్యాలు.. పి 4పై ప్రత్యేక పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఉండనుంది. ఎమ్మెల్యేలు మంత్రులు మొదటి వార్షికోత్సవ సభలో పాల్గొననున్నారు. ఈ నెల 12 న జరగాల్సిన కూటమి మొదటి వార్షికోత్సవ సభ అహ్మదాబాద్ విమాన ప్రమాదంతో వాయిదా పడింది.

## జగన్‌కు వస్తున్న ఆదరణతో చంద్రబాబుకు భయం

### - రైతులను పట్టించుకోని బాబు: పెద్దిరెడ్డి



**చిత్తూరు,జూన్ 21( వెలుతురు):**
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి జీర్ణించుకోలేకపోతున్నారంటూ వైసీపీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఫైర్ అయ్యారు .. చిత్తూరులో మాజీ ఎమ్మెల్య చింతల రామచంద్రారెడ్డి సతీమణిని కుటుంబ సమేతంగా మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయం దండగ అన్న చంద్రబాబు నాయుడు మనస్థత్వంతోనే మామిడి రైతులకు ఈ దుస్థితి వచ్చిందన్నారు.. ఓ పక్క జిల్లా కలెక్టర్ నాలుగు రూపాయలు సబ్సిడీ ఇస్తాం, పల్ప్ ఫ్యాక్టరీలు ఎనిమిది రూపాయలు ఇవ్వాలని ఆదేశాలిచ్చినా.. ఫ్యాక్టరీ యజమానులు మాటవినడం లేదన్నారు. రైతులు మూడు రూపాయలకు ఇస్తామన్నా ఫ్యాక్టరీలు నిరాకరిస్తున్నారని విమర్శించారు.. రాష్ట్రంలో రైతు అన్నవాడు ఎవ్వరూ సంతోషంగా లేరని ఆవేదన వ్యక్తం చేశారు పెద్దిరెడ్డి.. ఇక, ఎంపీ మిథున్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయడు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వైఎస్ జగన్ ప్రశ్నిస్తే ఆయనపై వ్యక్తిగత దూషణకు దిగుతున్నారని అన్నారని మండిపడ్డారు.. వైఎస్ జగన్ ప్రజల్లోకి వస్తే.. వారి నుంచి వస్తున్న జనాదరణను చూసి సీఎం చంద్రబాబు నాయుడు జీర్ణించుకోలేక పోతున్నారని విమర్శించారు.

## జేబులు నింపుకోవడానికే బనకచర్ల ప్రాజెక్ట్

- ముందు పోలవరం పూర్తి చేసి చూపండి
- మాజీ ఎంపి హర్షకుమార్ సంచలన వ్యాఖ్యలు



**అమలాపురం,జూన్ 21( వెలుతురు):**
పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు విషయంలో ఇప్పటికే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలమధ్య వివాదం నడుస్తోంది.. తెలంగాణ చేపట్టిన ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వకుండా.. ఏపీ ఎలా ఈ ప్రాజెక్టు నిర్మిస్తుందని తెలంగాణ సర్కార్ ప్రశ్నిస్తోంది.. ఈ వ్యవహారాన్ని కేంద్రం దృష్టికి కూడా తీసుకెళ్లారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. అయితే, అమలాపురం మాజీ ఎంపీ జీవీ హర్ష కుమార్ బనకచర్లపై సంచలన ఆరోపణలు చేశారు.. జేబులు నింపుకోవడానికే 81 వేల కోట్లతో పోలవరం బనకచర్ల ప్రాజెక్టు చేపడుతున్నారని విమర్శించారు. ముందు పోలవరం పూర్తి చేయకుండా.. బనకచర్ల ప్రాజెక్టు ఎందుకు అంటూ ప్రశ్నించారు. మరోవైపు, రాజధాని అమరావతిలో 90 శాతం భూములు ఖాళీగా పెట్టుకున్నారని వ్యాఖ్యానించారు. రాజమండ్రిలో మాజీ ఎంపీ జీవీ హర్ష కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వ విధానాలు సరిగా లేవని విమర్శించారు. యోగా డే పేరుతో కోట్లాది రూపాయల ప్రజాధనం వృథా చేశారని, ప్రధాని నరేంద్ర మోడీ మెప్పు కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తాపత్రయ పడుతున్నారని ఆరోపించారు అమలాపురం మాజీ ఎంపీ హర్షకుమార్.


Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com